సంపుటము IV
నెం. 1

1 సెప్టెంబరు, 1992,
మంగళవారము,
(శక సం. 1914,
భాద్రపదము-10).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ నెం.

1. సభా కార్యక్రమము .. 1
2. ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. .. 2
3. స్వల్పవ్యవధి ప్రశ్న .. 26
4. వివరణ నిమిత్తం కోరిన అంశములు:
   (1) ఎరువులపై ప్రభుత్వ విధానము గురించి. .. 29
   (2) ధర్మవరంలో శ్రీ వెంకటేశు మృతి గురించి. .. 36
5. సభా కార్యక్రమము. .. 37
6 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు:
   (1) నియోజక వర్గాలలో అభివృద్ధి పనులకోసం నిధులను విడుదల చేసే విషయం. . 46
   (2) ప్రకాశం జిల్లా, చీమకుర్తి గ్రామంలో హరిజన స్త్రీల హత్య గురించి. .. 72

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1992.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ సి.హెచ్. హరరామజోగయ్య |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎ. వెంకటార్రావు |
| | : | శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి డి. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

పేజీ నెం.


7. ప్రభుత్వ బిల్లులు:

(1) 1992, ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రణాళిక మరియు అభివృద్ధి సమీక్షా మండలులు (సవరణ) బిల్లు. .. 87

(ప్రవేశపెట్టబడినది)

(2) 1992, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థాన రుసుము మరియు దావాల మదింపు (సవరణ) బిల్లు. .. 87

(ప్రవేశపెట్టబడినది)

8. వైద్య, ఆరోగ్యశాఖామంత్రి ప్రకటన:

– కేంద్ర ఆర్డినెన్సులను అనుసరించి రాష్ట్రప్రభుత్వం చేపట్టే చర్యల గురించి. .. 87

9. 1992–93 సంవత్సరమునకు బడ్జెటుపై సాధారణ చర్చ .. 101


(ఆరవరోజు)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ సి. హెచ్. హరరామజోగయ్య |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాధ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ. డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి. ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎ. వెంకట్రావు |
| | : | శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ టి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి డి. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్. డి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |

పేజి నెం

7· రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు
వచ్చిన విషయములు:

(1) మధునగర్, నిజాం చక్కెర కర్మాగారం
జోనులో ఐదు మండలాలను చేర్చువిషయం· · 162

(2) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల జనపనార
మిల్లు లాకౌట్ విషయం· · 167

8· ప్రకటన: · 171

9· సభాసమక్షములో వుంచిన పత్రములు· · 171

10· తీర్మానము:
– ఎలక్ట్రిసిటీబోర్డు రుణపరిమితి గురించి ·· 171

11· ప్రభుత్వ బిల్లులు:

1992, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విజ్ఞాన
విశ్వవిద్యాలయము (సవరణ) బిల్లు· · 172

(ప్రవేశపెట్టబడినది)·

12· 1992-93 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్లకొరకు
అభ్యర్థన ·· 172

(1) అభ్యర్థన నెం XXV – గిరిజన సంక్షేమం·
(2) అభ్యర్థన నెం· XXVI – గిరిజన ఉపప్రణాళిక·
(3) అభ్యర్థన నెం· XXVII – మహిళ, శిశు సంక్షేమం
(4) అభ్యర్థన నెం XXIV – సాంఘిక సంక్షేమం

13· హోంశాఖామంత్రి ప్రకటన:

– బూర్గంపహాడ్ అంగనవాడి కార్యకర్త్రిపై దౌర్జన్యం ·· 179
గురించి·

(తరువాయి 4వ కవరుపై)

పేజి నెం.

14. 1992-93 సంవత్సరమునకు బడ్జెటు
గ్రాంట్లకొరకు అభ్యర్థన. .. 185

(1) అభ్యర్థన నెం. XXV - గిరిజన సంక్షేమం.
(2) అభ్యర్థన నెం. XXVI - గిరిజన ఉపప్రణాళిక.
(3) అభ్యర్థన నెం. XXVII - మహిళ, శిశుసంక్షేమం
(4) అభ్యర్థన నెం. XXIV - సాంఘిక సంక్షేమం.

15. ముఖ్యమంత్రి తరఫున, వైద్య, ఆరోగ్య
శాఖామంత్రి ప్రకటన:

- 1992-93 సం.నకు ఎక్సయిజు తాలూకు
ప్రభుత్వము పాలసీ. .. 201

16. 1992-93 సం.నకు బడ్జెటు:
గ్రాంట్లకొరకు అభ్యర్థన: .. 202

(1) అభ్యర్థన నెం. XXV గిరిజన సంక్షేమం.
(2) అభ్యర్థన నెం. XXVI గిరిజన ఉపప్రణాళిక.
(3) అభ్యర్థన నెం. XXVII మహిళ, శిశుసంక్షేమం.
(4) అభ్యర్థన నెం. XXIV సాంఘిక సంక్షేమం.
(కొనసాగుతున్నది).

17. అనుబంధము-1 .. 223

18. అనుబంధము-2 .. 224

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ సి. హెచ్. హరరామజోగయ్య |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాధ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ. డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి. ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎ. వెంకట్రావు |
| | : | శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి డి. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్. డి. కమలాకర్ |
| | : | శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |

పేజి·నెం·

ప్రభుత్వ బిల్లులు:

(1) 1992, పబ్లిక్ వక్ఫ్‌ల (కాలపరిమితి పొడగింపు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు .. 282
(ప్రతిపాదింపబడినది)

(2) 1992, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (రెండవ సవరణ) బిల్లు· .. 283
(ప్రతిపాదింపబడినది)

(3) 1992, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి మరియు ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమనిధి చట్టముల (సవరణ) బిల్లు· .. 283
(ప్రతిపాదింపబడినది)

సభా కార్యక్రమము .. 284

లఘుచర్చ:

ఎరువుల గురించి .. 288

సభా కార్యక్రమము .. 303

లఘుచర్చ: .. 000

ఎరువుల గురించి .. 311

1992–93 సంవత్సరమునకు బడ్జెటు .. 360

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం· XXV – గిరిజన సంక్షేమం

అభ్యర్థన నెం· XXVI – గిరిజన ఉప ప్రణాళిక

అభ్యర్థన నెం· XXVII – మహిళ, శిశు సంక్షేమం

అభ్యర్థన నెం· XXIV – సాంఘిక సంక్షేమం
(ఆమోదింపబడినవి)

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ సి.హెచ్. హరరామజోగయ్య |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ జె. రంగారెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎ. వెంకట్రావు |
| | : | శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి డి. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

పేజి నెం.

5. హోం శాఖా మంత్రి ప్రకటన:

– ఐదుగురు సంచారజాతి స్త్రీలపై పోలీసుల అత్యాచారం గురించి. .. 508

6. వివరణ నిమిత్తం కోరిన అంశం:

– ఎరువుల సమస్యపై తీర్మానం గురించి. .. 509

7. ప్రకటన:

– శ్రీ డి. చినమల్లయ్య, ఎం.ఎల్.ఎ.గారి అరెస్టు తరువాత విడుదల గురించి. .. 512

8. వివరణ నిమిత్తం కోరిన అంశం:

– ఎరువుల సమస్యపై తీర్మానం గురించి. ..513

9. 1992-93 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన: ..518

అభ్యర్థన నెం. XXXVII – నీటిపారుదల
అభ్యర్థన నెం. XXXIX – విద్యుచ్ఛక్తి అభివృద్ధి
అభ్యర్థన నెం. XIV – విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం.
అభ్యర్థన నెం. XXXVIII – చిన్నతరహా నీటిపారుదల (ప్రతిపాదింపబడినవి)

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ సి.హెచ్. హరరామజోగయ్య |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాధ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎ. వెంకటరావు |
| | : | శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి డి. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఎడవ సమావేశము: ఎనిమిదవ రోజు)

---

మంగళవారము, 1 సెప్టెంబర్, 1992.

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, అధ్యక్షా......

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, అధ్యక్షా,.........

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ అయిన తరువాత మాట్లాడుదాము. క్వశ్చన్ అవర్‌లో ఏదీ రెయిజ్ చేయవద్దని ఇప్పటికే 10 సార్లు చెప్పాను.

శ్రీ కె. విద్యాధరరావు:- క్లారిఫికేషన్ సర్.

**Mr. Speaker:- Why should we have a clarification? First question hour.**

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అనంతపురం జిల్లా ధర్మవరంలో తీవ్రమైన....

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ కాకముందే మీరు ఈ విధంగా వేస్తే ఆందోళనలు తగ్గుతాయా? **I have received adjournment motion also. It is disallowed. You can avail the opportunity otherwise.. Qn.No. 5420.**

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మంత్రి రోశయ్యగారు స్టేట్‌మెంట్ ఇస్తా మన్నారు. ఫాక్స్‌లో ప్రెసిడెన్షియల్ అర్డర్ ప్రొమాల్‌గేషన్ వేసింది తెప్పించుకుని స్టేట్‌మెంట్ ఇస్తున్నారా, లేదా అనేది క్లారిఫై చేయాలని అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ కాగానే క్లారిఫికేషన్స్ మొదలుపెడదాము. క్వశ్చన్ అవర్ ముందు కానియ్యండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇన్ని రోజులు అయినా కూడా ప్రభుత్వం దీనికి సరైన సమాధానం చెప్పకుండా వున్నది. ప్రయివేట్ సంస్థలు గవర్నమెంట్ భూమిని స్వాధీనం చేసుకుంటున్నాయి. దాని మీద కోర్టు స్టే ఇచ్చింది.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

మిస్టర్ స్పీకర్:- స్టే ఇస్తే....

శ్రీ కె. విద్యాధరరావు:- అది కాదు అధ్యక్షా, మేము అడిగేది - Has the Government given a finality to it or they want to continue.

Mr. Speaker:- Let the question hour be over....

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- నేను ఇచ్చిన 304 నిబంధన వున్నది సర్.

మిస్టర్ స్పీకర్:- మీరు ఇచ్చినవి ఏమయినా వుంటే క్వశ్చన్ అవర్ తరువాతనే. మెయిన్ అపోజిషన్ వాళ్ళు నేను చెప్పినది విని కూర్చున్నారు. మీరు కూడా విన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మొన్న రాష్ట్ర వ్యాపితంగా మెడికల్ కాలేజీల మీద మొత్తం బంద్ పాటించబడింది. ప్రజలు ఇందుకు వ్యతిరేకంగా వున్నారని స్పష్టంగా రుజువయింది. ప్రభుత్వం జీ.ఓ.ను ఉపసంహరించుకున్నదా, లేదా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ 5424, మినిష్టర్ ఫర్ మార్కెటింగ్.

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## INCOME FROM MARKET YARDS AT OSMANGUNJ, KOTHAPET ETC.

61-

*5420-Q- Sarvasri Ch. Vidyasagar Rao (Metpally), B. Bal Reddy (Karwan) and K.R. Suresh Reddy (Balakonda):- Will the Minister for Marketing be pleased to state:

(a) the annual income derived at present from different market yards in Osmangunj, the fruit market at Kothapet and the Secunderabad market yard by the Market committee of Hyderabad;

(b) the amounts available with the market committee at present and the amount spent towards their development so far; and

(c) whether the Government is aware of the fact that the employees of market committee are not collecting the regular income from these markets, in collusion with the traders, resulting in loss of huge revenues amounting to several crores to the market committee?

Minister for Marketing (Sri K. Ram Reddy):- (a) The income from the Market yards in Osmangunj, Fruit Market at Kothapeta and Secunderabad Monda Market during 1991-92 was as follows:-

| | | |
|---|---|---|
| (1) | Osmangunj | Rs. 46.66 lakhs |
| (2) | Fruit Market at Kothapeta (Gaddiannaram) | Rs. 56.02 lakhs |
| (3) | Secunderabad Monda Market | Rs. 11.37 lakhs |

(b) The amount available with Agricultural Market Committee, Hyderabad upto the end of March, 1992 is Rs.216.04 lakhs.

The Market Committee, Hyderabad incurred an expenditure of Rs. 738.04 lakhs towards developmental work in the above Market yards upto end of 1991-92.

(c) No, Sir.

There is increase in the income of the Market yards. Regular assessments of accounts of traders is being made and market fee collected in accordance with the provisions of Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act and Rules. a Vigilance Cell is also constituted to plug the leakages in Market fee collections.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఇన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఈ మార్కెట్ యార్డులకు వచ్చే రైతులకు కానీ, అక్కడున్న సిబ్బందికి కానీ ఎలాంటి సౌకర్యాలు కల్పించారు? ఈ మార్కెట్ యార్డులో కమర్షియల్ టాక్స్ విభాగం లేని కారణంగా అక్కడున్న ఉద్యోగస్థులు, వ్యాపారస్థులు కుమ్మక్కై ఒక కోటి రూపాయల విలువచేసే పంటను అమ్మితే కేవలం లక్ష రూపాయల పంటనే అమ్మినట్లుగా చూపిస్తూ టాక్స్‌ను ఎగవేస్తున్నారు· ఈ లూప్‌హోల్స్ కట్ చేయడానికి వారు ఇచ్చే సజెషన్స్ విజిలెన్స్ సెల్ అనో లేకపోతే అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ అండ్ లైవ్‌స్టాక్ – దాని ప్రొవిజన్స్‌కు అనుగుణంగా కలెక్టు చేస్తున్నారు· అది సరిపోదు· అక్కడ కమర్షియల్ టాక్స్ విధానాన్ని నెలకొల్పి, పన్ను ఎగవేతను అరికట్టడానికి చర్యలు తీసుకుంటారా? మార్కెట్ కమిటీలను ఎప్పుడు నామినేట్ చేస్తున్నారు?

శ్రీ కె· రాంరెడ్డి:– రైతులకు అవసరం మున్న క్యాన్‌టీన్‌లు కానీ, విశ్రాంతి భవనాలు కానీ, డ్రైనేజ్, ఎలక్ట్రిసిటీ ఇలా మెనిమమ్ ఫెసిలిటీస్ అన్నీ పూర్తి చేశాము· అక్కడ రోడ్స్‌కు కానీ, బిల్డింగ్ యార్డ్స్‌కు కానీ కావలసిన అమౌంట్ కూడా ఎలాట్ చేయడం జరిగింది· రెండవది ఆఫీసర్స్ కొల్యూడ్ అన్న విషయం వేరే· ఎందుకంటే – We cannot prove it. విజిలెన్స్ సెల్ రెండు లేకేజెస్‌ను తనిఖీ చేయాలి· కొల్యూడ్ అయిన ఆఫీసర్స్‌ను పట్టుకోవాలి· చర్య తీసుకోవాలనే ఉద్దేశ్యంతోనే విజిలెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది· దానిని జులై నెలలో ఇంట్రొడ్యూస్ చేశాము· చర్య తీసుకొంటున్నాము· ఇప్పటికి 5, 6 మంది ఆఫీసర్లను సస్పెండ్ చేయడం జరిగింది· కమర్షియల్ టాక్స్ అంటే దానికి సంబంధించిన మంత్రిగారు చెబుతారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– కోటి రూపాయల పంట అమ్ముడుపోతే లక్ష రూపాయలని ప్రభుత్వానికి లెక్క చెబుతున్నారు· మిగతా దానిని ఎగవేస్తున్నారు· అయ్యపు రెడ్డిగారి కమిటీ రిపోర్టు కూడా ఇచ్చింది· ఇది చాలా చిన్న విషయం· 7 సంవత్సరాల నుంచి చెబుతున్నాము· అర్థం చేసుకోవడం లేదు· Why they want to consider the traders?

మిస్టర్ స్పీకర్:– ఏడు సంవత్సరాలు ఎక్కడయింది?

(నవ్వులు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— తమరు కూడా లేరు సర్. ఈ శాసనసభలో చెబుతున్నాను. అయ్యపురెడ్డిగారి కమిటీ అధ్వర్యంలో మొత్తం రాష్ట్ర వ్యాపితంగా విచారణ చేసి ప్రతి మార్కెట్ యార్డులో కమర్షియల్ టాక్స్ విభాగాన్ని వేస్తే తప్ప ఈ పన్ను ఎగవేతను అరికట్టలేము. అందుకని ఆ రిపోర్టు చదువుకుని ఏదయినా మీటింగ్ పెట్టి చేయాలి.

శ్రీ కె. రాంరెడ్డి:— లీకేజెస్‌ను చెక్ చేయడానికే విజిలెన్స్ సెల్ పెట్టాము. కమర్షియల్ టాక్స్ విషయంలో రెండు డిపార్టుమెంట్స్‌తో ఈ మధ్యన మాట్లాడడం జరిగింది. కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంట్ యొక్క సహాయం తీసుకొని చెక్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. మార్కెట్ యార్డ్ కమిటీలను త్వరలో కాన్‌స్టిట్యూట్ చేయాలని చూస్తున్నాము.

శ్రీ టి. బాల్‌రెడ్డి:— అధ్యక్షా, వినియోగదారులకు లేకపోతే ఇప్పుడు పంట పండించే రైతులకు సౌకర్యాలు కల్పించాలి. కానీ నిజంగా రైతులకు ఈ మార్కెట్ యార్డ్‌లో ఏ మాత్రం సౌకర్యాలు వుండడం లేదు. వాళ్ళు తెచ్చే పంట కూరగాయలు కానీ, పండ్లు కానీ వాళ్ళకు వచ్చేది ఒక్క రూపాయి అయితే మధ్య దళారీలు దోచుకుని 5 రూపాయల నుంచి 10 రూపాయల దాకా అమ్ముతున్నారు. రైతు బాగుపడడం లేదు. ఇక్కడ వినియోగదారులు కృంగిపోతున్నారు. దానికి ఎవరు బాధ్యులు? ప్రభుత్వం ఏమయినా మోండాదారులకు ఏమయినా ఆంక్షలు విధిస్తుందా? పెద్ద, పెద్ద కంప్యూటరైజ్ తీసుకువచ్చి మేము దేశం మొత్తంలోఒకే రేటు వుంటుంది, ఈ రాష్ట్రంలో, ఈ పట్టణంలో ఒకే రేటు వుంటుందని అంటున్నాము. అది ఒక్కటి కూడా సరిపోవడం లేదు. అది అరికట్టడానికి ఏమి చేస్తున్నారు? రైతుకు తెచ్చిన ధర రాకపోతే కూరగాయలు కుళ్ళిపోవడం జరుగుతోంది. కనుక కోల్డ్ స్టోరేజి నిర్మాణం చేస్తామని చెప్పారు. కానీ కొత్తపేటలో నిర్మించిన మార్కెటులో ఇంత వరకూ కోల్డ్ స్టోరేజిని నిర్మించలేదు. గుడ్డిమాల్కాపూర్‌లో మార్కెట్ పెట్టారు. సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇంతవరకూ అక్కడ కూడా కోల్డ్ స్టోరేజిని నిర్మించలేదు. ఎప్పుడు చేస్తారు? కోట్ల రూపాయలు జమ చేస్తున్నారు. రైతుల అభివృద్ధికి ఏం చేస్తున్నారు?

శ్రీ కె. రాంరెడ్డి:— రైతుల మేలు కోసం చాలా కార్యక్రమాలు చేపట్టాము రైతుల సహకారం కూడా చాలా అవసరం. మిడిల్‌మెన్ వారిని ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి ప్రయత్నిస్తే ఆ విషయం మా దృష్టికి తెమ్మని చెప్పాము. ప్రతి మార్కెట్ యార్డ్‌లో కంప్లయింట్ బాక్స్ పెట్టాము. మిడిల్‌మెన్ వారిని నష్టపరచాలని చూస్తే, మా దృష్టికి తెస్తే, తప్పకుండా చర్య తీసుకుంటాము. కోల్డ్ స్టోరేజి విషయంలో ఈ మధ్యనే ఒక నిర్ణయం తీసుకున్నాము. గడ్డిఅన్నారంలో ఆల్‌రెడీ ప్రయివేట్ ఏజెన్సీకి ఇచ్చాము. స్థలం మా వద్ద ఉంటుంది. మన వద్ద గల మార్కెట్ యార్డ్‌లో ఒక కోల్డ్ స్టోరేజి కట్టాలి. మేము ఆపరేట్ చేయ్యకుండా, ప్రయివేట్ వారితో ఆపరేట్ చేయిస్తూనే, గవర్నమెంట్ ఫిక్స్ చేసిన రేటుతోనే ఉండాలని చెప్పాము. గుడ్డిమల్కాపూర్‌లో ల్యాండ్ వేరే పోర్షన్ తీసుకోవాలి. కోల్డ్ స్టోరేజిని అక్కడ కట్టాలనే ఉద్దేశం ఉంది. రైతుల మీద భారం పడుతుందేమోననే ఉద్దేశంతో జాప్యం చేస్తున్నాము. తప్పకుండా బాల్‌రెడ్డిగారి సూచన దృష్టిలో పెట్టుకుని అక్కడ కూడా కోల్డ్ స్టోరేజిని పెట్టే ప్రయత్నం చేస్తాము.

శ్రీ టి. బాల్‌రెడ్డి.— గత రెండు, మూడు సంవత్సరాల నుంచీ మార్కెట్ కమిటీలు లేవు. చాలా అసౌకర్యాలు ఉన్నాయి. ఎప్పుడు వేస్తారు? డేట్ చెప్పమనండి.

శ్రీ కె. రాంరెడ్డి:– కర్షకపరిషత్ ఉన్నంత వరకూ మార్కెట్ కమిటీలు వేసే పరిస్థితి లేదు. ఈ మధ్యనే – జులైలో నోటిఫికేషన్ వచ్చింది. ఎమెండ్ చేశాము. తొందరలోనే కమిటీలు వేస్తాము. రైతులను తప్ప మరొకరిని ఛైర్మన్‌గా పెట్టరాదని నిర్ణయించాము. దీనికి అందరూ సహకరించాలి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):– సప్లిమెంటరీ అడగబోయే ముందు ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఎయిర్‌పోర్ట్‌లో ఇప్పుడు జనార్ధనరెడ్డిగారి వర్గమూ, కోదండరెడ్డిగారి వర్గమూ కొట్టుకున్నారట. లా అండ్ ఆర్డర్ బ్రేక్ అయింది. కొందరు హాస్పిటల్‌లో జాయిన్ అయినారట. ఎయిర్‌పోర్ట్ అధికారుల నుండి వివరాలు తెప్పించండి.

మిస్టర్ స్పీకర్:– అది తరువాత, సప్లిమెంటరీ అడగండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– హౌస్ జరుగుతున్నప్పుడు జరిగింది. ఇది బాహ్యమేనా? సమాచారం తెప్పించండి.

మిస్టర్ స్పీకర్:– వారి మధ్యలో జరిగింది ఎందుకు? అవసరం లేదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్‌లో అవినీతి ఎక్కువగా జరుగుతోంది. ఇది వాస్తవమా? మన రాష్ట్రంలో పండ్ల తోటలు ఎక్కువగా ఉన్నాయి. మోసంబీ, జామ వంటి పళ్ళు రైతులు తెస్తే, అమ్ముకోలేని పరిస్థితి ఉందనే విషయం వాస్తవమా? మధ్య దళారులు 10 నుంచి 20 శాతం వరకూ కమిషన్ తీసుకుంటున్నారు. యాక్ట్‌కి భిన్నంగా వ్యవహరిస్తుంటే అరికట్టే నాధుడు లేడనే విషయం వాస్తవమా? ఫ్రూట్ మార్కెట్ బ్రాంచెస్‌ను ఇక్కడే కాకుండా పళ్ళు, కూరలు పండించే ప్రాంతాలలో సబ్ మార్కెట్స్ ఏర్పాటు చేస్తారా? కోల్డ్ స్టోరేజి చాలా ముఖ్యం. హర్యానా, ఢిల్లీ మొదలైన చోట్ల ఎక్కడ చూసిన కానీ రైతులకు న్యాయం జరుగుతోంది. సాధ్యమయినంత త్వరలో రైతులకు న్యాయం చెయ్యడం కోసం ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ కె. రాంరెడ్డి:– ఇంతకు ముందే మనవి చేశాను. విజిలెన్స్ సెల్ పెట్టాము. గడ్డిఅన్నారంలో చూశాను. రైతులను ఇంటర్వ్యూ చేశాము. చాలా చక్కగా జరుగుతోందని అన్నారు. 4 శాతం తీసుకోవలసిన కమిషన్ కన్నా ఎక్కువగా తీసుకోరాదని ఉంది. అయినా ఎక్కువగానే తీసుకోవడం జరుగుతోంది. ఈ విషయం రిటెన్‌గా కానీ ఓరల్‌గా కానీ మా దృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము. అయితే వారు సహకారం ఇస్తే తప్ప కుదరదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– కమిటీ ఉద్యోగులు, వర్తకులు కుమ్మక్కయిన సందర్భంలో ఎంత మందిని ఇంత వరకూ సస్పెండ్ చేశారు? అనధికార సభ్యులను, రైతుల యొక్క నాయకులను కమిటీలు వేసి ఎప్పటిలోగా ప్రకటిస్తారు?

శ్రీ కె. రాంరెడ్డి:– కమిటీలలో రైతులను తప్ప మరొకరిని వేసే ప్రసక్తి లేదు. ఈ విషయంలో శాసనసభ్యులు కూడా సహకరించాలని కోరుతున్నాను. లైసెన్సులు లేని వారు ట్రేడర్స్‌ను తీసుకువచ్చి, రైతని చెబుతున్నారు. అందరూ సహకరిస్తే రైతులను తప్ప మరొకరిని వెయ్యము. విజిలెన్స్ సెల్ క్రియేట్ చేసిన తరువాత 6 కేసులు బుక్ చేశాము.

ఇద్దరు సూపర్‌వైజర్స్‌ను ఒక ఎ.ఎం.సి.ని ఈ విధంగా ఆరుగురిని సస్పెండ్ చేశాము. కొందరిని దూరానికి బదిలీ చేశాము.

## PAKISTANI NATIONALS OVER STAYING IN ANDHRA PRADESH

62-

*2545-Q- Sarvasri P. Ashok Gagapathi Raju (Vizianagaram), T. Purshothama Rao (Sirpur), Ch. Vidyasagar Rao:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that approximately 15,000 Pakistani citizens have overstayed in Andhra Pradesh particularly in Hyderabad city;

(b) whether the Government of India has brought this to the notice of the State Government and alerted to take action;

(c) the reasons for over-staying; and

(d) the action taken so far, by the State Government in the matter?

Minister for Home (Dr. M.V. Mysoora Reddy):-(a) No, Sir, Presently about 286 Pakisthani nationals are reported to be overstaying in Andhra Pradesh including 162 in Hyderabad city.

(b) Yes, Sir. There are standing instructions of the Government of India on the subject.

(c) The main reasons include pending court cases, Pakisthani nationals going out of view pending orders on the request for extensions etc. sought on the grounds of illness, death, marriages of blood relatives etc.

(d) Instructions were issued to all Unit Officers to create Special Cells in the District Headquarters exclusively for watching the activities of Pak nationals and tracing out of view Pak nationals.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 296 మంది పాకిస్తాన్ నేషనల్స్ ఓవర్ స్టే చేస్తున్నట్లుగా చెప్పారు. మా సమాచారం ప్రకారం 15000 మందే కాదు ఇంకా రెట్టింపు ఉంటారు. వారు ఇల్లీగల్‌గా ఉండడమే కాకుండా వారొక అసోసియేషన్ ఫార్మ్ చేసుకుని హక్కుల కోసం ఎజిటేట్ చెయ్యడానికి ప్లానుకుంటున్నారు. బంగ్లాదేశ్ రెఫ్యూజీస్ వచ్చిన తరువాత ఒక అసోసియేషన్ ఫార్మ్ చెయ్యడానికి, హక్కుల కోసం పోరాడడానికి ప్రయత్నం భారతదేశంలో జరుగుతోంది. పాకిస్తాని నేషనల్స్ భారత దేశంలో కూడా జమ అయి, ఈ విధంగా చేసే పరిస్థితి రాబోతోంది. మంత్రిగారు వారిని లొకేట్ చెయ్యలేని పరిస్థితిలో ఉన్నారు. కొందరిని లొకేట్ చేశామన్నారు. చనిపోవడం వలనో, ఇల్‌నెస్ వలనో, పెళ్ళిచేసుకోవడం వలనో, అట్‌స్కాండ్ అయ్యా జరిగిందన్నారు. ఎంత మంది ఆ విధంగా ఉన్నారో చెబుతారా?

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు అటువంటిది మా దృష్టికి రాలేదు· గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం regarding entry, stay and exit of Pakisthani nationals visiting India on Visitors Visa, the local authority is authorised to allow extension of stay upto a period of one month and the State Government upto further period of two months over and above the period originally authorised in the visa on the following grounds:-

(1) Serious illness of Pakisthani National or his first degree relation;

(2) Death or Chellam ceremony of first or second degree relation;

(3) marriage of first degree relation, settlled or date changed after the arrival of the Pakisthani national.

(4) Inclusion of the name of the new born child to the visiting Pakisthani woman while in India, in her passport.

(5) Disruption of means of transport అంతకంటే మించి లేదు· ఓవర్ స్టే విషయంలో కారణాలు అడిగారు· కోర్టు కేసులు 4 ఉన్నాయి· పెండింగ్ ఇన్వెస్టిగేషన్ 9 ఉన్నాయి· స్టే ఎక్స్టెండ్ కావడానికిగాను గవర్నమెంట్ వద్ద పెండింగ్ ఉన్నవి 4 కేసులు· Out of view case one Pakisthani was deported in August, 1992, including 32, All this put together 286.

**బూటకపు వైద్యాన్ని అరికట్టుట**

63–
*5950– సర్వశ్రీ జి·ఎస్·ఎస్· శివాజీ (సోంపేట), కె· ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) మన రాష్ట్రంలో బూటకపు వైద్యులున్న విషయం వాస్తవమేనా;

(ఆ) బూటకపు వైద్యాన్ని అరికట్టుటకై ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలేవి?

వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి (శ్రీ కె· రోశయ్య):– (అ) అవునండీ·

(ఆ) అలాంటి బూటకపు వైద్యులను శిక్షించడంకోసం భారత శిక్షాస్మృతి వీలు కల్పిస్తున్నది· దీర్ఘ కాలం చర్యలుగా, గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు ఆధునిక వైద్య సదుపాయాలను సమకూర్చడానికి చర్యలు తీసుకొనడం జరుగుతున్నది· వైద్యాధికారి గ్రామీణ సేవ కూడా తప్పనిసరి చేయడమయింది· అందువల్ల బూటకపు వైద్యులు వర్ధిల్లరు·

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో నకిలీ వైద్యులు – ఎం.బి.బి.ఎస్. డాక్టర్ల దగ్గర కొంత కాలం ప్రాక్టీసు చేసి ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండా వైద్యం చేస్తున్నారు. వాస్తవంగా ప్రభుత్వం తెలుసు కోవలసిన విషయం ఏమంటే ఆచారముగా గవర్నమెంట్ డాక్టర్స్ కొండ ప్రాంతాలకు, తీర ప్రాంతాలకు వెళ్లడం లేదు. అందుచేత ఈ నకిలీ డాక్టర్ల మీద పూర్తిగా ఆధారపడవలసి వస్తున్నది. నకిలీ వైద్యం కానీ, బూటకపు వైద్యం కానీ ఈ నకిలీ డాక్టర్స్ వైద్యం చేయడం వలన చనిపోయారనే ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయా? ఎన్ని కేసులు ప్రాసిక్యూట్ చేశారు? హౌస్ సర్జన్ పట్టా తీసుకోబోయే ముందు వాళ్ళు తప్పనిసరిగా రూరల్ ఏరియాలకు వెళ్లి వైద్యం చేయాలనే చట్టం తేవడానికి ఏమిటి అభ్యంతరం? దీని వలన వాళ్ల డిగ్రీ ఎక్కడికి వెళ్లదు. వాళ్ల పట్టా పుచ్చుకునే ముందు తప్పకుండా రూరల్ ఏరియాలలో పని చేయాలి. ఇందుకు మేము ఇంటరెస్ట్‌గా వున్నాం కాబట్టి దీనికి ఒక యాక్ట్ తెస్తే మేము పాస్ చేస్తాము. దీని వలన తప్పనిసరిగా రూరల్ ఏరియాలకు పోవడానికి అవకాశం వుంటుంది. తద్వారా బూటకపు వైద్యం అరికట్టడానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:– గౌరవనీయ సభ్యుడు ఎర్రన్నాయుడుగారు చెప్పిన మాటతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో బూటకపు డాక్టర్లు అనో, నకిలీ డాక్టర్లు అనే పేరుతోనో వున్నారు. దీనికి పెద్ద లాంగ్ హిస్టరీ వున్నది. నైజాం స్టేట్‌లో వుండగా కొంచెము వైద్యం తెలిసిన వాళ్లకు ఒక టెస్ట్ పెట్టి కొంత మందికి రిజిస్ట్రేషన్ ఇచ్చే వాళ్ళు. తరువాత ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత అలాంటిదే బోర్డ్ ఆఫ్ ఆయుర్వేద మరియు హోమియోపతి అనే ఒక సంస్థ వీళ్లకు టెస్ట్ పెట్టి ఇచ్చేది. 1976వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఒక ఇంటిగ్రేటెడ్ యాక్ట్ తీసుకువచ్చిన తరువాత ఈ పద్ధతి ఆగిపోయింది. ఆగిపోయిన తరువాత కూడా బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ హైదరాబాద్, బోర్డ్ ఆఫ్ ఆయుర్వేద మరియు హోమియోపతి రెండు సంస్థలు ఇప్పటికీ ఒకటే అయినప్పటికీ కూడా ఈ రాష్ట్రంలో రెండు రకాల సంస్థలు పని చేస్తున్నాయి. వీళ్ళు గాకుండా ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అని – అసలు మొన్న గౌరవనీయ విద్యా సాగరరావుగారు మెట్‌పల్లి సంఘటన సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. వాళ్లను ఏమని పిలవవలయునో తెలియదు కానీ ఏ రకమైన చదువు, సంధ్యలు లేకుండా ఏదో ఒక బోర్డు పెట్టుకోవడం జరుగుతున్నది. నేను మొన్న కూడా చెప్పాను. వారిని ఎంత మందిని అరెస్టు చేశారనే సమాచారం నా దగ్గర లేదు. రాష్ట్ర ప్రభుత్వం రెండు మూడు పర్యాయాలు దీనిని పరిశీలన చేయడం జరిగింది. 1986వ సంవత్సరంలో ఆనాటి వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి దీనిని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారితో మాట్లాడితే వారు చాలా వెహిమెంట్‌గా ఏ రకమైన రిజిస్ట్రేషన్ యివ్వకూడదనే మాట చెప్పారు. దాని తరువాత 1990వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక ఆలోచన చేసింది. ఏమయినప్పటికి కూడా 23-8-1992న సుప్రీం కోర్టు ఒక తీర్పు ఇచ్చినట్లుగా పత్రికలలో వచ్చిన వార్త బహుశ అందరు చూచే వుంటారు. The Supreme Court struck down the power of State Government to permit persons not qualified in modern medicine to practice allopathy. This Judgement is said to have been delivered in case of an appeal by Dr. A.K. Sabhapathi against the Government of Kerala. ఏమయినా కూడా ఇంకా పరిశీలనలో వున్నదనే మాట చెప్పగలను.

నేను ఎస్యూర్ చేసేదేమంటే నర్సింగ్ హోమ్స్ గ్రోత్‌కు అడ్డం రాకుండానే కొన్ని రెగ్యు లేషన్స్ పెట్టాలనే ఆలోచన చేస్తున్న తరుణంలోనే దీనిని కూడా మెడికల్ డిపార్ట్‌మెంట్‌కు వున్న అధికారాలను చట్టపరంగా ఏ రకంగా అధికారులు తీసుకోవాలనే మాట పరిశీలన చేయిస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఈ బూటకపు వైద్యం, నకిలీ వైద్యం అనే దానిని అరికట్టడం అనేది కష్ట సాధ్యం కాబట్టి ప్రభుత్వం ఒరిజనల్ డాక్టర్స్‌నే రూరల్ ఏరియాలకు వైద్యం నిమిత్తం పంపిస్తే ఆటోమాటిక్‌గా ఈ నకిలీ వైద్యం తగ్గిపోతుంది. ఎవ్వరయినా సరే డాక్టర్ అనే వాడు వున్నందు వలన వారి దగ్గరకే పెడుతున్నారు తప్ప ఒరిజనల్ ఎం.బి.బి.ఎస్. చదువుకున్న డాక్టర్స్ రూరల్ ఏరియాలో వుంటే ప్రతి ఒక్కరు ఆ డాక్టర్ దగ్గరకే పెడతారు. కాబట్టి జి.ఒ.ల ద్వారా గాకుండా ఒక లెజిస్లేషన్ తేవాలి. ఆ విధంగా ఎందుకు లెజిస్లేషన్ తీసుకురారు? రెండు సంవత్సరములు రూరల్ ఏరియాలో పని చేస్తేనే పట్టా ఇస్తాము లేకపోతే పట్టా ఇవ్వమని ఎందుకు లెజిస్లేషన్ తీసుకురారు?

శ్రీ కె. రోశయ్య:– ఇప్పటి వరకు రెండు సంవత్సరాలు రూరల్ సర్వీసు తప్పని సరిగా చేయాలనే ఉత్తర్వులు యివ్వడం జరిగింది. ఎర్రన్నాయుడుగారు మరి కొందరు చెబుతున్నదేమంటే ఎం.బి.బి.ఎస్. ప్యాస్ అయిన తరువాత డిగ్రీ ఇచ్చే ముందు ఈ రెండు సంవత్సరాలు కూడా రూరల్ ఏరియాలలో పని చేస్తేనే డిగ్రీ యివ్వండనే సలహా యివ్వడం జరిగింది. దానిపైన నేను లేటెస్ట్‌గా వైస్ ఛాన్సిలర్ సూర్యనారాయణగారితో మాట్లాడాను. ఆ మ్యాటర్‌ను పరీక్షా చేస్తాము.

డాక్టర్ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):– గ్రామీణ ప్రాంతాలలో వైద్యుల అవసరం వున్నది. అదే విధంగా మన దగ్గర క్వాలిఫైడ్ అయిన మెడికల్ ఆఫీసర్స్ కానీ, డాక్టర్స్ కానీ రూరల్ ఏరియాలకు వెళ్లే పరిస్థితి లేదు. దానిని ప్రాక్టికల్‌గా ఆలోచించాలి. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించడానికి ఆర్.ఎం.పి.లు, పి.ఎం.పి.లు ఏ మేరకు వైద్య సదుపాయం చేస్తారు? ఆపరేషన్స్, పెద్ద, పెద్ద ట్రీట్‌మెంట్స్‌గాకుండా మన దగ్గర మల్టీపర్‌పస్ హెల్త్ వర్కర్స్ ట్రెయినింగ్ వున్నది. వాళ్ళు తలనొప్పి, కాలు నొప్పి ఇలా చిన్న, చిన్న వాటికి వైద్యం చేయవచ్చు. వీళ్లకు కూడా ఒక పరిమితి విధించి, ఆ పరిమితి మేరకు వైద్య సహాయం చేయవచ్చనే దానిని స్టడీ చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ మేరకు గాకుండా పరిమితి దాటితే శిక్షించడానికి చట్టం తీసుకువచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదా?

శ్రీ కె. రోశయ్య:– చాలా చరిత్ర వున్నది. లేటెస్ట్‌గా సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిందని చెప్పాను. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని వాస్తవంగా ఇవాళ రాష్ట్రంలో వున్న పరిస్థితిని మేళవింపు చేసుకుని ఎలా సార్ట్ అవుట్ చేయడానికి వీలు వుంటుందనేది తప్ప కుండా పరిశీలిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– కాన్‌సెంట్ ఇచ్చిన డాక్టర్స్‌ను పోస్టింగ్ చేయవచ్చు గదా?

శ్రీ కె. రోశయ్య:– ఇప్పటి వరకు వున్న పద్ధతిని మనవిచేయాలి. డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ విషయంలో ఒక సిస్టం వున్నది. ఆ సిస్టంకు డీవియేట్ అయి వారి ఏరియా

మంత్రి కానీ లేకపోతే కృష్ణా జిల్లాలో కొన్ని ప్రాంతాలకు వారిని వేసినా వెళ్ళని పరిస్థితి వున్నది. దానిని కూడా చేయడానికి వీలుంటుందనే ఆలోచన చేస్తున్నాము.

## అఖిలభారత ఉమ్మడి వైద్య ప్రవేశ పరీక్ష

64-

*6342- శ్రీ బూరగడ్డ వేదవ్యాస్ (మల్లేశ్వరం):- ఆరోగ్య వైద్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అఖిలభారత ప్రాతిపదికపై ఉమ్మడి వైద్య ప్రవేశ పరీక్ష ద్వారా యు.జి., పి.జి. అభ్యర్థుల ఎంపికకై భారతీయ వైద్య మండలి ప్రవేశ పెట్టిన పథకంలో చేరుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరాకరించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, భారతీయ వైద్యమండలి చేసిన ప్రతిపాదనను ఏ కారణాలపై నిరాకరించారు?

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):- (అ) అవునండీ.

(ఆ) రాష్ట్రపతి ఉత్తరువు ననుసరించి అన్ని విద్యా సంస్థలలో అడ్మిషన్లు జరగ వలసి వున్నందున ఈ ప్రతిపాదనను అంగీకరించినట్లయితే, రాష్ట్రపతి ఉత్తరువు, ఆరు సూత్రాల పథకానికి సవరణలు చేయవలసి వుంటుంది. రాష్ట్రపతి ఉత్తరువును సవరించినట్ల యితే, అందువల్ల రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలకు అవరోధం ఏర్పడుతుంది. వైద్య కళాశాలలకు మాత్రమే సవరణను ఉద్దేశించినట్లయితే, అది వివక్షతేగాకుండా, భారత రాజ్యాంగంలోని 14,16 అనుచ్ఛేదాల ఉల్లంఘన క్రిందికి వస్తుంది. సవాలు చేసినట్ల యితే కొట్టివేయటానికి అవకాశముంది. అన్ని అంశాలను పరిశీలించిన తరువాత ప్రతిపాదనను తిరస్కరించటం జరిగింది.

శ్రీ బి. వేదవ్యాస్:- అధ్యక్షా, కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్స్‌కు మన స్టేట్ అంగీకరించకపోతే మన విద్యార్థులు నష్టపోయే ప్రమాదం వున్నది. మంత్రిగారు చెప్పినట్లు 6 సూత్రాల పథకానికి సంబంధించి అని చెబుతున్నారు. 1983వ సంవత్సరంకు ముందు కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ జరిగింది. మన రాష్ట్రం కూడా పాల్గొంది. ఆ తరువాత తెలుగుదేశం ప్రభుత్వం దానిని రద్దు చేసింది. మరి దీనిని ఇంతవరకు రివ్యూ చేయకపోవడానికి కారణం ఏమిటి? నాకు తెలిసినంతవరకు 6 సూత్రాల పథకానికి దీనికి ఎలాంటి సంబంధం లేదని అనుకొంటున్నాను.

9.00 ఉ. శ్రీ కె. రోశయ్య:- 26-7-1984న సుప్రింకోర్టు ఒక ఆర్డర్ ఇచ్చింది. The Supreme Court of India directed that 15% of seats in post graduate courses are required to be filled on merit on All India basis through a competitive examination to be conducted for the said purpose by the Government of India in its clarification order on 26-7-1984. The Supreme Court observed that the judgment does not apply to States of Andhra Pradesh,

Jammu and Kashmir in view of the special circumstances prevailing therein. ఏమయినా, జూనియర్ డాక్టర్లు చెప్పేదేమంటే "ప్రతిభలో వెనుకబడి లేము, ఆల్ ఇండియా పూల్‌లో మాకు కూడా అవకాశం ఇస్తే బాగుంటుంది" అంటారు. 1020 సీట్లు ఎం·బి·బి·ఎస్·లో ఉన్నాయి· సెంట్రల్ పూల్‌కు అంగీకరిస్తే మన నుంచి 136 సీట్లు సరెండర్ చెయ్యాలి· పి·జి· కోర్సులలో 25 శాతం సెంట్రల్ పూల్‌కు సరెండర్ చెయ్యవలసి వస్తుంది· మళ్ళీ తిరిగి సెంట్రల్‌లో జరిగే సెంట్రల్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్‌లో పోయిన 25 శాతం సంపాదించుకోగలమనే విశ్వాసం మన జూనియర్ డాక్టర్లకు ఉంది· గతంలో ఈ సమస్యను ప్రభుత్వం పరిశీలించి, సాధ్యం కాదని నిర్ణయించింది· అయినప్పటికీ జూనియర్ డాక్టర్లు పదే పదే చెబుతున్నారు· వారికి కూడా అవకాశం ఇవ్వమని అంటున్నారు· దీనిలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను సవరించుకోవాలి· లా డిపార్ట్‌మెంట్ వారు కాదు అన్నారు· అయినా కూడా మరీ మరీ చెబుతున్నారు కనుక దీనిని దృష్టిలో పెట్టుకుని మరొకసారి లా డిపార్ట్‌మెంట్‌ను సంప్రదించి, ఫ్రెష్‌గా ఏదయినా మార్గం ఉందేమో చూస్తాను·

---

## CENTRAL ASSISTANCE TO A.P. AGRO INDUSTRIES CORPORATION

65-

*4273-Q-Sarvasri Nallapareddi Sreenivasul Reddi (Kovur), B. Venkateswar Rao, G. Muddu Krishnama Naidu (Puttur), M. Raghuma Reddy, P. Ashok Gajapathi Raju, G. Nagi Reddy (Dharmavaram):- Will the Chief Minister be pleased to state;

(a) whether the Central Government has sanctioned Rs. 2.50 crores to set-up centres for repairing modern farm equipment under the control of Andhra Pradesh State Agro Industries Development Corporation;

(b) the particulars of the said scheme;

(c) the time by which it will be implemented; and

(d) the number of Agro Service Centres in the State and the number of them closed?

Minister for Co-operation (Sri V. Rambhupal Chowdary):- (a) No, Sir.

(b) and (c) Does not arise.

(d) No new centres have been set up for repairing modern farm equipment under the control of Andhra Pradesh State Agro Industries Development Corporation under (a) above. However, the Andhra Pradesh State Agro Industries Development Corporation has established 21 of its own Agro Service Centres. Out of 21, one had already been closed.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ప్రతి మండల కేంద్రంలో అగ్రో సర్వీస్ సెంటర్స్ పెడతారా? అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించి, వారికి

ఉండేవి కానీ వారి జాయింట్ సెక్టారుకు ఉండే అగ్రో ఇండస్ట్రీస్ సెంటర్స్ ఎన్ని? ఎన్ని సిక్ అయినాయి? ఎన్ని లాభాలతో నడుస్తున్నాయి? సిక్ అయిన వాటి విషయంలో ఏం చేస్తున్నారు? ఎన్ని మూసేసారు? ఎక్విప్‌మెంట్ రిప్పేరబుల్ ఎంత ఉంది? ఇర్రిప్పేరబుల్ ఎంత?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– ప్రతి మండల కేంద్రంలో సర్వీస్ సెంటర్ పెడతారా అన్నారు. ప్రతి మండలంలో గత ప్రభుత్వం అగ్రో విక్రయ సేవా కేంద్రాలని మండల కేంద్రంలో పెట్టాలని ప్రతిపాదించింది. అప్పుడు 619 పెట్టాము. అందులో 116 క్లోజ్ అయినాయి. 503 కేంద్రాలు పని చేస్తున్నాయి. అగ్రో సర్వీస్ సెంటర్లు ఈ రాష్ట్రంలో 21 ఉన్నాయి. 21లో మెదక్ జిల్లాకు సంబంధించిన సెంటర్ ఇప్పుడే క్లోజ్ అయింది. ఎక్విప్‌మెంట్ గురించి అడిగారు. ఆ వివరాలు వారికి అందిస్తాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ అధ్వర్యంలో కానీ జాయింట్ సెక్టారులో కానీ ఉన్నటువంటి అగ్రో ఇండస్ట్రియల్ యూనిట్స్ – ఎక్విప్‌మెంట్ మెషినరీ కాకుండా ఎన్ని ఉన్నాయి? ఎన్ని యూనిట్స్ లాభాలతో ఉన్నాయి? ఎన్ని క్లోజ్ చేశారు? ఎన్ని నష్టాలతో నడుస్తున్నాయి? ఎక్విప్‌మెంట్, మెషినరీ పరిస్థితి ఏమిటి? రిప్పేరబుల్ ఎంత? ఇర్రిప్పేరబుల్ ఎంత? వాటి విలువ ఎంత?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ అధ్వర్యంలో ఈ రాష్ట్రంలో అగ్రో సర్వీస్ సెంటర్స్‌రూపంగా.....

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు మంచివారు. అయితే అధికారులు ఏం చేస్తున్నారు? ఇటువంటి ప్రశ్న రాకరాక తమరి దయతో వచ్చింది. పర్మినెంట్ సప్లిమెంటరీస్‌కు ఆఫీసర్స్ మంత్రిగారిని బ్రీఫ్ చెయ్యాలి. ఇంత మంచి మంత్రికి.....

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– గౌరవమంత్రిగారు తిరిగి ప్రశ్నవేయాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్:– చివరకు వారికి అవకాశం ఇస్తాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– మండల కేంద్రాలలో 619 కేంద్రాలలో పెట్టామని, 116 మూసేశామనీ అన్నారు. మూసివేయడం ఎందుకు? ఒకటి ఈ మధ్యనే క్లోజ్ చేశామన్నారు. ఎందుకు?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– 619 అగ్రో విక్రయ సేవా కేంద్రాలలో 116 మాత్రం క్లోజ్ చేశాము. గ్రామాలలో కమిషన్ ఏజెంట్స్‌ను నియామకం చేసేటప్పుడు ముఖ్యంగా ఇంటర్‌మీడియెట్ పాసయిన నిరుద్యోగ యువతకు ఇవ్వాలని ఈ స్కీము పెట్టాము. నిరుద్యోగ యువత కొన్ని ఇర్రెగ్యులారిటీస్ వల్ల, ఫర్టిలైజర్స్ బిజినెస్ వయబుల్‌గా లేక పోవడం వల్ల, కొందరికి జాబ్ అపర్ట్యూనిటీస్‌రావడం వల్ల ఈ కేంద్రాలు మూసివేయడం జరిగింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్):– అగ్రో సర్వీస్ సెంటర్స్ విషయంలో మంత్రిగారు వివరంగా చెప్పలేదు. అన్‌ఎంప్లాయిడ్ ఇంజనీర్స్. అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ కోసం అగ్రో సర్వీస్ సెంటర్స్ 15 సంవత్సరాల క్రితం నిర్వహించిన విషయం వాస్తవమేనా? అయితే

అగ్రో సర్వీస్ సెంటర్స్‌లో ట్రెయినింగ్ అయిన తరువాత కావలసిన సదుపాయాలు చెయ్య లేకపోవడంతో ఈ కేంద్రాలు మూతపడిన విషయం వాస్తవమా? ఆ రకంగా ఉన్న వారికి ఉపాధి కల్పించడానికి ఏం చర్య తీసుకుంటారు? నేను కూడా సర్వీస్ సెంటర్ నిర్వాహకుడినే· అన్‌ఎంప్లాయిడ్ ఇంజనీర్స్, అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ బజార్లలో ఉపాధి లేక తిరుగు తున్నారు· వారి కోసం మరొక స్కీము ఏదయినా పెడతారా?

శ్రీ వి· రాంభూపాల్‌చౌదరి:- 1971-72లో కేంద్రప్రభుత్వం ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పథకం ద్వారా ఈ స్కీము పెట్టాము· దానిని ఆధారంగా చేసుకుని ఇంజనీర్స్ కానీ డిప్లొమా హోల్డర్స్ కానీ అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్ కానీ 344 మందికి ట్రెయినింగ్ ఇచ్చాము· తరువాత 249 అగ్రో సర్వీస్ సెంటర్స్ ప్రారంభించాము· 1985-86 ప్రకారం 43 సెంటర్సే పని చేస్తున్నాయని ప్రభుత్వ దృష్టికి వచ్చింది· ఎందుకు ఆ విధంగా ఇచ్చారంటే అన్‌ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్‌కు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ జనరేట్ చేసుకునేందుకుగాను The main activities under this scheme are: (i) custom hiring or tractors with implements etc. (ii) supply of agricultural inputs such as seeds, fertilisers, pesticides. ఈ సెంటర్స్ ద్వారా రైతులకు సేవ చేస్తూ, సెల్ఫ్‌గా జీవనోపాధి గడించేందుకు ఆస్కారం ఉందని కేంద్ర ప్రభుత్వం 25 లక్షల రూపాయిలు ఈ కేంద్రాలకుగాను ఇచ్చింది· దానిని రాష్ట్రప్రభుత్వం ఉపయోగించింది· మూసేయడానికి కారణాలు ఏమంటే కొన్ని ప్రాంతాలలో ట్రాక్టర్లు ప్రయివేటు ట్రాక్టర్లతో సమానంగా తట్టుకోలేక పోవడం, రిపేర్స్ అండ్ మెయిన్‌టెనెన్స్‌కు ఇబ్బంది కలగడం జరిగింది· ఈ బిజినెస్‌లో ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, ఇన్‌పుట్స్ పరిస్థితి వయబుల్‌గా లేక ముఖ్యంగా కొన్ని సెంటర్స్ క్లోజ్ చేసే ఆస్కారం ఏర్పడింది· అన్‌ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్‌కు ఉద్యోగావకాశం వచ్చినప్పుడు సెంటర్స్ వదలి వెళ్లిపోవడం జరిగింది·

శ్రీ ఎ· మధవరెడ్డి:- ఈ స్కీమ్‌లో చాల మంది ఫెయిల్యూర్ అయ్యారు· వారు 9·10 ఉద్యోగాలు కూడ కోల్పోయారు· వారు బజారులలో తిరుగుతున్నారు· వారికి ప్రభుత్వం ఉ· ఏమి చేస్తుందని అడిగాను· అంటే ఈ ప్రభుత్వ స్కీమ్ తప్పుగా ఉండటం వలన చాలమంది పారిశ్రామికవేత్తలు ఫెయిల్ అయ్యారు·

Sri V. Rambhupal Chowdhary:- Sir, the intention of the Scheme is only to generate the self-employment programme. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందచేశారు తప్ప, It is left to the unemployed graduates to utilise under self employment programme.

శ్రీ యం· రఘుమారెడ్డి:- ఈ రాష్ట్రంలో నూటికి డెభయ్ శాతం రైతాంగం వ్యవ సాయంపై ఆధారపడి ఉన్నారు· దానికి సంబంధించినది ఈ పరిశ్రమ· ఈ పరిశ్రమలో మనం 21 సెంటర్లు ఓపెన్ చేసి, అందులో ఒక సెంటర్‌ను మూసివేశారు· దానియొక్క ప్రధాన ఉద్దేశం ప్రతి మండల కేంద్రంలో ఒక సర్వీసు సెంటరును పెట్టాలని, రైతులకు అక్కరకు వచ్చేటటువంటి స్పేర్ పార్ట్స్, మొదలైన పరికరాలన్నీ రిపేర్స్ చేసి, రైతులకు, ఎక్కడ ఈ టెక్నాలజీ అందుబాటులో లేదు కాబట్టి, అది అగ్రో ఇండస్ట్రీస్ ద్వారా చేయాలని· ఇది చేయడానికి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది? బుల్‌డోజర్స్‌గాని ఈ అగ్రో ఇండస్ట్రీస్‌లో ఉన్నటువంటి బ్రాంచ్ ట్యాంక్స్ ఏవి అయితే పంచాయితీరాజ్‌లో ఉన్నాయి,

వాటికి ఇవ్వకుండా కేవలం ప్రయివేట్ వాళ్ళకు ఇస్తున్నారు. ఈ విధంగా వచ్చిన డబ్బు ఎంత? ఈ నష్టానికి కారకులు ఏవరు? ఎందుకంటే బుల్‌డోజర్స్ నడపడం వలన మొత్తం ఎంత డబ్బు వస్తున్నది? ఈ విధంగా నష్టం జరుగడానికి కారణం ఏమిటి? రైతులకు అందుబాటులో పరికరాలు ఉంచడానికి కొత్త టెక్నాలజీ చేయకపోయినా, ఉన్న టెక్నాలజీ మంటగలపకుండా, స్క్రీమ్‌లైన్ చేయడానికి అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ ఏమి చర్యలు తీసుకొంటున్నది. వివరముగా చెప్పాలి.

---

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– స్పీకర్ సార్, ఈ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రెండు క్రొత్త స్కీమ్‌లను తయారుచేసింది. కాబట్టి ఆ స్కీమ్ ప్రకారం స్వయం ఉపాధి కల్పించేందుకు They have requested the State Government with an outlay of Rs. 3.54 crores. అందులో ముఖ్యంగా ఈ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందచేయడం కోసం, నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేందుకు కొంత మార్జిన్ మనీ అందచేసి, వారు అగ్రో సెంటర్లు ఏర్పాటు చేసుకొని, స్వయం ఉపాధి హొందేందుకు మార్జిన్ మనీ క్రింద 3.5 కోట్ల రూ.లతో వాళ్ళు ఒక ప్రతిపాదన ఇవ్వడం జరిగింది. మరి ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్, హైదరాబాదు వారు 16,10,000/– శాంక్షన్ చేస్తూ, ఆ ప్రొవిజన్ క్రింద కొంత డబ్బు మంజూరు చేయడం కూడ జరిగింది. అదే విధంగా 1990–91 సంవత్సరంలో తిరిగి ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ has sent one more proposal for training for rural youth for self-employment programme ఈ ప్రోగ్రామ్ క్రింద ప్రధాన ఉద్దేశమేమిటంటే ఎనర్జీ మెకానిక్స్‌ని అంటే repairs to energised pumpsets – such as electrical engines etc., 9 మాసాల శిక్షణ కోసం దాదాపు 360 మంది అభ్యర్థులను సెలక్టు చేయాలనే ఉద్దేశం ఉంది. మరి 10 కోట్ల 77 లక్షల రూపాయిలు కావాలని వారు అడగటం జరిగింది. అందులో రెండు కోట్ల రూపాయిల కూడ మంజూరు చేయడం జరిగింది. ఇప్పటి వరకు దాదాపు 50 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. వారు ఈ పరికరాలను మరమ్మత్తు చేసేందుకు, వారికి నైపుణ్యం కల్పించేందుకు ప్రభుత్వపరంగా అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇచ్చే ప్రతిపాదనలకు ప్రోత్సహించడం జరుగుతుందని మీద్వారా మనవి చేస్తున్నాను.

---

శ్రీ యం.టి. చౌహాన్ (దేవరకొండ):– నష్టాలు రావడం వలన 219 కేంద్రాలను మూసివేశామని మంత్రిగారు అన్నారు. ప్రయివేట్ కంట్రాక్టర్లతో పోటీ తట్టుకోలేక నష్టం వస్తున్నదని అన్నారు. నా నియోజకవర్గంలో ఈ అగ్రో ఇండస్ట్రీస్ వారు రైతు కొన్న భూమి కంటే దాన్ని లెవలింగ్ చేయడానికి రెట్టింపు తీసుకొంటున్నారు. రైతు కొన్న భూమి 20 వేల రూపాయిలయితే, లెవలింగ్ చేయడానికి వేళ్ళు రూ. 22,500/– లు అడిగారు, అధ్యక్షా. ఎట్లా నష్టం వచ్చిందో నాకు విచిత్రంగా అనుమానంగా ఉంది. మంత్రిగారు ఈ కారణాలు ఇప్పుడు చెప్పకపోయినా, తరువాత అయినా టెబుల్ మీద ఉంచవలసిందిగా మీ ద్వారా అడుగుతున్నాను. ఈ విధంగా అక్రమంగా అగ్రో ఇండస్ట్రీస్ వారు రెట్టింపు చేసే దాని మీద ఏమైనా తగ్గిస్తారా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– స్పీకర్ సార్, క్వశ్చన్‌లో క్లారిటీ లేదు. అన్ని సెంటర్సులో నష్టం వచ్చిందని ఎవరూ అనలేదు. ఒక సెంటరును మూసివేస్తే అన్ని సెంటర్లలోన్ల నష్టం వచ్చింది అని అనుకొంటే ఎలా? ఈ బుల్ డోజర్సులో in fact, it is making marginal profits.

శ్రీ యం. కోదండరెడ్డి:– స్పీకర్ సార్, ఆగ్రో ఇండస్ట్రీస్ వారు ఆగ్రో విక్రయ కేంద్రాలు, ఆగ్రో సర్వీస్ కేంద్రాలు మరియు ఆగ్రో జాయింట్ వెంచర్స్ నడుపుతున్నారు. జాయింట్ వెంచర్స్‌ను పెట్టినపుడు ఈ కార్పొరేషన్ యొక్క ఉద్దేశ్యం వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించినది. మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు ఈ జాయింట్ వెంచర్స్ ఎన్ని ఉన్నాయి, ఎన్ని మూతపడ్డాయి, ఇప్పుడు ఎన్ని నడుస్తున్నాయి అనే మాట స్పష్టంగా చెప్పలేదు. దాని విషయంలో స్పష్టమైన సమాధానం ఇప్పుడు లేకపోయినా, వ్రాతపూర్వకంగా అయినా జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– మరొక్కసారి ప్రశ్న వేస్తే జవాబు చెబుతాను.

మిస్టర్ స్పీకర్:– జాయింట్ వెంచర్స్ గురించి. దానికి సంబంధించి మీరు ఇంతకు ముందే చెప్పారు.

శ్రీ యం. కోదండరెడ్డి:– మంత్రిగారు అనుకొన్నారు సర్వీసు సెంటర్స్ గురించి. అగ్రో సర్వీస్ సెంటర్స్ వేరు. అగ్రో విక్రయ సేవా కేంద్రాలు వేరు. జాయింట్ వెంచర్స్ వేరు.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– నేను మొదటే చెప్పాను. బహుశా గౌరవసభ్యులు లేరనుకొంటా. అన్ని క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఐ విల్ పాస్ ఆన్ ది ఇన్‌ఫర్మేషన్ టు ది ఆనరబుల్ మెంబర్.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి:– నేను కోరింది ఒక్కటే సార్. అసలు అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ దగ్గర ఉన్నటువంటి మెషినరీ ఎక్విప్‌మెంట్స్ లేక వెహికల్స్ ఎన్ని రిపరబుల్‌గా ఉన్నాయి, ఎన్ని ఇర్‌రిపరబుల్‌గా ఉన్నాయి, ఎన్ని వర్కింగ్ ఆర్డరులో ఉన్నాయి అన్న దానికి సమాధానం రాలేదు. అసలు ముఖ్యమయిన ప్రశ్న మెయిన్ క్వశ్చన్‌లో ఉండనే ఉంది. రెండవది ఈ కార్పొరేషన్ ఆధ్వర్యాన ఉన్నటువంటి అగ్రో యూనిట్స్ ఎన్ని పనిచేస్తున్నాయి ఎన్ని మూతపడ్డాయి, ఎన్ని సిక్‌గా ఉన్నాయి, ఎన్ని నష్టాల్లో ఉన్నాయి, ఎన్ని లాభాల్లో ఉన్నాయి.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– వివరాలన్నీ గౌరవసభ్యులకు అందచేస్తాను. కేంద్ర ప్రభుత్వం 2.5 లక్షలు రిపేర్ ఆఫ్ మోడరన్ ఎక్విప్‌మెంట్ కోసం శాంక్షన్ చేశారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– దీంట్లో ఉన్నది ఒక్కటే సమస్య. "Modern Equipment under the control of Agro Industries Corporation" దాని మీద సప్లిమెంట్ అడుగుతున్నాను. మీ దగ్గర ఎక్విప్‌మెంట్ ఎంత చెడిపోయింది, ఎంత బాగుంది, ఎంత ఇర్‌రిపేరబుల్, ఎంత రిపేరబుల్ అన్నది మెయిన్ క్వశ్చన్‌కు సంబంధించినది కాబట్టి సప్లిమెంట్ అవుతుంది. మెయిన్ క్వశ్చన్‌లో ఉంది మీరు కేంద్ర ప్రభుత్వ సహాయం అడిగారు మీ దగ్గర ఉన్న ఎక్విప్‌మెంట్‌కు అని. నా దగ్గర ఉన్న ఎక్విప్‌మెంట్ గురించి మిమ్మల్ని అడగటం లేదు.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– సార్ గౌరవసభ్యులు అడిగిన క్వశ్చన్‌కు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 21 అగ్రో సర్వీసు సెంటర్లు ఉన్నాయనే విషయం చెప్పాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– మీరు బి, సి, డి చదువుతున్నారు. ఏ చదవండి. "ఏ" లో ఖచ్చితంగా ఉంది సార్. Modern farm equipment under the control of the Andhra Pradesh State Agro Industrial Development Corporation" దాని మీద నేను సప్లిమెంటరీ అడుగుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– "ఏ" జవాబు క్రింద కేంద్రప్రభుత్వం నుండి ఏలాంటి ఆర్థిక సహాయము పొందడం లేదు. గౌరవసభ్యులు సప్లిమెంట్ చేస్తూ, ఎక్విప్‌మెంట్ వివరాలు అడిగారు. బుల్‌డోజర్లు, 157, నాట్ ఫర్ యూజ్ – 12, అండర్ రిపేర్స్–40, వర్కింగ్ కండిషన్‌లో ఉన్నవి 105.

---

## నీల విప్లవానికి ప్రపంచ బ్యాంకు సహాయం

66–

*5962– సర్వశ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్ళరేవు), జి. నాగిరెడ్డి, ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం), ఎం. రఘుమారెడ్డి, వి. చందర్‌రావు (కోదాడ), మత్స్యగారముల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నీలి విప్లవాన్ని అమలు జరపడానికి ప్రపంచ బ్యాంకు సహాయము కోరినారా; అయినచో కోరిన సహాయపు పరిమాణమెంత;

(ఆ) రాష్ట్రములో కోస్తా ప్రాంతాలలో రొయ్యలపెంపక కేంద్రాలు, ఆధునిక దాణా తయారీ కేంద్రాలను ప్రారంభింపదలచినారా; అయినచో అందుకై ఎంపిక చేసిన ప్రదేశము లెవ్వి?

మత్స్య పరిశ్రమ శాఖామాత్యులు (శ్రీ పి. లక్ష్మయ్య) (అ) అవునండీ. రూ. 88.13 కోట్లు.

(ఆ) అవునండీ.

<u>రొయ్యల పెంపకం కేంద్రాలు :</u>

| | |
|---|---|
| భైరవ పాలెం | తూర్పు గోదావరి జిల్లా |
| పల్లెతుమ్మలపాలెం | కృష్ణా జిల్లా |
| చింతయ్యగారిపాలెం | ప్రకాశం జిల్లా |
| ఈపూరు | నెల్లూరు జిల్లా |

(2) కోస్తా ప్రాంతంలో రెండు దాణా తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతి పాదించడమయింది. అయితే ఇంకా స్థలాలను ఎంపిక చేయలేదు.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:- అధ్యక్షా, ప్రపంచ బ్యాంకు సహాయంతో ఈ కోస్తా ప్రాంతంలో రొయ్యల పెంపక అభివృద్ధి కోసం ఎన్ని హెక్టార్ల భూమి చెరువుల త్రవ్వకానికి కేటాయించారు, ఈ 88.13 కోట్లతో? మీరు ఎన్ని వేల హెక్టార్ల భూమిని ఈ రొయ్యల చెరువులు త్రవ్వడానికి కేటాయిస్తున్నారు? అయితే రొయ్యల చెరువులు త్రవ్వకానికి కేటాయించడానికి మత్స్యకార సహకార సంఘాలకు ఏమైనా యిస్తున్నారా? వాటికి గవర్నమెంట్ గైడ్ లైన్స్... ఏ ఏ నామ నిర్దేశక సూత్రాలు గవర్నమెంటు యిచ్చింది? నాలుగు జిల్లాలలో రొయ్యల పెంపక కేంద్రాలు పెడుతున్నామన్నారు. వాటికి మీరిచ్చే సహకారం ఏమిటి? రొయ్య పిల్లల్ని పెంచడానికి ఏమేమి తయారు చేస్తారు? ఏ రకంగా తయారు చేస్తారు? ముఖ్యంగా గవర్నమెంటు ఈ లీజుకి యిచ్చే వాటికి - అంటే మత్స్యకార సహకార సంఘాలకు, టెక్నోక్రాట్లకు, పారిశ్రామిక వేత్తలకు 60 శాతం నామ నిర్దేశక సూత్రాల ప్రకారం మీరు ఎన్ని వేల హెక్టార్ల భూమి యింతవరకు కేటాయించారు?

శ్రీ పి. లక్ష్మయ్య:- మొత్తం 1990 హెక్టార్ల భూమిలో 1393 నెట్ వాటర్‌స్ప్రెడ్ ఏరియాలు కలిగిన రొయ్యల పెంపక చెరువులు త్రవ్వబడి, అవి 70 శాతం చిన్న రైతులకి, 30 శాతం కమర్షియల్ ఫార్మర్స్‌కి యివ్వడానికి ఈ ప్రాజెక్టులో నిర్ణయించబడింది. గౌరవ సభ్యులు కోఆపరేటివ్ సొసైటీలు, ప్రభుత్వం యిచ్చే లీజు భూముల గురించి అడిగారు. ఈ ప్రశ్నకు అది సంబంధించింది కాదు. వేరే ప్రశ్నగా వేస్తే తప్పకుండా సమాధానం చెబుతాను.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- అధ్యక్షా, అధ్యక్షా, ఈ రొయ్యల పెంపక కేంద్రాలని అభివృద్ధి చేయడం కోసం కోస్తా బెల్ట్‌లో వేలాది ఎకరాలు రైతులకు యిస్తామని పేపర్లలో ప్రకటన చేయడం, మరి ఒక యూనిట్‌కి 100 ఎకరాలు, 50 ఎకరాలుగా నిర్ణయించి ఇంటర్వ్యూలు కూడ నిర్వహించారు. అవి ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ల కొడుకులకు, మంత్రుల పిల్లలకు... ఈ వ్యవహారం అంతా జరుగుతోందని పెద్ద గగ్గోలుగా కోస్తా బెల్ట్‌లో మత్స్యకార సంఘాల ఆరోపణలు వున్నాయి. దాని విషయంలో.. మరి ఈ ప్రాన్ కల్చర్‌కి ఫారెన్ ఎక్స్‌పోర్ట్సు కూడా వుంది... చాలా ముఖ్యమైన విషయం. అందులో కోస్తాలో ఈ పెంపకానికి అనుకూలం. ఆ వేలాది ఎకరాలు ఏం చేశారు? ఇంటర్వ్యూలు కండక్ట్ చేశారు. ఎవరెవరికి యిచ్చారు? దానికి అసలు ప్రాతిపదిక విషయంలో ఏమైనా ఏర్పాటు చేశారా? వివరంగా చెప్పమని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ పి. లక్ష్మయ్య:- ఇక్కడ వేసిన ప్రశ్న ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో చేపట్టే రొయ్యల పెంపకానికి సంబంధించినటువంటిది. కాని ఈ ప్రశ్నకు సంబంధం లేకుండా...

Mr. Speaker:- It does not pertain to this question.

శ్రీ డి. శివరామరాజు:- అది కుదరదు ఇదే అంటే? అది చెప్పారుగా. ప్రాన్స్ కల్చర్ డెవెలప్‌మెంట్‌కి ఈ రాష్ట్రంలో మీరు తీసుకుంటున్నా చర్యలు ఏమిటి?

శ్రీ పి. లక్ష్మయ్య:- ప్రాన్స్ కల్చర్ డెవలప్ చేయడానికి ఈ ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న తీరప్రాంత భూములను రొయ్యల పెంపకానికి అనువుగా నిర్ణయించబడిన భూములను లీజుకి యివ్వడానికి నిర్ణయించింది. దీనికి తగిన చర్యలు తీసుకుంటున్నాము.

దీనిలో 60 శాతం ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీలకు, 20 శాతం ప్రోగ్రెసివ్ ఎంటర్ ప్రెన్యూయర్‌లకు, 20 శాతం టెక్నోక్రాట్స్‌కి యివ్వడానికి నిర్ణయించి ఒక స్క్రీనింగ్ కమిటీని వేయడం కూడ జరిగింది. ఈ విషయంలో ఈ నిర్ణయాలు యింకా తుది రూపం దాల్చలేదు. త్వరలోనే యివి లీజుకి యివ్వడం అవుతాయన్న సంగతి గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతోంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు. అక్కడ యాజిటేషను ఏమంటే మీరు వరల్డు బ్యాంకు నుంచి ఎయిడ్ తెప్పిస్తున్నారు. అసిస్టెన్సు అవుతోంది. ఈ డబ్బులన్నీ పెద్దవాళ్ళకే యిస్తున్నారనే అపవాదు ఉంది. ఎందుకంటే ఎవరికైతే అస్సైన్‌మెంట్ ల్యాండ్స్ వున్నాయో అవన్నీ కాన్సిల్ చేయించి 50 ఎకరాలు, 100 ఎకరాలు వాళ్ళకు అప్పగిస్తున్నారు. దీని వల్ల ప్రొఫెషనల్ ఫిషర్‌మెన్ ఎవరైతే వుంటారో వారు భారీ ఎత్తున నష్టపోతున్నారు. ఇప్పటికే యాజిటేషన్సు స్టార్టు అయినాయి. మీ దృష్టికి వచ్చిందా? అయితే ఏ విధంగా ఈ సమస్యలు పరిష్కారం చేస్తారు? ఎవళ్ళ అధీనంలో ఉన్న భూమిని వారికే యిచ్చి అవసరమైతే వరల్డు బ్యాంకు ఎయిడ్‌ని ఖర్చు పెట్టించి ఈ సమస్యను పరిష్కారం చేస్తారా?

శ్రీ పి. లక్ష్మయ్య:– ఈ రెండు సమస్యలూ క్రోడీకరించి చెబుతున్నారు. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో చేపట్టబడే కార్యక్రమంలో 1393 హెక్టార్ల నీటి విస్తరణ గల చెరువులు ప్రభుత్వం ద్వారా త్రవ్వబడి అందులో 70 శాతం 1960 హాఫ్ హెక్టార్ చెరువులు స్మాల్ ఫార్మర్లకు యివ్వడానికిగాను, మిగతా 30 శాతం 56 కమర్షియల్ ఫార్మర్స్‌కి దాదాపు 7 1/2 హెక్టార్లు నీటి విస్తరణగల చెరువులు మాత్రం యివ్వడానికి నిర్ణయింపబడింది. గౌరవ సభ్యులు అన్నట్లుగా 50 ఎకరాలుగాని, 100 ఎకరాలు గాని అనే సమస్య ప్రపంచబ్యాంకు ఆర్థిక సహాయంతో చేపట్టే కార్యక్రమంలో భాగం లేదు. ఇది యింతకు ముందే సభ దృష్టికి తెచ్చాను.

---

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, I congratulate the Hon'ble Minister. In spite of his moments of trouble, he is in the House today attending to his duties. ఈ సందర్భంగా ఒక మాట చెప్ప డానికి మీ అనుమతి కోరుతున్నాను. మొన్న కూడ గౌరవ మంత్రివర్యులు నరసింహారెడ్డి గారి కుటుంబ సభ్యులు ప్రయాణిస్తుంటే అక్కడ జరిగినది చాలా దురదృష్టకరమైనది. దానిపైన ప్రభుత్వం ఒక స్టేట్‌మెంటు చేయకపోవడం దురదృష్టకరం. తగు చర్యలు తీసు కుంటే ఈనాడు మరో మంత్రి శ్రీ లక్ష్మయ్యగారి యింటి మీద దాడి జరిగేది కాదు. It is a clear case of law and order. యిప్పటికైనా తగు చర్య తీసుకో వలసివుంటుందని, దాని మీద ఒక స్టేట్‌మెంట్ చేస్తారనీ నేను కోరుతున్నాను. పోతే 3 ప్రశ్నలు అడగాలని ఈ సందర్భంగా తమ అనుమతి కోరుతున్నాను. ఒకటి, అస్సైన్‌మెంట్ పట్టాలన్నీ కాన్సిల్ చేసి మీరు ప్రభుత్వ భూములు హాండ్ ఓవర్ చేసుకుంటున్నారు. What are the guidelines decided by the Government to re-acquire the land from the L.D. pattadars? ఇంతవరకు ఎంత భూమి అక్వైర్ చేసినట్లయితే వారికి ఏమి కాంపెన్‌సేషన్ యిస్తున్నారు? ఎల్.డి. పట్టాలు తిరిగి అక్వైర్ చేసారు అక్వైర్ చేసుకుంటే బెటర్‌మెంట్ లాండ్ డెవలప్ చేస్తారా? ఈ ఉద్దేశంలో కేవలం కొందరు

సంపన్న వర్గాల అభివృద్ధి కోసం ప్రపంచబ్యాంకు సహకారం తీసుకుని ఈ ప్రాన్ కల్చర్ డెవలప్ చేసే పద్ధతిలో వాళ్ళకి ఎల్.డి. పట్టాలు యిచ్చినవాళ్ళు కూడ డెవలప్ అయ్యే అవకాశం ఉంది. ఎన్నివేల ఎకరాలు తిరిగి మీరు పొసెషన్ తీసుకున్నారు? వారికి కాంపెన్సేషన్ యిచ్చారా? రెండు - మీరు గైడ్‌లైన్ డిస్కైడ్ చేశారా? మీరు పర్సంటేజీ చెప్పారు. When you have decided the guidelines, what are the guidelines? 20 శాతం సంపన్నవర్గాలకు యివ్వాలని అన్నారు. అవి హౌస్ బేస్ మీద పెడతారా? ఒక మూడవది, గత ప్రభుత్వం ఇంటర్వ్యూ కండక్టు చేసి, మీరు వచ్చేకనో ఎప్పుడో కొద్ది మందికి 40 హెక్టార్ల భూమి ఎస్సైన్ చేశారు. Land assignment orders have been given and you have not cancelled them. ఇంతవరకు వారికి పొసెషన్. యివ్వలేదు. ఇంతవరకు ల్యాండ్ ఎలకేషన్ ఆర్డర్స్ పంపలేదు. దాని మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? పొసెషన్ యివ్వడానికి మీరు ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. లక్ష్మయ్య:- అధ్యక్షా, ఇక్కడ వేసినప్రశ్న చాలా క్లియర్‌గా ఉంది. 9·3
ప్రపంచబ్యాంకు ఆర్థికసహాయంతో చేపట్టబడే కార్యక్రమం క్రింద వారుచెప్పిన కార్యక్రమం రాదు. ప్రశ్నలో ఇది ప్రపంచబ్యాంకు ఆర్థికసహాయంతో చేపట్టే కార్యక్రమం క్రిందకు ఈ ప్రశ్న వర్తించదు.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):- అధ్యక్షా, ఈ ప్రపంచబ్యాంకు నుంచి వచ్చిన నిధులను తూర్పు గోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు ప్రపోజల్ పెట్టామని చెప్పి చెబుతున్నారు. గుంటూరు జిల్లాలో కొన్ని నియోజకవర్గాలలో తీరప్రాంతం ఉంది. దీనికి ఇంతవరకు ఎటువంటి ప్రపోజల్స్ లేవు. రెండవది, నా నియోజకవర్గంలో ఎక్కువగా తీరప్రాంతం ఉన్నది. రొయ్యల పెంపకానికి చాలా అవకాశం ఉన్న ప్రాంతం ఉన్నది. అందుచేత మీద్వారా మంత్రివర్యులకు మనవిచేసేది ఏమిటంటే, నిజాంపట్నం, కొత్త పాలెం, అడవుల దీవి, లంకెవేణి దిబ్బ వంటి ప్రాంతాలలో రొయ్యల పెంపకానికి అవకాశం ఉన్నది కాబట్టి ఆయా గ్రామాలలో ప్రపోజల్స్ పెట్టారా? లేకపోతే మరి పెట్టడానికి ఆలోచన జరుపుతున్నారా? ఎందుకంటే అధ్యక్షా, ఇంకో ప్రశ్న, ఈ తయారీ కేంద్రాలు అయినా దాణా తయారీ కేంద్రాలు ఉన్నాయి. కనీసం వాటినయినా నా నియోజకవర్గంలో పెట్టడానికి మంత్రివర్యులు అవకాశం యిప్పించాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. లక్ష్మయ్య:- అధ్యక్షా, ప్రపంచబ్యాంకు ఆర్థికసహాయం చేయడానికి ఒప్పుకునే ముందు వచ్చిన నిపుణులు నిర్ణయించిన ఏరియాలలో మాత్రమే ఇవి నిర్ణయింపబడ్డాయి. కేవలం గుంటూరు జిల్లాను వదిలివేయాలనే ఉద్దేశ్యం కాదు. నిపుణులు సర్వే పద్ధతిలో నిర్ణయించిన ఏరియాలు కాబట్టి వీటిని మార్చడానికి వీలుండదు. గౌరవసభ్యులు సూచించిన విధంగా దాణా తయారీ కేంద్రాలు గురించి తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీ టి. సీతారాం (ఆమదాలవలస):- దీనికి సంబంధించిన, ఈ కోస్టల్ బెల్ట్‌లోని ఏరియాలలో చాలావరకు పెద్దఎత్తున కొని ఆక్రమణలు జరిగాయని మా నోటీసుకు వచ్చింది. అయితే ప్రస్తుతం మంత్రిగారిమీద ఎక్కువ వత్తిడి తేదలచుకోలేదు. దయచేసి మంత్రిగారు త్వరలోనే ఈ సమాచారాన్ని అందించడానికి ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయమని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ పి. లక్ష్మయ్య:– ఈ ప్రశ్నకు సంబంధించిన సమాధానం చెప్పడం జరిగింది. మీరు లేవనెత్తిన ప్రశ్నకు, దీనికి సంబంధం లేదు. దయచేసి ఇంకో క్వశ్చన్ వేయ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, అదిలాబాద్ జిల్లాకు సంబంధించిన పార్లమెంట్ సభ్యులకు విజయనగరం జిల్లాలో 80 ఎకరాలతో దీనిని ఎలాట్ చేయడం జరిగింది. ఫేము అడిగేది జిల్లాలో వున్న మత్స్యకారుల, వాళ్లలో వున్న ఎడ్యుకేటెడ్ యూత్‌గానీ, అనెంప్లాయీస్‌గానీ మీరు కేటాయింపలేదు. ఎలాగూ వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ తీసుకుంటు న్నారు గాబట్టి వాళ్లిస్తున్న అసిస్టెన్స్‌తో ఫిషర్‌మెన్ కమ్యూనిటీలో ఉన్నవాళ్లకు గ్రేడ్‌లైన్స్ పెట్టి, ఆయాజిల్లాలలో చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారు. వాళ్లకు కేటాయించే పరిస్థితి పూర్వ ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ పి. లక్ష్మయ్య:– ప్రభుత్వ భూముల గురించి ప్రత్యేకంగా ప్రశ్న వేస్తే తప్ప కుండా సభ్యులకు సమాధానం యివ్వబడుతుంది. ఇందులో దాటవేసే ప్రశ్న లేదు.

## స్వర్ణా ఫైనాన్స్ లిమిటెడ్‌చే వంచన

67–

*2318– సర్వశ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం), కె. నాగార్జునరెడ్డి (కంబం) టి. పురుషోత్తమరావు, ఎస్. చంద్రశేఖర్ (పాలేరు), జి. చిన్నారెడ్డి (వనపర్తి), జె. జనార్ధన్‌రెడ్డి (మహబుబాబాద్):– హోం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) స్వర్ణా ఫైనాన్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ వారు (బెంగుళూరులో ప్రధాన కార్యాలయం) ఆంధ్రప్రదేశ్‌లో శాఖలను ప్రారంభించి భారీ డిపాజిట్లను వసూలుచేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) హైదరాబాదు, వైజాగ్ మున్నగుచోట్లగల స్వర్ణా ఫైనాన్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ వారి శాఖలను మూసివేసి పెట్టుబడిదారులను దగాచేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, నేరస్థులపై అభియోగం తెచ్చుటకు, డిపాజిటర్ల డిపాజిట్లను వాపసు చేయించుటకు తీసికొన్న చర్యఏమి?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) క్రిమినలు కేసులను నమోదుచేసి వాటిలో కొన్నింటిపై చార్జిషీటు దాఖలు చేయడమ యింది. అయినప్పటికి, నిందితుడు ఒక రిట్‌పిటిషను దాఖలు చేసినందున బొంబాయి హైకోర్టు ఆరెస్టులతో పాటుగా ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో జారీచేసిన అన్ని ప్రథమ సమాచార నివేదికల విషయంలో తదుపరి అన్ని చర్యలను నిలుపుదలచేసి, ఆ సంస్థపై ఉన్న కేసులు అన్నింటిపై దర్యాప్తు చేయమని సి.బి.ఐ.ని ఆదేశించవడమయింది. బెంగుళూరు, సి బి.ఐ బ్రాంచి ఈ విషయంలో దర్యాప్తు చేస్తున్నది.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇటువంటి ఫైనాన్స్ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి సామాన్య ప్రజల నుండి, వాళ్ళకు వడ్డీ ఎక్కువ వస్తుందనే ఉద్దేశ్యంతో మధ్య పెట్టి కోట్లాది రూపాయలు డిపాజిట్లుగా సేకరించడం జరిగింది. కానీ వాళ్ళు డిపాజిట్ తీసుకున్న తరువాత ఈ బ్రాంచీలు ఎత్తివేయడం జరుగుతోంది. ఈవిధంగా కొన్ని బోగస్ ఫైనాన్స్ కంపెనీలు డబ్బులు కలక్టు చేసి కంపెనీలు ఎత్తివేసేవాళ్ళ మీద ఎటువంటి చర్య తీసుకోక పోవడం వలన, ఈరోజు బోగస్ సంస్థలు. ఫైనాన్స్ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేయకుండా ఉండేందుకు ఫైనాన్స్ కార్పొరేషన్లు పెట్టకుండా, ఎవరైనా పెట్ట దలచుకుంటే గవర్నమెంట్ పర్మిషన్ తీసుకొని పెట్టేవిధంగా ఏర్పాటు చేయాలనీ, బోగస్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాకుండా అరికట్టాలి. ఈ విధంగా జరుగుతున్న కంపెనీల మీద సరైన చర్య తీసుకోకపోవడం వలన, సి.బి.ఐ. ఎంక్వయిరీ వేసినా కుడా, ఈ స్వర్ణ ఫైనాన్స్ కంపెనీ వంటి వాటిమీద రెండు సంవత్సరాలయి ఎంక్వయిరీ జరిగినా ఏమీ ఫలితం లేదు. కుమారీ మెహతాగారికి, దర్యాప్తుచేసిన అధికారులకు మధ్య సంబంధం ఉంది కాబట్టి వారి మీద యాక్షన్ తీసుకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ నష్టపోయిన వారికి, కొందరు కూతుళ్ళ పెళ్ళిళ్ళు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఎక్కువ వడ్డీ వస్తుందనే ఉద్దేశ్యంతో డిపాజిట్ చేయడం జరిగింది. ప్రభుత్వం తరఫునుండి నష్టపోయిన వారికి సహాయంచేయడానికి వీలుంటుందా అని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- కొన్ని ఫైనాన్స్ సంస్థలు, స్వర్ణ ఫైనాన్స్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ మాదిరి చాలా కంపెనీలు, సంస్థలను స్థాపించడం, ప్రజల నుండి డబ్బులు వసూలు చెసుకోవడం జరిగింది. ఈ కంపెనీలు మోసం చేస్తున్నాయి కాబట్టి, గతంలో కూడా చెప్పడం జరిగింది. ఇటువంటి కంపెనీల మీద ప్రభుత్వం కఠినంగా చర్య తీసుకునేదానికి వీలుగా సమగ్రమయిన చట్టం తెస్తామని చెప్పడం జరిగింది. ఇందుకోసం ప్రపోజల్ ప్రభుత్వం ముందు ఉంది. ఎందుకంటే ఫైనాన్స్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలయితే ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ నుండి, చిట్‌ఫండ్ కంపెనీలు రెవిన్యూ డిపార్ట్‌మెంట్ నుండి పర్మిషన్ తీసుకోవలసి ఉంటుంది కాబట్టి వాటి కోఆర్డినేషన్‌తో ఒక సమగ్రమయిన చట్టం తీసుకువచ్చే దానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ ముసాయిదా బిల్లుమీద కన్సరన్ అధికారులతో చర్చలు జరిపి తగువిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## TOLLGATE TAX AT SARADA BRIDGE BETWEEN ANAKAPALLI AND KASIMPET

68-

*7365-Q- Sri D. Chinamallaiah (Indurthi):- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether toll gate tax is being collected at Sarada bridge on the highway between Anakapalli and Kasimpet; if so, the rate at which the said tax is collected on different vehicles and the tax collected from April, 1991 to March, 1992 and the amount therein credited to the Government account; and

(b) whether the Government have received any complaints alleging irregularities in the collections and remittances of the said tax; if so, the action taken against the concerned?

Minister for Roads and Buildings (Sri J.C. Divakar Reddy):- (a) Yes, Sir. The toll tax is being collected at Sarada bridge on the National Highway No. 4 between Anakapalli and Kasimpet from 2-10-1987 and the collection is continuing. The rates at which the toll tax is collected for different vehicles are as follows:-

| | | Each Trip Rs. | Ps. |
|---|---|---|---|
| 1. | Motor cycle, Scooter or any other Two wheeelr mechanically propelled vehicles. | 0 | 50 |
| 2. | Motor Car, Taxi, Jeep, Pickup Van, Station Wagon, Tempo, Autorickshaws, Three Wheeler Scooters or other Autodriven light vehicles without trainers. | 2 | 00 |
| | Motor-Car, Taxi, Jeep, Pickup Van Station Wagon, Tempo, Autorickshaws, Three weeler Scooters or other autodriven light vehicles with trailer. | 3 | 00 |
| 3. | Bus, Aruck and other heavy vehicles including truck trailer combination laden with goods passengers. | 8 | 00 |
| | Bus, truck and other heavy vehicles including truck trailer combination un-laden with goods/passengers. | 4 | 00 |
| 4. | Other mechanically propelled vehicles not mentioned above like mobile cranes, dazers, earth movers, road rollers etc., load ed or unloaded. | 8 | 00 |

The tax collected and remitted from April, 1991 to March, 1992 is Rs. 31,62,991.00.

(b) Yes, Sir. As per the enquiry report submitted by the Chief Engineer (National Highway), there is no truth in the allegations.

9.40 ఉ. శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, మంత్రిగారు వాహనాలపైన ఎలా వసూలు చేస్తున్నారో వివరంగా యిచ్చారు. నేను దీనిపైన మీకు అప్లికేషన్ అందిందా విచారణ కొరకై అంటే, అది అందినటువంటి విచారణ జరిపించడం అది వాస్తవంకాదన్నారు. ఈ రసీదు బుక్కులలో, బోగస్ రసీదు బుక్కుల్లోనుకూడా యాభై లక్షలు వసూలు అయినటు వంటిచోట ముప్పైలక్షలు మాత్రమే ప్రభుత్వ ఖాతాకు లెక్కలు చూపించారు. ఇరవై లక్షలు కాజేసారన్న అప్లికేషన్ అందిన మాట వాస్తవమా? ఈ బోగస్ రసీదు బుక్కులు బయటకు రాకుండా వాటిని వెలికి తీయకుండా మరి వాస్తవం అంటే, వాస్తవం అన్న మాట నమ్మ వలసిన అవసరం ఏర్పడుతుంది. చీఫ్ ఇంజనీర్‌చేత కాకుండా ఒక ప్రత్యేక ఐ.ఏ.యస్.

అదికారిచేత నేనన్నటువంటి బోగస్ బుక్కులు కూడా బుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. అంటే ప్రతీ రోజూ అనేక వాహనాలు దానిప్పైన ప్రయాణం సాగిస్తున్నాయి. వాహనాల లెక్కలు కూడా ఉన్నాయి. కాని అందులో సగం వాహనాలకే ఈ రసీదు చింపి మిగిలినవి బోగస్ రసీదు బుక్కులలో ఎంటర్‌చేసి అది సొంతం కాజేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదా? రాకపోతే ఇప్పుడయినా ప్రత్యేకమయినటువంటి ఐ.ఏ.యస్. అధికారి చేత విచారణ జరిపించి, వాటిని వెలికి తీసి ప్రభుత్వం దగా చేస్తున్న, మోసం చేస్తున్నటువంటి అధికారిని, అధికారులప్పైన కఠిన చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:– అధ్యక్షా, మేము ఎంక్వయిరీ కంప్లెయింట్ ఇచ్చి నటువంటి ఆయన ఆ పరిశోధనకు రాలేదు. మేము ఇచ్చిన రిజిష్టర్ నోటీస్ అడ్రస్ సరిగ్గా లేదని అది మాకు వెనకకు వచ్చింది.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, ఇప్పుడు మాద్వారా పంపిస్తారా?

మిస్టర్ స్పీకర్:– లెట్‌హింనే, రిప్లయి కూడా రాకుండా ఎట్లా?

ముఖ్యమంత్రి (శ్రీ యన్. జనార్ధనరెడ్డి):– మాకు వచ్చిన పిటీషన్ అడ్రస్‌కే మేము కవర్ పంపించాము. ఫలానా రోజున ఎంక్వయిరీన దయచేసి మీరు హాజరుకాండీ అని రాస్తే, ఆ ఎంక్వయిరీ అడ్రస్ సరిగ్గాలేదు, ఇది డెలివరీ కాలేదుఅని మాకు వచ్చింది. అంతేకాకుండా మరీ ముఖ్యంగా ఈ తక్కువ టార్గెట్ కలెక్షన్ అయ్యిందనడానికి కారణం 1990 మేలో జరిగినటువంటి ఫ్లడ్స్‌లో ఆ రోడ్డు బ్రీచ్ అయ్యింది. బ్రీచ్ అయినందువల్ల పూర్వము ఉన్నటువంటి పాత బ్రిడ్జిప్పైన వాహనాలు పోయినందువల్ల ఇది తక్కువ వచ్చింది కాని, మరేమీ కాదని సవినయంగా మా ద్వారా మెంబర్‌కు తెలియజేస్తున్నాము. ఇది మే నుంచి 1992 వరకు ఈ రకంగానే జరిగింది. అక్కడ బైపాస్ రోడ్‌లో పోకుండా వెహికిల్స్. ట్రాఫిక్ మెయిన్‌గా ఉన్నటువంటి అంతాకూడా ఈ అనకాపల్లి టౌన్‌లో ఉన్నటువంటి బ్రిడ్జి ద్వారా అయ్యిందికాబట్టి అక్కడ కొంత కలెక్షన్ తక్కువఅయ్యిందితప్ప. వారు అన్నట్లుగా అది ఏమీ జరగలేదు. ముగ్గురు అధికారులతో ఎంక్వయిరీ చేయించడం జరిగింది కాబట్టి మరి ప్రత్యేకంగా మరొక అధికారితో ఎంక్వయిరీ చేయించడం సరిఅయ్యిందికాదని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– 5025 ఈజ్ పోస్ట్‌పోన్డ్ ఆన్‌ది రిక్వెస్ట్ ఆఫ్‌ది మెంబర్స్.

Sri Ch. Vidyasagara Rao:- Sir, you must convey this to all the Members. On the other day, Mr. Vidyadhara Rao.

మిస్టర్ స్పీకర్:– అది ఏదో చెప్పారుకానీ, ఇపుడు తొవలో పడ్డందుక్కైనా పోస్ట్ పోన్ చేస్తున్నా.

Sri Ch. Vidyasagar Rao:- You must take our opinion also. My submission is that you must know that I am not attributing anything.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, తమరు ఇపుడు క్వశ్చన్ పోస్ట్పోన్ చేసారు. నేను అంగీకరిస్తున్నాను కానీ అదే మాదిరిగా ఇప్పుడయినా ఇంకొకరు అడిగినప్పుడు లేదని చెప్పరాదు.

మిస్టర్ స్పీకర్:– అదే విద్యాసాగర్ అడిగింది.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:– ఈయనదేగాని, జనరల్గాకూడా.

మిస్టర్ స్పీకర్:– సామాన్యంగా కూడా.

శ్రీ చంద్రబాబునాయుడు:– ఒకే సప్లిమెంటరీ.

మిస్టర్ స్పీకర్:– నాట్ నెససరీ.

## ఔట్ ఆఫ్ టర్న్ ప్రాతిపదికపై ప్రభుత్వ క్వార్టర్ల కేటాయింపు

70–

*1673– సర్వశ్రీ టి. పురుషోత్తమరావు, బి. బాల్‌రెడ్డి, ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్), వి. జయపాల్ (పర్కాల్), సిహెచ్. విద్యాసాగరరావు, టి. రాజేశ్వరరావు, టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గత ఐదు సంవత్సరాలలో ఎంతమంది ఉద్యోగులకు (ఓ.సి., బి.సి., ఎస్.సి., ఎస్.టి. వారిగా) ప్రభుత్వ క్వార్టర్లను 'ఔట్ ఆఫ్ టర్న్ ప్రాతిపదిక' పై కేటాయించారు;

(ఆ) ఎంత మంది ఉద్యోగులకు సీనియారిటీ ప్రకారం ప్రభుత్వ క్వార్టర్లను కేటాయించారు;

(ఇ) సెమీ గవర్నమెంటు మరియు స్వయం పాలిత సంస్థల ఉద్యోగులు అనేక మందికి తాత్కాలికంగా ప్రభుత్వ క్వార్టర్లను కేటాయించిన విషయం, వారు సంవత్సరాల తరబడి కొనసాగుతున్న విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, అందుకు సంబంధించిన, వివరాలెవ్వి, వారిని వెంటనే తొలగించుటక్కై తీసుకున్న చర్య ఏమి?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:– (అ) గత ఐదు సంవత్సరాల కాలంలో అవుట్ ఆఫ్ టర్న్ ప్రాతిపదిక మీద అన్ని కాటగిరీలకు చెందిన 214 మంది ఉద్యోగులకు ప్రభుత్వ వసతి గృహాలను కేటాయించడం జరిగింది. అవుట్ ఆఫ్ టర్న్ కేటాయింపులకు కేటగిరి వారిగా వివరాలను నిర్వహించడం లేదు.

(ఆ) ఇప్పటివరకు 8,742 మంది ఉద్యోగులకు ప్రభుత్వ వసతి గృహాలను కేటాయించడం జరిగింది.

(ఇ) ఈ క్రింద వివరించిన సెమీ గవర్నమెంటు, స్వయంపాలిత సంస్థలకు చెందిన అయిదుగురు ఉద్యోగులకు ప్రభుత్వ వసతి గృహాలను కేటాయించడం జరిగింది. వారు ఆ గృహాలలో ఉంటున్నారు.

| | | |
|---|---|---|
| 1. | శ్రీ సిహెచ్. కోటేశ్వరరావు,<br>అసిస్టెంటు రిజిస్ట్రారు,<br>ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం. | 21-8-1985 |
| 2. | శ్రీ జి. శేషగిరి రావు,<br>సూపరింటెండెంటు,<br>ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం. | 22-11-1985 |
| 3. | శ్రీ పి.ఎస్.ఎన్. రాజు,<br>సూపరింటెండెంటు,<br>ఎం.ఆర్. కళాశాల,<br>విజయనగరం. | 21-1-1987 |
| 4. | శ్రీ కె. వెంకటేశ్వర్లు,<br>జూనియరు అసిస్టెంటు-కం-టైపిస్టు,<br>సాంకేతిక విద్యా మండలి కార్యాలయం. | 20-5-1992 |
| 5. | శ్రీ వి. రంగయ్య,<br>సీనియరు అసిస్టెంటు,<br>ఇంటర్మీడియట్ విద్యామండలి,<br>హైదరాబాదు. | 1-8-1992 |

(ఈ) శ్రీ సిహెచ్. కోటేశ్వరరావును ఖాళీ చేయించేందుకు చర్య తీసుకోవడం జరుగుతున్నది. శ్రీ జి. శేషగిరిరావు కోర్టు ఉత్తరువులపై కొనసాగుతున్నారు. శ్రీ పి.ఎస్.ఎన్. రాజు, ప్రభుత్వవిప్ వద్ద పి.ఏ.గా పని చేస్తున్నారు. శ్రీ కె. వెంకటేశ్వర్లు సాంకేతిక విద్యాశాఖ మంత్రిగారి పేషీలో పనిచేస్తున్నారు. శ్రీ వి. రంగయ్య మత్స్యశాఖ మంత్రి గారి వద్ద పి.ఏగా పనిచేస్తున్నారు.

శ్రీ టి. పురుషోత్తమరావు:– (1) అధ్యక్షా, మొత్తం ఉద్యోగులు ఎంతమంది ఇళ్లు కావాలని దరఖాస్తులు పెట్టుకున్నారు? ఎంత మందికి యింకా ఇవ్వాలి? వాళ్లకు ఇవ్వడానికి యింకా ఏదయినా ప్రత్యేకమయిన వసతి కల్పిస్తారా? (2) దానితో సంబంధమయినటువంటి ప్రత్యక్షంగా కాకపోయినా, ప్రభుత్వ ఉద్యోగాలకు మరి ఉద్యోగాల్లో వచ్చిన ప్రతి ఒక్కరికి హయ్యర్ పర్చేజ్ మీదగాని ఇతరత్రాకారణం మీదగాని ఓన్ యువర్ హవుజ్ అనే ఒక పథకం మీద ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇప్పించే పథకం ఏదయినా చేస్తారా?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, 7,500 మంది ఇప్పటి కేటగిరీలో వెయిటింగ్‌లిస్ట్‌లో ఉన్నారు. మీరు చెప్పిన విధంగా ఎంప్లాయిస్‌కి వేరుగా ఇళ్లు కట్టుకునే స్కీముతో వనస్థలీపురంలో గతంలో చేయడం జరిగింది. మరి ఇప్పుడుకూడా కొంత

కేటాయించి వారికి హౌజింగ్‌బోర్డ్ ద్వారాగాని, ఇతరత్రా ద్వారాగాని ఏజన్సీద్వారాగానీ ఇళ్ళు కట్టించే ఏర్పాట్లు, వాళ్ళకు సొంత ఇళ్ళు ఉండడానికి చర్యలు తీసుకుంటున్నాము.

## స్వల్పవ్యవధి ప్రశ్న.

### HARASSMENT OF FISH REARING FARMERS

70-A

7457-Q- Sri Ch. Vidyasagar Rao:- Will the Minister for Fisheries be pleased to state:

(a) whether it is a fact that farmers rearing fishes in private tanks (Chapalacheruvulu) in Krishna, Godavari and other Districts are being harassed by various agencies as they are not coming under Agriculture Sector; and

(b) if so, what are the steps taken by the Government to bring them on par with farmers?

శ్రీ పి. లక్ష్మయ్య:- (ఎ) ప్రయివేటు చెఱువులలో చేపలను పెంచే రైతుల నుండి మాకు ఫిర్యాదులు ఏమీ అందలేదు.

(బి) 'బి' కు సమాధానం ఉత్పన్నం కాదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, కృష్ణా, గోదావరీ జిల్లాలో కూడా ఈ ప్రయివేటు టాంకులలో ఈ చేపల చెఱువులకు మెయిన్‌టేన్ చేసేటటువంటి రైతులు నానా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. మరి హారిస్ ఈ అగ్రికల్చరల్ వ్యవసాయదారులుగా వ్యవసాయం క్రింద ఈ చేపల చెఱువులను పెంచడం అన్నటువంటి ఈ అంశాన్ని వ్యవసాయ దారులకు కల్పించేటటువంటి రాయితీలు కల్పించినట్లయితే వాళ్ళయొక్క ఈ వృత్తిని సమర్థవంతంగా చేసుకునే అవకాశం ఉంటుంది. వాళ్ళమీద మీ ప్రభుత్వం ఎన్నో ఆంక్షలు విధించడంవల్ల నానా ఇబ్బందులకు గురిఅవుతున్నారని ప్రశ్న వేయడం జరిగింది. కానీ జవాబులో ఏం చెప్పారని అంటే, ఈ చేపల చెఱువులుపెంచే ఈ రైతుల నుండి మాకు ఎలాంటి కంప్లయింట్ రాలేదని మీరు చెప్పారు. ఇది సమగ్రంగా లేదు. వారు నీళ్ళలో మునిగిపోతుంటే సర్వనాశనము అయిపోతుంది, ప్రతిసారీ నేను నాశనము అయిపోతున్నానని ప్రతీసారీ ప్రభుత్వానికి చెప్పాల్సిన అవసరం లేదు. మీరు ఈ అగ్రికల్చర్ సెక్టార్ క్రిందకు ఈ చేపల చెఱువులు పెంచడం తీసుకురాకపోవడంవల్ల వాళ్ళకు ఎలక్ట్రిసిటీ రావడం లేదు. దానిలో వాళ్ళకు బెనిఫిట్ రావడం లేదు, నీరు సరిగ్గా లభ్యం కావడం లేదు. ఈ చేపల చెఱువులు పెంచే రైతుల వల్ల మన ఆంధ్ర రాష్ట్రానికి ఫారెన్ ఎక్స్ఛేంజ్ కూడా వస్తున్నది. ఇవన్నీ లాభాలు మన ప్రభుత్వానికి వస్తున్నా మీరు వ్యవసాయదారులకు ఏ రాయితీలు కల్పిస్తున్నారో అదే విధంగా చేపల చెఱువులు వేసే రైతులకు ఈ రాయితీలు కల్పిస్తారా?

శ్రీ పి. లక్ష్మయ్య:- అధ్యక్షా, గౌరవ విద్యాసాగరరావు చెప్పినట్లుగా పత్రికలలో అక్కడక్కడ చూసాము, కానీ అఫీషియల్‌గా మాకు ఏ రిప్రజెంటేషన్ రాలేదు. కాని ప్రభుత్వంవారు సూచించినట్లుగా మరి ఈ చేపల చెఱువుల రైతులను సమన్వయపరచి వారితో మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించడానికి తప్పనిసరిగా ప్రయత్నం చేస్తామని

అన్నమాట ఈ సందర్భంగా చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- ఈ కృష్ణా గోదావరి జిల్లాలలో ఉన్నటువంటి రైతులు 9 చేపలను బెంగాలు ఇతర ప్రాంతాలకు రైళ్ళలోనూ లారీలలో పంపడం వల్ల ఆలస్యం జరుగు ఉతున్నది. అందుచేత చేపలు చనిపోతున్నాయి. అందువల్ల ఒక చార్టెర్ ప్లేను తీసుకొందామని ఆలోచన చేయడంతో అధ్యక్షా ఇన్‌కం టాక్స్ వారు వాళ్ల ఇండ్లమీదపడి ఇండ్లను సోమకు పోయినారు. ఒక ప్రపోజల్ వచ్చింది. ఒకవేళ అగ్రికల్చర్ సెక్టర్‌లో ఉంటే ఈ బాధ వాళ్లకు ఉండేది కాదు. కాబట్టి నేను మంత్రిగారితో మనవి చేస్తున్నాను - వెంటనే ఈ శాసనసభా సమావేశాలు ముగిసేలోపు రైతులందరూ కృష్ణా ఉభయ గోదావరి జిల్లాలరైతులందరిని సమావేశ పరుస్తారా? వారిని అగ్రికల్చర్ సెక్టార్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. లక్ష్మీనారాయణ:- తప్పనిసరిగా ఈ శాసనసభా సమావేశాలు ముగిసేలోగా చేపల చెరువులు ఉపయోగించిన రైతులందరిని పిలిచి వారి సాధకబాధకాలు మాట్లాడతాను. ఈ సందర్భంగా మనవి చేస్తేగా మాకు ఏ ఫిర్యాదులు రాలేదు. అవి మాత్రము నిజము కాబట్టి, ఎవరుఐతే మీరు చెప్పినట్లుగాక ఏర్‌క్రాఫ్ట్ కొని చేపల ట్రాన్స్‌పోర్టు చేయుడానికి మరి సంకల్పించే రైతులు మరీ మెరపెట్టుకోరని చెప్పడం సరిగా లేదు. ఇప్పటికి కూడా ప్రభుత్వం తప్పనిసరిగా, ఈ సమస్య మీద అందరితో చర్చించి తగిన పరిష్కారం చేస్తామని చెపుతున్నాను అధ్యక్షా.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, నా పశ్చిమగోదావరి జిల్లా కృష్ణా జిల్లాలలో ఈ చేపల రైతులు - చిన్న సన్నకారు రైతులు కూడా ఉండడం కూడా జరిగింది. ఈ ఇన్‌కం టాక్స్ వారు ఈ చిన్నకారు సన్నకారు రైతులు కూడా అంటే రెండు ఎకరాలు మూడు ఎకరాలు, నాల్గు ఐదు ఎకరాలు ఉన్న రైతులకు కూడా చాలా ఇబ్బందులు కూడ పెట్టడం జరుగుతోంది. దాని కారణమేమంటే రెండు మూడు ఎకరాల రైతులు చేపలు అమ్ముకుంటే రెండు మూడు టన్నులు కలెక్టివుగా అమ్ముకొంటే అక్కడ నుండి ఒక డ్రాఫ్టు వస్తుంది ఎందుకు వచ్చింది అనికూడా హెరాస్ చేయడం జరిగింది. అధ్యక్షా మేము కలెక్టర్‌గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అధ్యక్షా ఐతే కలెక్టర్‌కూడ పరీక్ష చేస్తున్నామని చెప్పారు, రక్షణమే మంత్రిగారు ఒక సమావేశం ఏర్పాటు చేసి చిన్నకారు సన్నకారు రైతులను హెరాస్‌మేటు చేయకుండా ఇబ్బందులు చేయకుండా ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. లక్ష్మీనారాయణ:-నేను ఇంతకు ముందే చెప్పాను అధ్యక్షా ఈ సమావేశము ముగిసేలోగా ఆ రైతులందరిని పిలిచి మాట్లాడతాను.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్షస్థానములో ఉన్నారు.)

శ్రీ డి. శివరామరాజు:- ; ఇప్పుడు కృష్ణా జిల్లాలో మీటింగ్ పెట్టి సాల్వ్ చేయండి The Minister said that no complaints have been received from the farmers. ఇది పచ్చి దారుణం, ఇది clear breach of privilege. ఎందుకంటే గౌరవ మంత్రిగారు శ్రీ రోశయ్యగారు వారి పేషీలో నేను ఒక పని కోసం వెళ్లినప్పుడు నెల్లూరు జిల్లా నుండి ఈ ఫిషి కల్చర్ రైతులు వారికి ఒక రిప్రెజెంటేషన్ ఇచ్చారు. నా ఎదురుగుండా అది అగ్రికల్చర్ కమర్షియల్‌గా ట్రీట్ చేస్తే కరెంటుకి విపరీతముగా డబ్బు కట్టవలసి వస్తుంది. మరి ఇది చాలా అన్యాయం అంటే గౌరవ మంత్రి

రోశయ్యగారు వారికి హామీకూడా ఇచ్చారు. తప్పకుండా సంబంధించిన వారితో మాట్లాడి న్యాయం చేస్తామని చెప్పారు. ఈ మంత్రిగారి రిప్లయిలో రైతులనుంచి కంప్లెయింటు రాలేదు అంటున్నారు ఇది చాలా దారుణం, అన్యాయం.

శ్రీ పి. లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి ఈ శాఖకు మాత్రం ఎటువంటి రిప్రెజెంటేషన్ రాలేదని నేను క్లియర్‌గా చెబుతున్నాను. కాని తప్పదోవ పట్టించ డానికి చెప్పిన ఆన్సర్ కాదు.

శ్రీ డి. శివరామరాజు:- సార్, ఇప్పుడు పెరాగ్రస్‌మెంటు లేకపోతే దీనిని కమర్షియల్‌గా తీసివేసి అగ్రికల్చర్‌గా ట్రీట్ చేయవలసినదిగా కోరాము. దీనిపై మీరు తీసుకొన్న యాక్షన్ ఏమిటి?

శ్రీ పి. లక్ష్మీనారాయణ:- ఈ సమస్య ఆలోచనలో ఉంది అధ్యక్షా.

శ్రీ యం. మాధవరెడ్డి:- అధ్యక్షా, కరెంటు స్లాటు విధానం ముఖ్యంగా ఏది ఐతే వ్యవసాయ దారులకు రాయితీలు ఇవ్వాలి. చేపల చెరువుల వాటర్‌కి ఎక్కువగా కరెంటు అవసరం ఉంటుంది. వీటికి మోటరు ద్వారా నీరు అందివ్వాల్సి ఉంటుంది దీనికి రూ. 5 నుంచి 6 వేల బిల్లు కట్టవలసి వస్తుంది. గత సంవత్సరం నెల్లూరు జిల్లాలో ముఖ్యమంత్రి ఎనౌన్సుచేశారు, రాయితీలు కల్పిస్తున్నామని, కాని మాయ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వ మని కాని ముఖ్యమంత్రిగారి మాటలు మాటలుగానే మిగిలిపోయాయి. ఇంకా ఎందుకు ఇంప్లిమెంటు చేయడంలేదు.

శ్రీ పి. లక్ష్మీనారాయణ:- ఈ ఎలక్ట్రిసిటీ విషయంల పరిశీలనలో ఉంది. అధ్యక్షా ఇంతకు ముందు క్యాటగిరీ 2 నుండి క్యాటగిరీ 3కి చేయడం జరిగింది. దానితో రూ. 1.30 నుండి 90 పైసలకు తగ్గించాము. ఈ విషయం ఇంకా పరిశీలనలో ఉందని చెపుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇప్పుడు పొలములో వ్యాపార పంటలకు రైతులకు రాయితీలు ఇచ్చి వారిని ఆదుకోవాల్సి ఉంది. అదేవిధంగా రైతులను పిలిచి చెప్పాలి, ఇప్పుడు ఇది మన ప్రస్తుత శాసనసభలో స్పందించి ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు ఇవ్వాలి ఇది దృష్టిలో పెట్టుకొని Why, don't you consider fish culture as a part and parcel of agricultural produce and give them the concessions that are being given to the farming community. లేకపోతే ఏమౌతుంది అంటే ఈ విధంగా మీరు విద్యుచ్ఛక్తి టాక్స్ ఇంప్లిమెంటు చేసేవాళ్ళు సభలో రామచంద్రరాజు కేవలం డ్రాఫ్టు వచ్చింది అధికారికంగా తీసుకొని పేమెంటు ఏవిధంగా తీసుకొని ఎంత వచ్చింది ఇన్‌కంటాక్స్ వాళ్ళు రెయిడ్ చేసి నానా హింసలు పెడుతున్నారు. ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చింది. వారు హామీ ఇచ్చారు. ఈ పౌల్ట్రీ వాళ్ళకి టాక్స్ రాయితీ ఇచ్చారు. అదే విధంగా ఫిష్ కల్చర్ వల్ల దుబాయికి ఎక్స్‌పోర్టు చేయడం వల్ల మీకు డాలర్స్ రూపములో డబ్బు వస్తుంది. మీరు ఫారెన్ ఎక్స్‌పోర్టు ఇండస్ట్రీస్‌కి ఎన్నో రాయితీలు ఇచ్చారు. దీనిని కూడా వ్యవసాయముగా ట్రీట్ చేసి దయచేసి వెంటనే అగ్రికల్చర్ ప్రొడ్యూస్ క్రింద తీసుకు రావడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుందా? మీరు సమాధానం చెప్పాలి.

(1) ఎరువులపై ప్రభుత్వ విధానము గురించి.

శ్రీ పి. లక్ష్మీనారాయణ:– ఆలోచించుదాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– ఆలోచించుదాము, ఆలోచించుదాము అని సంవత్సరాలు గడుపుతున్నారు.

శ్రీ పి. లక్ష్మీనారాయణ:– అధ్యక్షా, ఆలోచన అని అడుగుతున్నారు ఆలోచించకుండా చేసే పని ఏమీ సక్రమముగా జరుగదు. తప్పనిసరిగా ఈ గౌరవ సభలో అందరి అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సరైన సమయంలో సరిగా ఆలోచన చేస్తుందని మనవి చేస్తున్నాను.

## వివరణ నిమిత్తం కోరిన అంశములు
## (1) ఎరువులపై ప్రభుత్వ విధానము గురించి

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, ఈ రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం ఈ దేశం వ్యవసాయక దేశం కాబట్టి వ్యవసాయక రాష్ట్రంలో వ్యవసాయక దేశంలో రైతులు వ్యతిరేక విధానాలు కేంద్రం వదులుకొని రాష్ట్రం వరకు వ్యాపించిన ఈ తరుణములో ఈ రైతాంగాన్ని ఆదుకొనే నాథుడెవరు? ఈ దేశంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం ఈ దేశంలో మొదటి నుంచి రైతాంగాన్ని ఆదుకొంటారా? అన్నము పెట్టి నోటికి సున్నము కొడతారా అనే అభిప్రాయము ఈ రాష్ట్రంలో ఉండే ప్రజానీకంపైపడుతుంది. అధ్యక్షా నిన్నకాక మొన్న పెంచిన ఎరువుల ధరలు ఎంతో రాజకీయం ఉంది. మీద్వారా సభాదృష్టికి తెస్తున్నాను. అధ్యక్షా గత ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వం రాజకీయంగానే 40 శాతం ఎరువుల ధర పెంచింది. రిప్రెజెంటేషన్ ఇచ్చిన మూలంగా వాటిని 30 పర్సంట్ తగ్గించారు.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు)

సన్నకారు చిన్నకారు రైతులకు వర్తించదు దీనివల్ల. మేము వాపస్ యిస్తున్నామని 10.00 చెప్పారు. అది యింతవరకు జరగలేదు అని నేను మనవిచేస్తున్నాను. మరి నిన్న అస్త్రం ఉ. పట్టినట్టు కేంద్రప్రభుత్వం అక్కడ ఉండేటటువంటి ఉత్తర భారతదేశంలో రాజకీయం ద్వారా మళ్ళీ రైతులకు మరీ దెబ్బ పడిందని నేను మనవిచేస్తున్నాను. ఏమిటంటే అప్పుడు 30 శాతం పెంచారు అమ్మోనియం సల్ఫేటు, యూరియా అన్నిటి మీద పెంచారు. నిన్న వీటిని కంట్రోలు చేసే అమోనియా సల్ఫేటు యూరియా మీద తగ్గించారు. కాంప్లెక్సు ఫెర్టిలైజర్సు మీద పెంచడం అంటే మీరు అర్థంచేసుకోవాలి. గాంధిటిక్ బెల్టు మొత్తం ట్రేడ్ నైట్రోజన్ ఫెర్టిలైజర్సు వాడుతారు కాబట్టి కేంద్రప్రభుత్వంలో జె.పి.సి.లో ఉండే మెంబర్సు మొత్తం ఉత్తర భారతదేశానికి సంబంధించిన వారే. కాంప్లెక్సు ఫెర్టిలైజర్సు డి కంట్రోలు చేసి మరి మీరు చేసిన పరిస్థితి ఉందనిచెప్పి నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, ఈ ఎరువుల గురించి మేము 304 యిచ్చినాము ఎడ్జర్నుమెంటు మోషన్ యిచ్చినాము. మీరు ఎరువుల గురించి మెంటనే సబ్జెక్టు తీసుకొందాము అంటే రేపు 304 ఎడ్మిట్ చేయండి. కాని దీని మీద ఎక్కువ సమయం తీసుకొంటే జీరో అవర్ మెన్షన్.

Chairman:- I have no objection to take entire day.

Sri Ch. Vidyasagar Rao:- Sir, let me say Sir, రైతులకు 4 వేల కోట్ల రూపాయలు కోసం ప్రభుత్వం చేసిన కాని నేను మాట్లాడలేదు. గౌరవనీయులైన శ్రీ నాగేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ నర్సిరెడ్డి, శ్రీ ఒంకార్, మజలీస్, ఇండిపెండెంట్లు, వాళ్ల అందరికి చెప్పుకొనే హక్కు ఉన్నది. ఆ హక్కును రక్షింపచేయాలి నాకు -

ఛైర్మన్:- నేను తప్పకుండా పరిశీలనకు తీసుకొంటాను దీని గురించి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మేము గవర్నమెంటు రిజల్యూషన్ మాకు అధికారం ఉన్నదని ఎవరు అండీ కామెంటు చేయడానికి.

---

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, కాంప్లెక్సు ఫెర్టిలైజర్సు పొటాషియం ఫెర్టిలైజర్సు డి కంట్రోలు చేసి వంద రూపాయల బస్తా యివాళ్ల రెండు వందల రూపాయలకు దొరుకుతుంది అని మీదృష్టికితెస్తున్నాను. సింగల్ సూపర్ ఫాస్ఫేటు గత సంవత్సరం 50 రూపాయలు ఉంది. యిప్పుడు వంద, రెండు వందల రూపాయలు ఉన్నది ఈ విధంగా ఉన్న కాంప్లెక్సు ఫెర్టిలైజర్సు నల్ల బజారుకు వెళ్లిపోయినాయి. దీని మీద అదుపు ఆజ్ఞ లేని పరిస్థితి వచ్చింది. ప్రతిపక్ష నాయకుడు విధానసభ నాయకున్ని ఒక రెజల్యూషన్ చేద్దామని కేంద్రప్రభుత్వాన్ని అర్థిద్దామని యదార్థసితిలో ఎరువుల ధరలు ఉండేటట్లు చేద్దామని చెబితే యింతవరకు ప్రభుత్వ పక్షానికి ఎమ్మైనా నిమ్మకు నీరు ఎత్తినట్లు పాలక పక్షంవాళ్లు ఉన్నారు. మేము అడిగిన తీర్మానం ప్రవేశపెట్టడానికి యింతవరకు ఏ చర్యలు తీసుకొన్నారు అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మన రాష్ట్ర ఉత్పత్తి తమకు తెలుసు 1989-90లో

(అంతరాయం)

ఛైర్మన్:- అందరూ మాట్లాడితే రికార్డులోకి పోవు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, జీరో అవర్‌లో యిష్యూర్చైజ్ చేస్తే గవర్నమెంటు రియాక్టు అవ్వాలి. యిప్పటికి రైతులు గురించి వాళ్లు మాట్లాడకుండా కూర్చొన్నారు. మీకు అధికారం ఉన్నది. మీరు ఇంకో పార్టీని పిలుస్తున్నారు. యిది ఏమి పద్ధతి అండీ. సభా మర్యాద కాదు.

---

ఛైర్మన్:- ఈ ఎరువుల మీద యింతకు ముందే మాట్లాడారు చాలా సంతోషం. బడ్జెట్టులో మీరు ఇనీషియేటు చేశారు. శ్రీ విద్యాధరరావుగారు సుమారు రెండు గంటలసేపు మాట్లాడారు చాలా సంతోషం. మీరు జీరో అవర్‌లో గవర్నమెంటు రిప్లయి యివ్వదని మీకు తెలుసు. "మీరు అంతా మాట్లాడటం భావ్యంకాదు. మీరు వెంటనే జీరో అవర్‌లో రిప్లయి ఎక్స్‌పెక్టు చేయవచ్చా. జీరో అవరలో అవకాశం యిచ్చాను. శ్రీ రఘుమారెడ్డిగారు అంతా చెబుతున్నారు. రిప్లయిరావాలంటే. It is not possible immediately.

(1) ఎరువులపై ప్రభుత్వ విధానము గురించి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మీదృష్టికి తెస్తున్నాను. 1989-90లో మన రాష్ట్రంలో ఉత్పత్తి 127 లక్షల టన్నులు ఉంటే, అది 1990-91లో 119 లక్షల టన్నులని బడ్జెటు ఉపన్యాసంలో మంత్రిగారు చెప్పారు. ప్రస్తుతం 110 లక్షల టన్నులు మాత్రమే ఎరువుల వాడకం తగ్గుతుంది. అదే విధంగా నేషనల్ లెవల్లో చూస్తే, 190 మిలియన్ల టన్నులని అంచానా ఉంటే 170 మిలియన్ల టన్నులు వస్తుందని రైతులకు అనుమానంగా ఉంది. ఎరువుల ధరలు పెరగడం వల్ల ఏదో కంటి తుడుపుగా మేము రెమ్యునిరేషన్ ప్రయిస్ 10 శాతము పెంచుతున్నామని యిప్పుడు 300 శాతం సింగిల్ సూపర్‌ఫాస్పేటు మీద కాంపెక్సు ఎరువుల ధరల పెంచి యిప్పుడు ప్రభుత్వాలు నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉంటే ఈ అరణ్యరోధన ఎవరికి చెప్పుకోవాలి. గోదాములలో స్టాకులేదు. యిప్పుడు లేక లేక నిన్న మొన్న వర్షాలు పడ్డాయి మాస్ ప్లాన్‌టేషన్ జరుగుతుంది. నర్సరీలు ఉన్నాయి ఎక్కడ ఫర్టిలైజర్సు లేనటువంటి పరిస్థితి ఉంది అని రైతులు గగ్గోలు పెడుతూ ఉంటే ప్రభుత్వంలో వ్యాపారస్తులు కోట్లాది రూపాయలు చేతులు మరుతూ ఉంటే ఈ ప్రభుత్వం ఎందుకు స్పదించదు ఎమర్జెన్సీయివే అన్ని యాక్షన్ తీసుకొని మొత్తం ఫర్టిలైజర్సు ఎంత ఉంది అంతా బయటకు తీయవలసిన పరిస్థితి ఉంది. ఈ శాసనసభను రిక్వెస్టు చేస్తున్నాను మీద్వారా ప్రజా నాయకులు ఈ సభా నాయకుడు ఒక తీర్మానం ప్రవేశపెట్టమని అడిగాను మరి యింతవరకు సభానాయకుడు ఈరోజు కూడా లేదు. మంత్రివర్యులు ఎవరైనా దీని గురించి ప్రభుత్వం ఏమి చర్యలు అంటే ఏమీ చేయబోతుంది? ఏవిధంగా ఈ ఎరువుల బ్లాక్ మార్కెట్టును అరికడుతుంది? ఇంకోకటి, కలెక్టరు దగ్గరకు పోతే బ్లాక్ మార్కెటింగ్ ఆపమని ఆర్డర్సు ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్ చేయమని ఆర్డర్సు లేవు అన్నారు. కొత్త ధరకా, పాత ధరకా అమ్మాలా, ఏమీ చేయాలి? అని కలెక్టరు ప్రభుత్వం వైపు చూస్తున్నారు. వెనుకటికి నిజాం కాలంలో గుర్రి వెనుకకు చూసుకొంటూపోయేవారు. ఎందుకంటే నేను మొత్తం పోతానా ఎప్పుడు ట్రాన్స్‌ఫర్ ఆర్డరు వస్తుందో మరి ఏమో అంత దూరం చేరతానో చేరనో అనేటటువంటి పరిస్థితి అప్పుడు ఉండేది. ఈ ప్రభుత్వం యివ్వాల కలెక్టరుకు ఖచ్చితమైన ఆర్డర్సులేక ఖచ్చితమైన డైరెక్షన్ లేక రైతులను యిబ్బంది పెడుతున్నారు. ఈ రైతుల గోషు ప్రభుత్వానికి తగులుతుంది అని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు వచ్చి దీని మీద ఏదైనా ఒకటి ప్రకటించాలి. ఈ శాసనసభ ద్వారా తీర్మానాన్ని ప్రవేశ పెట్టవలసిందిగా మీ ద్వారా నేను కోరుతున్నాను. అయ్యా తీర్మానం చేయండి ఇది రైతుల సమస్య.

భారీపతిశ్రమల శాఖామంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):- అధ్యక్షా, నేను చెప్పదలచుకొన్నాను. నేను చెవులు విప్పి విన్నాను నాకు ఏమీ అర్థం కాలేదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఎరువుల ధరలు అన్ని పెరిగినాయి. కాంప్లెక్సు ఎరువులధరలు అన్నిపెరిగినాయి. పాస్ఫేటు, పోటాషియం ఎరువులధరలు పెరిగినాయని అవి 100 శాతం పెరిగినందువల్ల బ్లాక్ మార్కెటింగ్‌కు ఎరువులు పోతున్నాయి. ప్రభుత్వ గొడౌన్లలో 10·1
ఎరువులు లేవు. రైతులు ఎరువులు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడు ప్లాన్‌టేషను ఉ·
పిరియడు. ముఖ్యంగా నైట్రోజన్ ఫర్టిలైజర్సు యూరియా కాని అమోనియం సల్ఫేటు కాని వీటన్నింటినీ కంట్రోలు చేసారు. ఉత్తరు భారతదేశంలో స్టేట్ నైట్రోజన్ ఫర్టిలైజర్సు వాడతారు కనుక వాటి ధరలు తగ్గించారు. జె.పి.సి. నిర్ణయం చేసిన ప్రకారం చేసామని

అంటున్నారు. జె.పి.సి లో ఉత్తర భారతదేశంవారు ఉండి దక్షిణ భారతదేశంలోని రైతులకు నష్టం జరిగే విధంగా చేసారు. మన దగ్గర కాంప్లెక్సు ఫెర్టిలైజర్సు వాడతారు. పొటాషియం ఫెర్టిలైజర్సు వాడతారు కనుక వీటిమీద ధరలు పెంచారు. దానివల్ల రైతులకు అన్యాయం జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఓల్డు రేట్సుకే అన్నీ అమ్మాలని ఇదివరకు చెప్పాము. కాని కొత్త రేట్లుతో అమ్ముతున్నారు. పాత రేట్లుకు ఏమీ అమ్మడం లేదు. ప్రభుత్వం బ్లాక్‌మార్కెటీర్సును ప్రోత్సహిస్తున్నది. ఈ ప్రభుత్వం అవినీతి కుంభకోణంతో నిండిపోయిందని సర్వత్రా అంటున్నారు. ఇప్పుడు ఎరువులు అమ్మవద్దని అన్నారు. ఇప్పుడు రైతుల గతి ఏమిటి? ఎవరు డైరెక్షను ఇస్తున్నారు? రైతులకు ఎరువులు ఎట్లాగ దొరుకుతాయి? రైతులకు ఎరువులు ఇప్పించే పథకం ఏమిటి, ఏవిధంగా ఇప్పిస్తారు అనే విషయం చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు(ఖమ్మం):— అధ్యక్షా, మొన్న మీద్వారా ఈ విషయం గురించి చీఫ్ మినిష్టరుగారిని అడిగాము. చీఫ్ మినిష్టరుగారిని ఒక తీర్మానం ప్రవేశ పెట్టమని అన్నాము. ఇప్పుడూ అడిగాము. ఇప్పుడు ఎరువులు మార్కెట్లో అమ్మడం ఆపివేసారు. వచ్చిన నూతన పరిస్థితి దృష్ట్యా ఏమైనా ఒక స్టేట్‌మెంటు ఇప్పించండి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— అధ్యక్షా, నేను మొన్న సభ ప్రారంభం అయ్యే రోజున ఎడ్జర్నమెంటు మోషను ఇచ్చి ఉన్నాను ఈ సందర్భంలో. తరువాత చర్చకు అవకాశం ఇస్తామని అప్పుడు అధ్యక్ష స్థానంలో ఉన్నవారు చెప్పారు. ఎరువుల సమస్య చాలా తీవ్రంగా ఉంది. ఇప్పుడు నాట్లు ప్రారంభించారు. మా ఆవేదనను గ్రహించి ప్రభుత్వం ఒక స్టేట్‌మెంటు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, మొత్తం దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి వ్యవసాయదారులే ఎరువులు ఎక్కువగా వాడతారు. మొత్తం భారతదేశంలో ఎరువుల సబ్సిడీమీద 40 శాతం కోత విధించినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యమం వచ్చిన విషయం మీకందరికీ తెలుసు. ఇప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి రైతు బాధ పడుతున్నాడు. దాదాపు 4 వేల కోట్ల రూపాయలు అదనంగా లాభం తీసుకొనడానికి చేసారు. యూరియామీద కొంత రాయితీ కల్పించారు. ఒకసారి 30 శాతం ధర పెంచిన తరువాత 10 శాతం తగ్గిస్తే అది తగ్గినట్లు కాదు. కరీంనగర్ జిల్లా కలెక్టరు ఓపెన్‌గా ప్రెస్‌కు పోయాడు. అసలు ఈ కేంద్రప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యవల్ల ధరలన్నీ తగ్గాయి కాని ధరలు ఎక్కడ పెరిగాయని చెప్పినట్లు పేపర్లలో ఒక స్టేట్‌మెంటు వచ్చింది. అంతటి కలెక్టరుకు కూడా రైతులకు ఎంత బాధ ఉంటుందో అవగాహన లేదు. గతంలో సన్నకారు, చిన్నకారు రైతులకు కల్పించినటువంటి రాయితీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదు. ఇదివరకు 200 కోట్లు రైతులనుంచి తీసుకున్నది. ఇప్పుడు మళ్లీ అన్యాయం జరగకుండా చూడండి. బ్లాక్‌మార్కెట్ అయిపోయింది. అన్నీ చీకటి బజారులోకి పోయినప్పటికీ ఒక్క వ్యాపారస్థుడిని కూడా ప్రభుత్వం అరెస్టు చేయలేదు. ప్రభుత్వం పరంగా మంత్రిగారు కాని ముఖ్యమంత్రిగారు కాని అధికారి కాని ఒక్క స్టేట్‌మెంటు కూడా ఇవ్వలేదు. కనుక వెంటనే దీనిమీద వివరమైన స్టేట్‌మెంటు రావాలి. దీనిమీద రైతులకు ఒక హామీ ఇవ్వాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

(1) ఎరువులపై ప్రభుత్వ విధానము గురించి.

శ్రీ సి. నర్సిరెడ్డి (మఖ్తల్) :– అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో ఈ రోజుల్లో ఒక ప్రత్యేక మైన పరిస్థితి ఏర్పడింది. ఎరువులన్నీ మార్కెట్‌నుంచి మాయం అయినాయి. ఇప్పుడు రాష్ట్రంలో వర్షాలు లేక కరువు వచ్చిందని అంతా బాధపడ్డాము. నిన్నో, మొన్నో వచ్చిన వర్షంతో అయినా లాభపడతామని అనుకుంటే ఇప్పుడు ఎరువుల కరువు వచ్చింది. వర్షం వచ్చిన తరువాత వర్షం కరువు పోయి ఇప్పుడు ఎరువుల కరువు వచ్చింది. బజారులో ఉండే ఎరువులన్నీ మాయం కావడమే కాకుండా 2, 3, 4 అంతలు రేట్లు పెరిగాయి. అయినా మార్కెట్లో లభ్యం కావడం లేదు. ఇంత రేటు పెట్టి కొనడానికి రైతులు ప్రయత్నం చేస్తున్నప్పుడు ఈ విధంగా మనం వదలిపెడితే ఒక్క పంటలు పండించడంలోనే నష్ట పోవడం కాదు, రైతుయొక్క ఆర్థికపరిస్థితి కూడా చాలా దెబ్బతినే పరిస్థితి ఉంది. ప్రభుత్వం గమ్మున కూర్చొనడం, ఏమీ చెప్పకుండా ఉండటం భావ్యం కాదు, సమంజసం కాదు. గత సంవత్సరం సన్నకారు, చిన్నకారు రైతులకు సబ్సిడీ ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పినా ఎక్కడా ఇవ్వలేదు. ఈ సంవత్సరం ఉన్న సబ్సిడీ తీసివేయడంవల్ల విపరీతంగా రేట్లు పెరిగిన సందర్భంలో రైతులు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు ప్రభుత్వం గమ్మున ఉండటం, ఏమీ చెప్పకుండా ఉండటం, రైతు పట్ల ఏమీ శ్రద్ధ లేదు, అశ్రద్ధ వహిస్తున్నది ఈ ప్రభుత్వం అనే భావం కలుగుతున్నది. కనుక నిజంగా ప్రభుత్వం రైతు పట్ల అశ్రద్ధ వహిస్తుందా, లేకపోతే ఏమైనా సహాయం చేయాలనే ఉద్దేశం ఉందా అనేది తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట) :– అధ్యక్షా, జీరో అవర్ ఉంది కదా.

---

చైర్మన్:– అది తరువాత చెబుతాను. మీకు అవకాశం ఇచ్చాను, మాట్లాడండి. జీరో అవర్‌లో ఇన్ని సమస్యలు మాట్లాడతామా. దీనికన్నా ముఖ్యమైనది లేదు. నేను దీనిని జీరో అవర్‌గా ట్రీట్ చేస్తున్నాను.

---

శ్రీ ఎమ్. ఓంకార్:– అందరికీ జీరో అవర్‌గా ఇస్తే నన్ను ఒకడినే వేరే చేయవలసిన పని లేదు. నా ఒక్కడితోనే మీ టైం పోదు.

చైర్మన్:– అన్ని పార్టీలకు జీరో అవర్‌గా ఇచ్చాను.

---

శ్రీ ఎమ్. ఓంకార్:– ఒక విన్నపం. మీరు జీరో అవర్ అనుకుంటే నేను వేరే మాట్లాడతాను.

---

చైర్మన్:– మీరు ఎరువుల గురించి మాట్లాడదలచుకుంటే మాట్లాడండి. లేకపోతే ఇంకొక దానికి మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ ఎమ్. ఓంకార్:- ఇంకొక దానిమీద మాట్లాడతాను.

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి (యాకుత్‌పురా):- అధ్యక్షా, అందరికీ అవకాశం ఇచ్చారు, మాకు కూడా ఇవ్వాలి. దీనిమీద మాట్లాడతాను.

Chairman:- I will not give any chance. Please sit down.

---

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వం దృష్టికి ఒక విషయం తీసుకొని రావాలని అనుకొంటున్నాను. ఈనాడు ఈ ఫెర్టిలైజర్సు రెండు రకాలుగా డివైడ్ అయినాయి. 1. ఫాస్ఫాటిక్ అండ్ పొటాషియం ఫెర్టిలైజర్సు, 2. నైట్రోజన్‌తో ఉన్నటువంటి ఫెర్టిలైజర్సు. నైట్రోజన్ ఫెర్టిలైజర్సు - కాల్షియం అమోనియం నైట్రేట్ కాని యూరియా కాని - వాటి రేట్లు తగ్గించారు. ఈ ఫాస్ఫేటు ఫెర్టిలైజర్సు డీకంట్రోలు చేయడంవల్ల రేట్లు పెరిగాయి. దానితో వర్తకులు ఏమి చేసారంటే - అమోనియం సల్ఫేటు, యూరియా మార్కెట్లో ఉన్నా వారు అమ్మడం లేదు. ఈనాడు ఎరువులు అమ్మవద్దని చెప్పి Joint Director of Agriculture under the instructions of the Collectors... అన్ని ఎరువులు అమ్మకుండా ఆపుచేయించారు, నిలుపుదల చేయించారు. ఈనాడు రైతులకు ఎరువులు కావలసివస్తే ఆ ఎరువులు రిలీజు కావడం లేదు. దానిమీద ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకుంటుంది? వెంటనే ఎరువులు అందుబాటు అయ్యేవిధంగా, కంట్రోలు ధరలు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అందుబాటు అయ్యే విధంగా చేయుటకు ఏమి నిర్ణయం తీసుకుంటుంది? శ్రీ రఘుమారెడ్డిగారు కొన్ని పాయింట్సు లేవనెత్తారు. దానిమీద ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుంది? మీ చర్య ఏమిటో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి (సహకార శాఖా మంత్రి):- అధ్యక్షా, గౌరవసభ్యులకు అంతా తెలుసు ఆగష్టు 25వ తేదీన కేంద్రప్రభుత్వం కాంప్లెక్సు ఎరువులపైన డీకంట్రోలు చేయడం, స్ట్రెయిట్ ఫెర్టిలైజర్సు - యూరియా, మొదలైనవాటి పైన ధరలు తగ్గడం గౌరవసభ్యులందరికి తెలుసు. కేంద్ర ప్రభుత్వంవారు సూచించిన విధంగా ఆగష్టు 25వ తేదీన స్ట్రెయిట్ ఫెర్టిలైజర్సు - యూరియా, వాటికి సంబంధించిన ఫెర్టిలైజర్సు తగ్గిన రేట్లతో రైతులకు అమ్మాలని కేంద్ర ప్రభుత్వం అదేశం ఇచ్చింది. అదేవిధంగా కాంప్లెక్సు ఫెర్టిలైజర్సు ఆగష్టు 25వ తేదీన డీకంట్రోలు చేయడంతో పెరిగినప్పటికి ఆగష్టు 25 వరకు ఉన్నటువంటి స్టాకును పాత ధరలకే రైతులకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశం
0·20 ఇచ్చింది. తక్షణమే ఎగ్రికల్చరు డిపార్టుమెంటు కలెక్టర్సు అందరకూ ఆదేశాలిచ్చి డీలర్సు దగ్గర, ఎగ్రికల్చరు ఇనిస్టిట్యూషన్సు దగ్గర ఎక్కడెక్కడైతే ఫెర్టిలైజర్సు డిస్ట్రిబ్యూషను పాయింట్సు ఉన్నాయో ఆ స్టాక్సు అన్నీ సేకరించినాము. గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను. ట్రాన్సుప్లాంటేషను రోజులు కాబట్టి రైతులకు ఎరువులు అవసరం ఉంటుంది. ఆ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని బ్లాకుమార్కెట్ చేయ డానికి వారు ప్రయత్నం చేస్తారు. కాంప్లెక్సు ఫెర్టిలైజర్సు విషయంలో కలెక్టర్సుకు [illegible]రంగా పాత ధరలకే ముందు ఉన్న ధరలకే అందచేయాలని కలెక్టర్సుకు ఆదేశాలు

యివ్వడం జరిగింది. గౌరవ సభ్యులకు రైతులపట్ల ఏంగ్జైటీ, రైతుపట్ల వారికి ఎంత అభిమానం ఉందో – ప్రభుత్వం కూడా అదే ఆతురత, ఆలజడితో ఉంది. అన్ని విషయాల లోను ఒక ప్రకటన చేస్తామని మనవిచేస్తున్నాను.

(చాలా మంది ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు లేచారు)

Chairman:- I am not going to giving any chance to say Opposition party. యిక జీరో అవర్ లేదు. దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– బజారులో ఎరువులు దొరకడం లేదు.

ఛైర్మన్:– రఘుమారెడ్డిగారూ కూర్చోండి. సేమ్ ఇస్యూ రిపీట్ చేస్తున్నారు.

ఛైర్మన్:– ఓంకార్‌గారూ . . .

(చాలామంది గౌరవసభ్యులు లేచి నిలుచున్నారు)

మీలాగే మాకు కూడా ఆందోళన ఉంది. మినిస్టరుగారు స్టేట్‌మెంటు యిస్తామన్నారు. దయచేసి అందరు సభ్యులు కూర్చోండి. రఘుమారెడ్డిగారూ దయచేసి కూర్చోండి. దయచేసి అందరూ సభ్యులు కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులను ఉద్దేశించి)

ఒకేసారి అయిదుగురు లేచారు. మీ డెప్యూటీ లీడరు లేస్తే మీరు అంతా లేవాలా? యిది ఏమైనా పద్ధతి ఉందా? సీతారాంగారూ దయచేసి కూర్చోండి. మినిస్టరుగారిచేత చెప్పిస్తారు. మినిస్టరుగారూ....

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– బజారులో రైతులకు ఎరువులు దొరకడం లేదు. ఎరువులు ఎప్పటినుంచి అమ్మిస్తారు..... ఎప్పటినుంచి ఎరువులు సప్లయి చేయిస్తారు?

ఛైర్మన్:– జీరో అవర్‌లో రైజ్ చేశారు. జీరో అవర్ ఉపయోగించుకున్నారు.... దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ టి. రాజేశ్వరరావు:– అందరి అభిప్రాయాలు తెలియచేసినారు. అది జీరో అవర్ అంటే ఎట్లాగు....

ఛైర్మన్:– జీరో అవర్ ఉపయోగించుకున్నారు ఈవేళ దీని గురించి.

(శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి మాట్లాడడానికి లేచారు)

విఠల్‌రెడ్డిగారూ కూర్చోండి. మంత్రిగారూ - సభ్యుల ఆందోళన వెలిబుచ్చుతున్నారు. వారు క్లియర్‌కట్ స్టేటుమెంటు కావాలని అంటున్నారు.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- బ్యై టు మారో - క్లియర్‌కట్ స్టేటుమెంటు ప్రభుత్వ డైరక్షను - అన్ని పర్టిక్యులర్స్‌తో రేపు స్టేటుమెంటు యిస్తాను.

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి:- యిందాకటి నుంచి నాకు అవకాశం యిప్పించండి తమరిని కోరుతున్నాను. అధ్యక్షా. నాకు అవకాశం యివ్వడం లేదు. జీరో హవర్‌లో నాకు మాట్లాడుతానంటే నాకు అవకాశం యివ్వలేదు - యిప్పుడే నాకు అవకాశం యిప్పించండి.

Chairman:- I will give you - I will give you - please Co-operate.

---

## (2) ధర్మవరంలో శ్రీవెంకటేశు మృతి గురించి

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, నేను ఎడ్జర్న్‌మెంట్ మోషను యిచ్చాను. అనంతపురం జిల్లా, ధర్మవరంలో శ్రీ వెంకటేశు అనే వ్యక్తిని పోలీసు స్టేషనుకు తీసుకుని పోయి దారుణంగా కొట్టిన ఫలితంగా అతను చనిపోయాడు. ఆ పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినది. అతని భార్య కూడా చనిపోయింది. మరో యిద్దరు పోయారు. ఫైరింగు జరిగింది. ఆరుగురుకు గాయాలు అయినవి. 304 క్రింద దీనిని తీసుకుని ఈ హౌస్‌లో చర్చించవలసిన అవసరం ఉంది. దారుణంగా కొట్టడం వలన, హింసించడంవలన చనిపోవడం జరిగింది. ఆర్థిక సహాయం వారికి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఎంతైనా ఉంది. న్యాయ విచారణ కోసము - సభలో ఉన్న హోం మినిష్టరుగారు - చీఫ్ మినిష్టరుగారు - ప్రకటన చేయవలసిన అవసరం ఉంది. దీనిమీద దీర్ఘంగా ఈ సభలో చర్చించి ఒక విధమైన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. దీని మీద హోం మినిష్టరుగారిని స్టేటుమెంటు యివ్వవలసిందిగా కోరుతున్నాను. 304 క్రింద ఎడ్మిట్ చేసి సమాధానం చెప్పవలసి ఉంటుంది. యిప్పుడు స్టేటుమెంటు యివ్వండి. తరువాత దీని మీద దీర్ఘమైన చర్చ జరగలవలసిన అవసరం ఉంది.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- విఠల్‌రెడ్డిగారు అడిగిన విషయానికి నేను చెబుతాను... ఆయన సలహా నాకేమీ అక్కరలేదు.....

శ్రీ యన్.టి. రామారావు(హిందూపూర్):- అధ్యక్షా.... వారు బాధ్యత గల మంత్రివర్యులు. యిది ప్రజాస్వామ్యం. పోలీసులు దారుణంగా కొట్టినందువలన ఒక వ్యక్తి మృతి చెందాడు. యింకొక వ్యక్తి కూడా మరణించింది. అక్కడ చాలా ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయి. యింకా ఎంతమంది చనిపోయారో తెలియని అయోమయ పరిస్థితులు ...యి అక్కడ. స్టేటుమెంటు యివ్వండి.... We got the right to demand.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, తమరికి నియమనిబంధనల విషయంలో పదే పదే చెప్పవలసినది లేదు. కాని వారిని - తమరు ఎలా చేయడంలో అర్థం ఏమిటి?

శ్రీ కె. రామచంద్రరావు (కొల్లాపూర్):- జీరో అవర్‌లో అవకాశం ఎంతసేపూ ప్రతిపక్షాలకే యిస్తున్నారు. మాకేమీ మాట్లాడడానికి అవకాశం యివ్వడం లేదు.

ఛైర్మన్:- మీకు యిస్తానూ....

Dr. M.V. Mysoora Reddy:- One Mr. Mandi Venkatesu, Erukula by caste, resident of Shantinagar, Dharmavaram town was brought to the Police Station on the afternoon of 13th August 1992, in connection with the theft of tape-recorder and cassettes in temple near OWK village of Kurnool District. On 31.8.1992 between 11 a.m. and 12 hours, the accused who was a known ulcer patient developed fits and was shifted to Government Hospital Dharmavaram for treatment, where he collapsed.

In this connection, a case in crime No. 128/92, under 174 CRPC was registered at Dharmavaram Town Police Station and the case is under investigation.

The wife of the deceased Smt. Gouredi Veeramma was informed about the death of her husband. Soon after, a mob of 2000 gathered at the Police Station and started pelting stones at the Police Station, resulting in injuries to C.I., S.I., and other eight staff members. The mob also set fire to the cycle shed besides causing damage to the Police jeep stationed in front of the Police Station. As the situation went out of control, the Police opened fire in the air and later on at the mob resulting in bullet injuries to Smt. Goureddi Veeramma and Araveti Nagaraju, resident Dharmavaram, who succumbed to the bullet injuries while two others Thondallu Nagaraju, K. Satyanarayana, both Intermediate students were shifted to the Headquarters Hospital, Anantapur for treatment. డి.ఐ.జి. వారు 10.30
అక్కడకు వెళ్ళి ప్రోబ్ చేస్తున్నారు. కలెక్టరు మొత్తం మెజిస్టీరియల్ ఎంక్వైరీకి ఆర్డరున్వ్వ. వేశారు....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు జుడీషియల్ ఎంక్వయిరీ కావాలి.

ఛైర్మన్:- మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. అది డిజలౌ చేశారు. హోమ్ మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. క్లారిఫికేషన్ లేదు జీరో అవర్‌లో. మీకు తెలుసు కదా. మినిస్టరుగారి స్టేట్‌మెంట్ మీద ఫరదర్ క్లారిఫికేషన్ లేదు. విషయం ప్రోబ్‌లో వుంది కాబట్టి అడ్జర్న్‌మంట్ మోషన్ డిజలౌ చేశారు. నేను మీరిచ్చిన 304 నోటీసు తీసుకున్నప్పుడు మీరు అడగండి.

## సభా కార్యక్రమము

శ్రీ కె. రాములు (ఇబ్రహింపట్నం):- అధ్యక్షా రంగారెడ్డిజిల్లా ఇబ్రహింపట్నంలో 27.8.92న ఒక అబలపై, స్థానిక సర్పంచ్, కాంగ్రెసు నాయకుడు అర్ధరాత్రి వెళ్ళి అత్యాచారము చేసే సందర్భములో ప్రజలు పట్టుకొని పోలీసు స్టేషన్‌కు అప్పగించడం

జరిగింది. కానీ దురదృష్టవశాత్తు, ఆ రోజు పోలీసు స్టేషన్‌లో వుంచినప్పటికీ, సుమారు నాలుగు గంటల సమయంలో తెల్లవారు జామున ఏ అదృష్ట శక్తియో ఆ సర్పంచిని విడిపించుకొని వెళ్ళింది. బాధితురాలని కూడా పోలీసు స్టేషన్‌లో వుంచారు. డి.జి.పి.ని ఎస్.పి.కి ఏ.సి.పి.కి వెళ్ళి చెప్పినా ఆ సర్పంచిని ఇంతవరకు అరెస్టు చేయలేదు. మేము చెప్పిన తరువాత కేసు రిజిష్టరుచేశారు. అబలలపై అత్యాచారాలు రోజు రోజుకు మనము పేపర్లలో చూస్తున్నాము. దీనికి న్యాయం జరగడం లేదు. హోం మినిస్టరుగారు వెంటనే ఆ సర్పంచ్‌ని అరెస్టు చేయించాలి. ఆ అబల ఒక పోలీసు కానిస్టేబుల్ భార్య. హోం మినిస్టరుగారు తప్పనిసరిగా ఈ సభలో స్టేట్‌మెంట్ ఇవ్వాలని మనవిచేస్తున్నాను. అదే సందర్భంలో ఆ అబలకు నష్టపరిహారము కూడా ప్రకటించాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– నేను నోట్ చేసుకొన్నాను. చర్య తీసుకుంటాను.

ఛైర్మన్:– హోం మినిస్టరుగారు వెంటనే చర్యతీసుకుంటారని అన్నారు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అత్యాచారము జరిగిన ఆ అబల ప్రభుత్వ ఉద్యోగిని. అత్యాచారము చేసిన వారిని పోలీసు కస్టడీలోకి తీసుకోవాలి. ఇంత దారుణం జరిగింది కాబట్టి మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వాలి. వెంటనే చర్యతీసుకుంటామని వారు ఇప్పుడే చెప్పమని మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– వారు సీనియర్ సభ్యులు. అన్ని తెలుసు వారికి. నియమనిబంధనలు గాలికి వదలి, ఈ విధంగా ప్రతి రోజూ చెప్పాలంటే....

ఛైర్మన్:– మీరు నోటీసు ఇచ్చారు. పెండింగులో వుంది.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– మీరు అడ్మిట్ చేస్తారా?

ఛైర్మన్:– పరిశీలన చేస్తాము.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– ఆ అమ్మాయి బలహీనవర్గానికి చెందిన అమ్మాయి. ఆయన పలుకుబడి కలిగిన సర్పంచ్. చర్చకు దయచేసి అవకాశమివ్వండి.

ఛైర్మన్:– ఇంతకన్నా జీరో అవర్‌లో ఏమీ లేదు.

శ్రీ ఎం. ఓంకార్:– నేను జీరో అవర్‌మీద చెప్పే ముందు ఒక విషయాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎరువుల మీద ఒక అర్ధ నిముషం టైం తీసుకొని మాట్లాడే వాణ్ణి. నాకు అన్యాయం జరిగింది. ఇక ముందయినా అన్యాయం జరుగకుండా చూడండి.

ఛైర్మన్:– ఎస్.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, నేను ఈ జీరో అవర్‌లో మాట్లాడే విషయం, హోం మినిస్టరు, ఛీఫ్ మినిస్టరుకే కాకుండా, రాష్ట్రానికి, అన్ని పార్టీల వారికి సంబంధించింది.

గత పది రోజులనుండి రాష్ట్రములో, ముఖ్యంగా వరంగల్, కరీంనగర్, అదిలాబాదు వగయిరా తెలంగాణా జిల్లాలలో పీపుల్స్ వార్ గ్రూపు వారు చేసే హత్యాకాండలు, గృహ దహనాలు, చాలా విపరీత స్థాయికి పోయాయి. ఈ మధ్యనే మునిసిపల్ శాఖామాత్యులు ఎం. నరసింహారెడ్డిగారి స్వయాన తమ్ముడిని, ఆయన మామను, కొడుకుని గన్‌మ్యాన్‌ని అతి దారుణంగా హత్యచేశారు. జరిగిన ఈ సంఘటన ఎంత దూరమూలేదు. పోలీసు స్టేషన్‌కు 2 కి. మీ. దూరంలో ఈ దారుణ సంఘటన జరిగింది. ఆ తరువాత రెండు రోజుల క్రిందట బి. ఎస్. ఎఫ్. దళాలకుచెందిన ఆరుగురిని, ఒక కమాండెంటును మొత్తం ఏడుగురిని మందుపాతర పెట్టి పేల్చడంతో వాళ్ళు హతులయ్యారు. ఈవిధంగా పోలీసు ఇన్‌ఫార్మర్ పేరిట మరికొందరిని అనేక మందిని హత్యచేశారు. చివరకు మత్స్య శాఖామాత్యులు శ్రీ వి. లక్ష్మయ్యగారి ఇంటితోసహా అనేక సర్పంచిలవి, శాసన సభ్యులవి, మాజీ అధ్యక్షు లవి, మినిస్టరుగారికి దగ్గరగా వుండే కుటుంబాల బంధువులవి అనేక ఇండ్లు దహనము చేశారు. ఈ సమస్య ఇంతటితో ఆగేది కాదు. ఈవాళ వరంగల్లులో బందు పిలుపు ఇచ్చారు. అది ఏ స్థాయికి పోతుందో, ఏ రూపం దాల్చుతుందో తెలియదు. అయితే ఈ మధ్యనే ప్రత్యేకమైన వార్త ఆంధ్రప్రభలో వచ్చింది. వారన్నది ఏమిటంటే, కాంగ్రెసు పార్టీని నిషేదిస్తున్నాము అని అన్నారు. ఇది వారి వైపునుండి వచ్చింది. దాని ప్రకారం ఏమి నిషేదమో ఏమి జరుగుతుందో తెలియదు. ఇప్పుడు ఏ పార్టీ వాళ్ళకయినా రక్షణ లేదు. ఇప్పుడు అందరం నిషేదం క్రిందనే వున్నాము. నేను మొన్నటి మధ్యంతర ఎన్నికల తరువాత ఈ రోజు వరకు నా నియోజకవర్గములో అడుగుపెట్టలేదు. రాష్ట్ర స్థాయి కమిటీలలో వారేమంటున్నారంటే, ఓంకార్‌గారు తప్పించుకొని పోతున్నారు. తప్పుకొని పోయినా వదలిపెట్టమని అంటున్నారు. మా నాయకులకోసము కూడా వెంటాడుతున్నారు. అనేక కార్యకర్తల ప్రాణాలు అరచేతుల్లో వున్నాయి. దురదృష్టమేమిటంటే, ఇన్ని రోజుల నుండి ఇంతటి ఘోరము జరుగుతూవుంటే ఒక నాయకుడు కూడా నోరు ఎత్తలేకపోయారు. ఇంతకన్నా తీవ్రమైనది లేదు. పైగా రాష్ట్రములో ఒక విధంగా చెప్పాలంటే అన్నిటికన్నా అత్యంత ప్రాముఖ్యమైనది ఏమిటంటే ఇది చావు బ్రతుకుల సమస్యగా వుంది. దీనిమీద ప్రభుత్వముయొక్క యాక్షన్ ఏమిటి? మేము చచ్చే వాళ్ళము ఎప్పుడయినా చావవలసిందే. మేము ఎక్కువ రోజులు బ్రతికే పరిస్థితి లేదు. బహుశా అది ఈ అసెంబ్లీ సెషన్‌లోనో, ఆ తరువాతనో చస్తాముకానీ, తతిమ్మ వారిని బ్రతికేటట్లు చేయండి. దీనిమీద ప్రభుత్వము తీసుకునే చర్యలు ఏమి? రక్షించే పోలీసు శాఖకే ఈనాడు రక్షణ లేదు. ఎక్కడుంది లోపము? ఏమి చేయాలి? ఇది చాలా తీవ్రమైన విషయం. తెలంగాణా జిల్లాల్లో చివరకు ఆంధ్ర ప్రాంతములో మిగతా జిల్లాలకు కూడా వస్తుంది. కాకపోతే వాళ్ళు ఏమనుకుంటున్నా రంటే, మా జిల్లాలు సురక్షితంగా వున్నాయని అనుకొంటున్నారు. చాలా ప్రమాదం. రాష్ట్రములో అన్ని జిల్లాల్లో వుంటున్నారు. ప్రజా పనులు అక్కరలేదు. టెర్రరిస్టు గ్యాంగులవి. ఒక జిల్లానే కాదు. నాలుగు జిల్లాల్లో అనేక రకాల హత్యా కాండలు, అందరినీ భీతావహులను చేసే ప్రమాదం వుంది. వారు మిగతా చోట్ల ఎందుకు వుంటున్నా రంటే రక్షణ కోసము కొన్ని అవసరాల కోసము ఏమీ చేయకుండా వుంటున్నారు. ఇందుకు ప్రభుత్వము ఎలా స్పందిస్తుందో వెంటనే స్టేట్‌మెంట్ ఇమ్మని కోరడం లేదు. ప్రభుత్వము యొక్క విధానం ఏమిటి? ఈ రాష్ట్రములో ప్రాణాలకు ఆస్తులకు రక్షణకల్పిస్తారా? లేకపోతే అందరూ వారి దౌర్జన్యాలకు బలికావాలా? ఏమి చెబుతారు?

10.40 డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మీరు దీనిమీద 304 అడ్మిట్ చేస్తారా,
ఉ. లేక రేపు నన్ను స్టేటుమెంటు చేయమంటారా?

ఛైర్మన్:- రేపు స్టేటుమెంటు చేయండి.

శ్రీ ఎం. ఓంకార్:- 304 అడ్మిట్ చేయండి సర్.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- దీనిమీద చర్చ జరిగితేనే బాగుంటుంది.

ఛైర్మన్:- ప్రభుత్వం తరఫున కూడ చర్చ జరిగితే బాగుంటుందని అంటున్నారు. 304 అడ్మిట్ చేద్దాము.

---

శ్రీ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, మన రాష్ట్రానికి ఆదాయం ఇచ్చే పద్ధులలో రెండవ స్థానం ఎక్సయిజుది. నేను మాట్లాడే విషయం ఎక్సయిజుకి సంబంధించింది. 1992-93కి సంబంధించి ఎక్సయిజు ఆక్షన్సు ఈ రోజుతో పూర్తి అవుతాయి. ప్రతి సంవత్సరం ఈ ఎక్సయిజు ఆక్షన్సు ద్వారా మనకు పెరగాల్సిన అవసరం వున్నది. అధికారంలో ఉన్నవారు వారి వారి స్థాయిలలో ఉన్న అధికారంలో ఉన్న వారు అది ఏ స్థాయి కానివ్వండి క్రింద స్థాయి కానీయండి పై స్థాయి కానీయండి ఈ ఆదాయానికి గండి కొట్టే రకముగా ఈ ఆదాయాన్ని ఏదో రకంగా ప్రభుత్వానికి కాకుండా వాళ్ల స్వంతానికి వచ్చేటట్లుగా ఇల్లిసిట్ లిక్కర్ తయారుచేయడం కానీయండి మరి దొంగ సారా, లేకపోతే యంత్రాలతోను తయారుచేసి ప్రభుత్వానికి ఆదాయానికి గండి గొట్టే పరిస్థితి ఉంది అని చెప్పి మనం అక్కడక్కడ పేపర్లలో చూస్తున్నాము. దీనిమీద ఎంక్వయిరీ జరుగుతూ ఉన్నది. అయినప్పటికి కూడ ఇప్పటికి ప్రభుత్వం ఏ రకమైన విధానాన్ని 1992-93 సంవత్సరానికి రూపొందించింది? ఆక్షన్సు యూనిట్‌వైజా అంటే దుకాణం వైజా, మండల్ వైజా లేకపోతే పాత తాలూకా వైజా, లేకపోతే జిల్లా వైజా గ్రూపులా ఏ రకంగా ఆక్షన్ నిర్వహిస్తూ ఉన్నది. ప్రతి సంవత్సరం ఈ విధానం మారుతూ ఉన్నది. మరి ఈ రోజునుంచి వేలము పాటలు ప్రారంభిస్తాము అని అన్నారు. అసెంబ్లీ సమావేశము జరుగుతూ ఉన్నది. ఇంతవరకు ఎక్సయిజు పాలసీ కూడ ప్రకటించలేదు. ఏ మేరకు ఎక్సయిజు ఆక్షనులో పాల్గొనే కంట్రాక్టర్లు ఏ స్థాయిలో ఎవరు పాల్గొనాలి? ఈ విషయాన్ని గోప్యముగా ఉంచి వారు వాళ్ల అవకాశాన్ని వినియోగించే ప్రయత్నం చేస్తూ ఉన్నారా? పాలసీ స్టేటుమెంటు ఎందుకు అసెంబ్లీలో పెట్టలేదు, ఎందుకు బహిరంగంగా ప్రకటించలేదు ఈ రకంగా ఆదాయాన్ని గండికొట్టే ఈ ఆలోచనా విధానానికి ఈ సారి కూడ కొనసాగించవలసిందేనా మరి అధికారంలో ఉన్నవారు ఈరకంగా కోట్లకొద్దీ ఆస్తులు సంపాదించి కోట్లకొద్దీ రూపాయలు గడించే ఈ విధానాన్ని ప్రభుత్వం పరిశీలించాల్సిన అవసరం వున్నది. దీనిమీద ప్రభుత్వం ఎక్సయిజు పాలసీ స్టేటుమెంటు ఇస్తుందా అని అడుగుతున్నాము. స్టేటుమెంటు ఎప్పుడు ఇప్పిస్తారు? ఆక్షన్సు స్టార్టు అవుతున్నాయి.

ఛైర్మన్:- కొత్త ఎక్సయిజు పాలసీ అడుగుతున్నారు అవునా?

శ్రీ టి. రాజేశ్వరరావు:- అవును. పాలసీ స్టేటుమెంటు ఎప్పుడు ఇస్తారో చెప్పమనండి. ఆక్షన్సు స్టార్టు అయినాయి.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- నోట్ చేసుకున్నారు.

శ్రీ టి. రాజేశ్వరరావు:- రేపు ఇస్తారా, ఎల్లుండి ఇస్తారా స్టేట్‌మెంట్?

(ఇంటరప్షన్స్)

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- నోట్ చేసుకున్నాము అధ్యక్షా. ప్రతిదీ జీరో అవరులో చెప్పమంటే ఎట్లా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పాలసీ స్టేటుమెంటుకొరకు కూడ నోటీసు ఇవ్వాలా పాలసీ లేకుండా ఆక్షన్ అయితే ఎట్లా?

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- ఎక్సయిజు పాలసీ సీక్రెట్ థింగు కాదు. వారు ఇస్తారు, ఏమీ ప్రాబ్లెమ్ లేదు. మీకు ఎక్సయిజు పాలసీ తాలూకు వివరాలు అందచేయబడతాయి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్:- ఒక ఆక్షేపణీయమైన అంశం ఏమిటంటే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న కాలములో ఎక్సయిజు పాలసీని ఇక్కడ ప్రకటించిన తరువాతనే బయట చెప్పాలి. దానిని దిక్కరించారు. అది న్యాయం కాదు.

ఛైర్మన్:- దిక్కరించడంకాదు. మినిస్టరుగారు నోట్ చేసుకున్నారు. చెబుతారు. జీరో అవర్‌లో ఏది అడిగితే అది ఇవ్వరు. ఎప్పుడు స్టేటుమెంటు ఇవ్వాలి అంటే అప్పుడు కాదు. ఈ విధంగా అయితే మనం బడ్జెట్‌మీద చర్చ ఉండదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రధానమైనటువంటి రెవిన్యూ ఇది. పాలసీ లేకుండా ఆక్షన్ జరిపిస్తే మళ్లీ కలెక్టర్లు అక్కడ ఉన్నటువంటి ఎక్సయిజు ఆఫీసర్లు కుమ్మక్కు అయిపోయి కోట్లాది రూపాయలు ఈ నక్సలైట్ల పేరిట అది ఏదో లా అండ్ ఆర్డర్ సిట్యువేషన్ అని పోలీసు స్టేషన్‌లో అమ్ముతున్నారు. అది చాల సిగ్గుచేటు. మొత్తం భారతదేశంలో ఎక్కడా లేదు. ఇది మళ్లీ ఒక పాలసీ విధానం చెప్పకుండా కోట్ల రూపాయలు మధ్యదళారీలు సంపాదించుకునే అవకాశం మీరు కలుగుచేస్తున్నారు. ఏ ప్రభుత్వం అయినా పాలసీ లేకుండా అమలుపరుస్తారా?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మీరు ఈ విధంగా ఏది పడితే అది ఎలొవేస్తే కష్టము. ప్రభుత్వానికి పాలసీలు లేకుండా ఏమీ లేదు. పాలసీస్ ఉన్నాయి.

ఛైర్మన్:- అక్షన్సు మన గవర్నమెంటు పాలసీ అనేది సీక్రెట్ డాక్యుమెంటు కాదు. అక్షన్సు ఇప్పుడు కాదు. 9 నుంచి. అక్షన్సుకి ముందుగానే ఇస్తారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది వరకు పోలీసు స్టేషనులలో అమ్మారు. ఇప్పుడు మండల ఆఫీసులో ఈ సారా పొట్లాలు అమ్ముతారా?

---

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, నియమనిబంధనలు పాటించకుండా మాట్లాడితే కష్టము. జీరో అవరులో ఏది పడితే అది మాట్లాడడానికి ఎలొ చేయడం మంచిది కాదు.

ఛైర్మన్:- జీరో అవరులో రెయిజు చేయాలే గాని డిమాండు చేయడానికి వీలులేదు.

(ఇంటరప్షన్స్)

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- మీరు మా దృష్టికి తెచ్చారు. నోట్ చేసుకున్నాము. అనవసరంగా మాట్లాడారు. అది రికార్డులోనుంచి తొలగించండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- చాలా ముఖ్యమైనటువంటి విషయాలు జీరో అవరులో ప్రభుత్వ దృష్టికితెస్తూ ఉంటాము. మరి ఈ ప్రభుత్వము పట్టించుకోకపోతే చాల ఇబ్బందిగా ఉంటుంది.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- నియమనిబంధనలను పాటించకుండా ఉంటే బాగుంటుందా?

శ్రీ సి. నర్సిరెడ్డి:- మా విధి మీ దృష్టికి తీసుకురావడం.

ఛైర్మన్:- అందుకే మీకు అవకాశం ఇస్తున్నాను, మాట్లాడండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో జిల్లా స్థాయికి చెందినటు వంటి అధికారుల ఖాళీలు దాదాపు 15 వున్నాయి. జిల్లా అభివృద్ధి అంతా స్థంభించి పోయినా ఎవరూ కూడ పట్టించుకునే నాధుడే లేకుండా పోతున్నాడు. నిన్న కాక మొన్ననే మేము జిల్లా అభివృద్ధి సమావేశములో చర్చకు తీసుకొని వచ్చినప్పుడు అయ్యా ఇన్ని ఖాళీలు ఉంటే ఏ విధంగా అభివృద్ధి జరగాలి అని. అందులో ముఖ్యంగా మీకు మనవి చేస్తున్నాను. ఖాళీలు ఏవి ఉన్నాయో నోట్‌చేసుకోవాలి. వాటిని తొందరగా భర్తీచేయాలి. అవి డిస్ట్రిక్టు డెవలప్‌మెంటు ఆఫీసర్, పోస్టు ఖాళీగా ఉంది. జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చర్; ళీగా ఉంది. జాయింటు డైరెక్టర్ ఏనిమల్ హజ్బెండరీ ఖాళీగా ఉంది. డిస్ట్రిక్టు

పంచాయతీ ఆఫీసర్ పోస్టు ఖాళీగా ఉంది. ఎస్.ఇ. పంచాయతీరాజ్ ఖాళీగా ఉంది, ప్రాజెక్టు ఆఫీసర్, ఐ.టి.డి.ఎ. ఖాళీగా ఉంది. ప్రాజెక్టు ఆఫీసర్ మూడ ఖాళీగా ఉంది. డి.పి.ఓ. ఖాళీగా ఉంది. ఇ.ఇ. పంచాయతీరాజ్, నారాయణపేట్ డివిజన్ ఖాళీగా ఉన్నాయి. డెప్యూటీ కమీషనర్, ఎక్సయిజు ఖాళీగా ఉంది. అక్షన్ను పెడుతున్నారు. మరి నలుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జూరాల ప్రాజెక్టులో అన్నీ ఖాళీగా ఉన్నాయి, ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కూడ లేరు. రేపు వచ్చే సంవత్సరం నీళ్లు అందిస్తాము అంటున్నారు, ఎట్లా అందిస్తారు? ఇన్ని పోస్టులు జిల్లా స్థాయికి చెందినవి 15 పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వ దృష్టికి మేము తీసుకువస్తే వారు ఏమీ చెప్పకుండా చాలు మీరు చెప్పినారు అంటే ఎట్లా? జిల్లా స్థంభించి పోయింది. ఇన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏమీ పని జరగడం లేదు. కలెక్టరు ఏమీ చేయలేకపోయినటువంటి పరిస్థితి. మీటింగులో ఎక్స్‌ప్రెస్ చేస్తున్నాడు.

ఛైర్మన్:- హౌసులో ప్రభుత్వ దృష్టికి తెచ్చారు సంబంధిత మంత్రులు నోట్ చేసు కుంటున్నారు.

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జలగం ప్రసాదరావు):- మీరు చెప్పింది నోట్ 10.0
చేసుకోవడం జరిగింది. ఎస్.ఇ.ని పోస్టు చేయడం కూడ జరిగింది. ఉ.

شری ابراھیم بن عبداللہ مسقطی :- اس وقت اولڈ سٹی کے اندر اندھیرا ہی اندھیرا ہے۔ کوئی اسٹریٹ لائیٹ نہیں ہے۔ پورا اولڈ سٹی ڈارک ہوگیا ہے۔ اس وقت دو تہوار ہو رہے ہیں۔ ایک ۱۰ ربیع الاول اور گنیش کا تہوار۔ بارش کا زمانہ بھی ہے ہر جگہ پانی ٹھیرنے کی وجہ سے گڑھے پڑے ہوئے ہیں۔ موریوں کا پانی ابل رہا ہے۔ سڑکوں پر لائیٹ نہیں ہے۔ ہر جگہ اسٹریٹ لائیٹ ندارد ہے۔ میری منسٹر صاحب سے گذارش ہے کہ فوری سڑکوں کی مرمت کروائیں اور سڑکوں پر اسٹریٹ لائیٹ نصب کریں۔ اور جہاں پر ٹیوب لائیٹ نہیں ہیں وہاں پر نئے ٹیوب لائیٹ ڈال دیں۔ پوری آبادی اندھیرے میں سو رہی ہے۔ حیدرآباد اولڈ سٹی کے اندر دو تہواروں کا زور چل رہا ہے۔ یہاں پر ہر مسلمان مرد اور عورتیں اور ھندو مرد اور عورتیں باہر نکلتی ہیں۔ سڑکوں پر لائیٹ نہیں ہونے کی وجہ سے گڑھوں میں گر جانے کا خدشہ ہے کیوں کہ بارش کی وجہ سے سڑکوں بیچ اندر گڑھے پڑ گئے ہیں۔ جہاں پر موریوں اور بارش کا پانی ٹھیر رہا ہے۔ اسکی وجہ سے لوگوں کو کافی مشکلات کا سامنا کرنا پڑ رہا ہے۔ یہاں پر وزیر بلدیات موجود ہیں ان سے میری گذارش ہے کہ اسکا جواب دیں۔ اولڈ سٹی میں اولیچ کا مسئلہ بھی چل رہا ہے۔

شری ایم۔ نرسمہا ریڈی :- لائیٹ کا انتظام کیا جائیگا۔ ۳۰ لاکھ روپئے منظور کئے گئے ہیں۔ ہر اسمبلی حلقہ کیلئے۔ سٹی میں ۶ ایم ایل ایز ہیں وہ اپنے حلقوں میں جہاں جہاں جس چیز کی ضرورت ہے اسکا انتظام کیا جائیگا۔ ۲۵ لاکھ روپئے گورنمنٹ کی طرف سے بھی دیئے جارہے ہیں۔

شری ابراھیم بن عبداللہ مسقطی :- الکٹریسٹی کو پیسے پہنچ چکے ہیں لیکن وہ کوئی کام نہیں کر رہی ہے۔

شری ایم۔ نرسمہا ریڈی :- الکٹریسٹی کو ہدایت دونگا۔

شری ابراهیم بن عبداللہ مسقطی:۔ او ڈی والے پیسہ لے چکے ہیں مرکیوری لائیٹ نہیں ڈال رہے ہیں۔

شری ایم۔ نرسمہا ریڈی:۔ میں کام کرواؤنگا۔

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– ట్రాన్స్‌లేషన్ లేదు.

ఛైర్మన్:– ట్రాన్స్‌లేషన్ వినిపించడం లేదు.

జె.కె. రెడ్డి (నెల్లూరు):– సోదర గౌరవసభ్యులు రాజేశ్వరరావుగారు ఎక్సయిజ్ పాలసీ మీద ప్రభుత్వం ప్రకటన ఏయాలని చెప్పి చెప్పారు. కాని, ఈ సందర్భముగా నాది ఒక విన్నపము. చూస్తున్నాము మనము, చాలా ప్రాంతాలలో ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఈ సారా వ్యాపారాన్ని నిషేధించాలని చెప్పి ఒక ఉద్యమం నడుస్తోంది ముఖ్యంగా తెలంగాణా ప్రాంతములో. అలాగే, ఆంధ్ర రాష్ట్రములో చాలా ప్రాంతములో, ముఖ్యంగా నెల్లూరు జిల్లా విషయం తీసుకుంటే ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళలు ఒక ఉద్యమం చేపట్టారు ఈ సారాను నిషేధించాలని, ఈ సారా వేలంపాటలు జరగరాదని. మరి ఈనాడు ప్రతి గ్రామములో మహిళలు ముందుకువచ్చి స్వచ్ఛందముగా సారా వ్యాపారాన్ని అరికట్టాలని చెప్పి ఆందోళన చేస్తున్నారు, ఉద్యమాలు చేస్తున్నారు. అలాగే చాలా ప్రాంతాలలో ఈ రాష్ట్రములో సారాను నిషేధించాలని ముఖ్యంగా పేద గ్రామీణ మహిళలు వారికై వారు ముందుకువచ్చి చేస్తున్నారు, వారికి ఎలాంటి నాయకత్వం లేదు. వారు స్వచ్ఛంధముగా ఈ సారా నిషేధాన్ని అమలుజరపమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. మరి ఈరోజో రేపో సారా వేలంపాటలు ప్రారంభమవుతున్నాయని మనము అనుకుంటున్నాము. ఈ విషయములో ప్రభుత్వ పునరాలోచన చేసి ఈ సారా వ్యాపారాన్ని రాష్ట్రములో పూర్తిగా నిషేధించడానికి ఆలోచన చేస్తారా అని చెప్పి మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైన విషయం. సభలోని గౌరవసభ్యులు అందరూ ఆలోచన చేయవలసిన విషయం కూడా. చాలా ప్రాంతాలలో మహిళలు ఆందోళన చేస్తున్నారు, ఉద్యమాలు చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం పరిశీలన చేసి తగు సబబైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తూ మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. వెంకయ్య (తాడికొండ):– గుంటూరు జిల్లాలో మా కానిస్టిట్యుయన్సీ తాడికొండలో రెండు రోజుల క్రితం అరటికాయల లారీలో పని చేస్తున్నటువంటి, ప్రయాణము చేస్తున్నటువంటి కూలీలు 13 మందికి దెబ్బలు తగిలాయి. అందులో అయిదుగురు బలహీన వర్గాలకు చెందిన వారు మరణించారు. వారిని అక్కడ నేను రాత్రి వెళ్ళి పరిశీలన చేసినప్పుడు రాయపూడిలో అక్కడ బీదవారు తినడానికి తిండి లేకుండా శవాలను పెట్టుకొని పడుతున్న అవస్థ అక్కడ ఉంది. కాబట్టి, ప్రభుత్వం వారు, రెవిన్యూ వారు అనుకుంటాను స్పందించి రాయపూడిలో దెబ్బలు తగిలిన వారికి, చచ్చిపోయిన వారికి అయిదుగురికి – ముఖ్యంగా రజకుల ఒక కుటుంబములో ఇద్దరు చచ్చిపోయరు, మూడవవాడికి సీరియస్‌గా దెబ్బలు తగిలాయి. వారందరికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. వేదవ్యాస్:– అధ్యక్షా, ....

Chairman:- I will give you tomorrow. Kindly cooperate... మీ పార్టీ తరపున మీకు రేపు అవకాశం వస్తుంది, రిజర్వ్ చేసుకోండి· ఇప్పుడు చీమకుర్తి, కర్నూలు ఇన్సిడెంట్స్ మీద హోమ్ మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ చేస్తారు·

Dr. M.V. Mysoora Reddy:- Sir, the alleged assault and striping of an S.C. Woman, Karyala Mallamma of Vuparancha village of Kothapalli Mandal....

శ్రీ టి· సీతారామ్:- స్టేట్‌మెంటు కాపీ కావాలి·

డాక్టర్ ఎమ్·వి· మైసూరారెడ్డి:- స్టేట్‌మెంట్ కాదు, వారు రెయిజ్ చేశారు, దాని మీద ఫేక్ట్స్ చెపుతున్నాను·

ఛైర్మన్:- రెయిజ్ చేసిన దానిమీద ఇస్తున్నారు, సీతారామ్‌గారు కోపరేట్ చేయండి·

Dr. M.V. Mysoora Reddy:- The Superintendent of Police, Kurnool and Revenue Officials visisted the village on 27.8.1992 and open enquiries were conducted on the incident. The enquiries revealed that the contents appeared in the news paper are totally exaggerated. The removing of sarees, later parading her in the village and also abusing her by touching caste are reported to be totally false. This is an incident where one Harijan by name Rakshakudu has beat a Harijan woman, namely Karyala Mallamma. The accused in this case has been arrested and sent for remand. Sri Gokari, President, of I.F.T.U. has given this information to the press without verifying the facts and regretted for giving incorrect information. In view of the report of the Superintendent of Police, Kurnool, the news item appeared in the paper is totally false.

Chairman:- Is this regarding Cheemakurthi incident?

Dr. M.V. Mysoora Reddy:- This is regarding Kurnool incident.

(అంతరాయము)

శ్రీ పి· రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా, మంత్రిగారు చేసే స్టేట్‌మెంట్ కాపీ ఇవ్వమనండి· 11·0 ఉ·

ఛైర్మన్:- ఇస్తారు, వారు ఇంకో స్టేట్‌మెంట్ ఇస్తున్నారు, ఇవ్వనీయండి·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- అధ్యక్షా, కె· నరసింహం, ఆయన భార్య రమణమ్మ, మరణించిన ముగ్గురు మహిళలు అంటే రాములమ్మ, అంజమ్మ, ఏశమ్మలు చీమకుర్తి గ్రామ నివాసులు· ఈ గ్రామం చుట్టూ కొన్ని గ్రెనైట్ క్వారీస్ ఉన్నాయి· 26·4·92వ తేదీ మధ్యాహ్నం సుమారు ఒంటి గంటకు····

(అంతరాయము)

శ్రీ పి. రామయ్య:- చేమకుర్తి సంఘటనపై మాకు మాట్లాడే అవకశం ఇవ్వాలి.

ఛైర్మన్ (మంత్రిగారిని ఉద్దేశించి):- ఈ సంఘటనపై రూల్ 304 క్రింద నోటీస్ అడ్మిట్ అయి వుంది కాబట్టి అప్పుడు చెపుదురుగాని.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- సరే.

## రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయములు

## (1) నియోజకవర్గాలలో అభివృద్ధి పనుల కోసం నిధులను విడుదలచేసే విషయం

Chairman:- Notice under Section 304 regarding release of funds for developmental works in constituencies.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, చాలా ముఖ్యమైన విషయాలు మన విధాన సభలో ఎప్పటికప్పుడు దాటవేయడం జరుగుతోందని మీకు మనవిచేస్తున్నాను. ఒకవైపు న్యాయస్థానాలు ప్రభుత్వంచేసే పనులన్నింటినీ విమర్శిస్తున్నాయి, వారు ఇచ్చే జి.ఓ. లను క్వాష్‌చేస్తున్నాయి. పోతే ప్రజాస్వామ్యంలో సామాన్య ప్రజానీకానికి అన్యాయం జరుగుతోందని ప్రజలందరూ అనుకొంటున్నారు. ఈ విధమైన వాతావరణం ఉండగా కేవలం డబ్బు కోసం, కేవలం కలవాళ్ళకోసం, సంపన్న వర్గాలకోసం ఈనాడు ప్రభుత్వం తన విధానాన్ని తాకట్టుపెట్టుకొనే దుర్వవస్థ వచ్చిందని సభ్యులందరికీ వేరుగా చెప్పనక్కరలేదు. ఒకవైపు చూస్తుంటే పాలకపక్షంలో ఏవిదమైన తంతు జరుగుతోందో మీకు తెలుసు. అవినీతి ఉందని వారి వర్గంలోనే, వారి శాసనసభ్యులే, వారి మంత్రివర్యులే, వారి గవర్నరే మాగ్రూపు ఎక్కువ బలంగా ఉందనే దుర్విధానానికి పాల్పడడం చూస్తే జనం నవ్వుతున్నారు. అంటే మాలో గ్రూపులు ఉన్నాయి, మీ గ్రూపుకంటే మా గ్రూపు బలమైంది, మా గ్రూపుకంటే మరో గ్రూపు బలమైంది అంటూ....

(అంతరాయము)

ఎక్కడికక్కడ గ్రూపులుగా విభజించుకొని ఈ రాష్ట్ర భవిష్యత్తును పంచుకుతినాలనే దుర్విధానంతో ఈ కాంగ్రెస్ పక్షం నడుస్తున్నదని మీద్వారా సవినయంగా మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మెడికల్ కాలేజీలకు సంబంధించి నిన్న గాక మొన్న జి.ఓ.ను పాస్‌చేసారు. దీని గురించి మంత్రివర్యులు, ప్రభుత్వం వారు ఏమి చెపుతారు?

శ్రీ ఎ. రాంబాబు:- అధ్యక్షా, ...

శ్రీ ఎన్.టి. రామారావు:- పేదవాళ్ళ సంగతి ఆలోచించు తమ్ముడూ. నీకోసం, నాకోసం కాదు ఈ అసెంబ్లీ. టి.డి.పి. ప్రభుత్వం వచ్చాక 1989 ఫిబ్రవరి 10వ తేదీన పేదలకు సామాజికపరమైన సంక్షేమం జరగాలన్న ఉద్దేశంతో రిజర్వేషన్ల విషయమై ఒక జి.ఓ.ను ఇష్యూచేసిన సంగతి మీకు తెలుసు. ఆ జి.ఓ. నెం. 62. దీనివల్ల వికలాంగులకు, ఎన్.సి.సి. అభ్యర్థులకు, మాజీ సైనికోద్యోగులకు, క్రీడాకారులకు, దేశ రక్షణకోసం

తమ ప్రాణాలను బలిపెడుతున్న జవాన్ల బిడ్డలు మొదలైనవారికోసం ప్రభుత్వం 4 పర్సెంట్ రిజర్వేషన్ కల్పించిందన్న విషయం అందరికీ తెలుసు. దురదృష్టవశాత్తూ ఈనాడు ప్రజాస్వామ్య మని చెప్పుకుంటూ, ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూ ప్రజల ఓట్లతో, సామాన్య ప్రజల మద్దతుతో ప్రభుత్వంలోకి వచ్చిన వీరు 1991 సెప్టెంబరు 16వ తేదీన ఏవిధంగా సిగ్గు లేకుండా ఈ జి.ఓ.ను జారీయేయడం జరిగిందని మీద్వారా అడుగుతున్నాను. నెం. 517 జి.ఓ.ను జారీచేశారు. ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ. చెల్లదని హైకోర్టువారు క్వాష్‌చేశారంటే ఏమొహంతో వీరికి అర్హత ఉందో ప్రజలను పాలించడానికి అని నేను మీద్వారా అడుగు తున్నాను.

(తెలుగుదేశం సభ్యులనుంచి చప్పట్లు)

ఇక రెండవది గౌరవనీయులైన అమాత్యశేఖరులు ఏదో చెప్పారు. కేంద్రం జారీచేసిన ఆర్డినెన్స్ విషయంలో మంగళవారంనాడు ఒక స్టేట్‌మెంట్ టేబుల్‌మీద పెడతామని అన్నారు. వారు స్టేట్‌మెంట్ పెట్టబోతూ వుండవచ్చు. అయినప్పటికీ మా బాధ్యతగా అడుగుతున్నాం. ఇంతవరకూ వారు స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. ఆర్డినెన్స్ విషయంలో ఎన్నో విధాలైన అపోహలు ఉన్నాయి. అందువల్ల ఆర్డినెన్స్ విషయంలో ప్రభుత్వపరమైన స్టేట్‌మెంట్ ఇవ్వవలసి వుందని ఈ సందర్భముగా గుర్తుచేస్తున్నాను. ఇంతకంటే అతి దారుణమైనది.... ఏమండీ, మీకు ప్రజలు ఓట్లు ఇవ్వడమేకాకుండా రాష్ట్ర భవిష్యత్తునంతా మింగమన్నార టండీ? జనప్రియ ట్రస్ట్ ఏమిటి సర్?....

(అంతరాయము)

మీరే చెప్పండి, నేను తరువాత మాట్లాడతాను. ఎవరు జనప్రియులు? బంధువులా?

Chairman:- I am giving chance only for discussing about the release of funds for developmental works in constituencies.

శ్రీ ఎన్.టి. రామారావు:- జనప్రియ!! ఎవరు వీరు? ఎవరు మన ప్రియులు? బంధువులు, కొడుకులు, తమ్ముళ్ళు! ఈ పేద ప్రజల సౌభాగ్యాన్ని కేవలం మీ కుటుంబ సొత్తు అయినట్టుగా తింటుంటే మేము ఒప్పుకోమని మనవిచేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యులనుంచి 'షేమ్' 'షేమ్' అని కేకలు)

వారికి సిగ్గు వుంటే చెప్పమనండి. ప్రజలు అడుగుతున్నారు. నిన్నకాకమొన్న 29వ తేదీన బంద్ ఏ విధంగా చారిత్రాత్మకంగా నిర్వహించబడిందో జ్ఞానంవుంటే ఒక్కసారి ఆలోచించండి. హైదరాబాద్–సికందరాబాద్ జంటనగరాలు స్మశానంగా మారాయే! అనాడు ప్రధానమంత్రిగారు వచ్చారే, ఏమి చూశారు ఈ శ్మశానంలో? ప్రభుత్వపరంగా ఏమి జరుగుతున్నదని ఈ

సభద్వారా అడుగుతున్నాను. ఆ 'జనప్రియ' ట్రస్ట్‌లో వీరి సతీమణి, వీరి సోదరుడు, వీరి సోదరుడి కుమార్తె, వీరి కొడుకు....

(అంతరాయము)

ఛైర్మన్:– రామారావుగారూ, 304 మీద మాట్లాడండి.

శ్రీ ఎన్.టి. రామారావు:– ఈ రాష్ట్రానికి లీడర్ ఆయన అని చెప్పుకొంటే నా తల సిగ్గుతో వంచుకొంటున్నానని మనవిచేస్తున్నాను. ఏమండీ, మీకు అధికారం ఇచ్చింది ఈ సొత్తు అంతా మన అబ్బ సొత్తు అయినట్టు మింగడానికటండీ? కాబట్టి ఈ జి.ఓ. ను విత్‌డ్రా చేయాలని అడుగుతున్నాను. ఇది ప్రజల కోరిక.

(అధికార పక్ష సభ్యులనుంచి 'చేయము')

శ్రీ ఎన్.టి. రామారావు:– ప్రజా ప్రతినిధులుగా మేము అడుగుతున్నాం. మొన్న 29వ తేదీన చారిత్రాత్మకమైన, ప్రశాంతమైన బంద్ నిర్వహించబడిదంటే దాని సంగతి ఏమిటి? ఈ జి.ఓ.ను విత్‌డ్రా చేయాలని నా తమ్ముళ్ళను అడుగుతున్నా. కాంగ్రెస్ వాళ్ళు అయినా నాకు తమ్ముళ్ళే.

(శ్రీ కె.వి. కొండారెడ్డి, శ్రీ ఎ. రాంబాబు మాట్లాడడానికి ప్రయత్నించారు)

ఈరకంగా చేస్తే ప్రజలకు ఏవిధంగా న్యాయంచేస్తారు, ఇదేనా ప్రజాస్వామ్యం అని అడుగుతున్నాను.

శ్రీ ఎ. రాంబాబు (రేపల్లె):– ఏమిటి సర్ ఇది?

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా,....

ఛైర్మన్:– విద్యాధరరావుగారూ, 304 క్రింద మాట్లాడనివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:– 304 అంశం చర్చిస్తాము. కాని మంగళవారంనాడు మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ తెప్పించుకొని దానిపైన స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ఆ స్టేట్‌మెంట్ ఎప్పుడు ఇస్తారు? ఈ జి.ఓ.పై ప్రభుత్వ స్పందన ఏమిటి? సుప్రీంకోర్టు ఇచ్చింది, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చింది, అనేక స్టే ఆర్డర్స్ వచ్చాయి. లేటెస్ట్‌గా జస్టిస్ భాస్కరన్ జడ్జిమెంట్ వచ్చింది. స్టేట్‌మెంట్ ఇస్తామని మంత్రిగారు సభలో హామీ ఇచ్చారు.

శ్రీ కె.వి. కొండారెడ్డి:– అధ్యక్షా,....

ఛైర్మన్:– కొండారెడ్డిగారూ, దయచేసి కోఆపరేట్ చేయండి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను ముందు తమద్వారా తెలుసుకొనడానికి ప్రయత్నం చేస్తున్నది ఏమిటంటే ఇప్పుడు గౌరవనీయులైన ప్రతిపక్షనాయకులు చేసిన ప్రసంగం దేనికి సంబంధించినది? ఏ రూలు క్రింద తమరు అనుమతించారు? నన్ను స్టేట్‌మెంట్ చేయమని కోరుతూ దానికి ఇదంతా ఇంట్రడక్షనా ఏమిటనేది తమరు ఎక్స్‌ప్లెయిన్ చేస్తే....

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– మంత్రిగారు తెలుసుకోవాలి.

Chairman:- I gave opportunity to speak only about release of funds for developmental works in constituencies for which Notice under Section 304 was given.

వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య):– స్టేట్‌మెంట్ చేస్తానని మొన్న 28వ తేదీన ఈ శాసనసభలో సభ ఎడ్జర్న్ కాబోయేముందు నేను చెప్పిన మాట వాస్తవం. తమరు నాకు సమయం ఇస్తే తప్పనిసరిగా స్టేట్‌మెంట్ ఇస్తాను. కాని దీనితో సంబంధం లేని ఈ ప్రసంగమంతా రికార్డులోకి పోవడం జరగకూడదు. ఏ రూల్ క్రింద తమకు అనుమతించారో తెలుసుకొంటేనే నేను స్టేట్‌మెంట్ చేయడానికి తయార్.

ఛైర్మన్:– 304 అంశంపై మాట్లాడేందుకు నేను రామారావుగారికి అనుమతిచ్చాను. కాని వారు మెడికల్ కాలేజీల మీద మాట్లాడుతున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:– వారిని స్పందించమనండి. రామారావుగారు మాట్లాడారు.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, రోశయ్యగారిది ఒక భాగం మాత్రమే. నేను లేవదీసిన మూడు పాయింట్లలో ఆయనకు సంబంధించిన పాయింట్‌కు ఆయనను సమాధానం చెప్పమనండి, చాలు. మిగతా పాయింట్స్‌కు కూడా సమాధానంరావాలి. నేను "జనప్రియ" సంగతి అడుగుతున్నాను. వారు ప్రజా సంక్షేమానికి కాకుండా ఈ సొమ్ము తమ స్వంత సొమ్ము అయినట్లుగా పంచుకొంటున్నారు. ఇక రెండవది రిజర్వేషన్స్‌ను ఎందుకు కేన్సిల్ చేశారు? ఇట్లాగే రిజర్వేషన్స్ మొత్తం తీసివేస్తారా?

ఛైర్మన్:– విద్యాధరరావుగారూ, రోశయ్యగారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:– తమరు టైం ఇస్తే స్టేట్‌మెంట్ ఇస్తామని వారు అంటున్నారు.

ఛైర్మన్:– ప్రస్తుతం 304 మీద మాట్లాడండి. స్టేట్‌మెంట్ ఈవేళ ద్యూ.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, నా సబ్మిషన్.....

ఛైర్మన్:– మిమ్మల్ని ఎలౌ చేయలేదు, మీరు చెప్పేది రికార్డ్‌లోకి పోదు.

(అంతరాయం)

నేను ఈవేళ స్టేట్‌మెంట్ చేయిస్తాను.

T1.10 శ్రీ టి. సీతారాం:– సబ్‌మిషన్‌కు అవకాశమివ్వవండిసార్.....
ఉ.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సింపుల్‌ఇష్యూ సార్.... దాని గురించి ఎస్యూరెన్సు ఇదివరకు యివ్వబడింది. ఫాక్ట్సు తెలుసుకుని, ఆర్డినెన్సుపై సభలో ఎస్యూరెన్సు ఇచ్చారు. ఆ మేరకు, ఆర్డినెన్సు మేరకు మీరు ఎలాంటి ఎస్యూరెన్సు పొసుకు యిస్తున్నారు?.....

ఛైర్మన్:– మంత్రిగారు స్టేట్‌మెంటు యివ్వడానికి రెడీగా వున్నాను అన్నారు. 304 బిజినెస్ అయ్యాక చెప్పుతాను అన్నారు. విగొ టు ది బిజినెస్... మీకు స్టేట్‌మెంటు ఇప్పిస్తాను....

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– స్టేట్‌మెంటు ఇప్పిస్తాను అని అన్న తరువాత... నలుగురు కలిసి మాట్లాడితె అసెంబ్లీ అవసరంలేదు. యు మస్టు హియర్ మి ఆల్‌సో.. అయాం నాట్ ఎలౌయింగు ఎనిబడి... రెజ్యూమ్ యువర్ సీట్స్... నా మాటమొదట వినండి?....

శ్రీ జి. ముద్దుకృష్ణమానాయుడు:– అధ్యక్షా.....

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:– మాధవరెడ్డిగారూ, యీ అలవాటు విడిచిపెట్టండి? మీరుసీట్లో కూర్చోమని చెప్పారు. నలుగురు మాట్లాడతామంటె ఎలా? రెండు, మూడు, నాలుగుసార్లు అన్నాను. ఇక్కడ, ఇందాక కూర్చున్న స్పీకర్‌గారు ఏమిచెప్పారు – స్టేట్‌మెంటు 304 అయిన తరువాత ఇప్పిస్తాను అన్నారు. బడ్జెట్‌కు వెళ్తున్నాను అన్నారు. అది స్టేట్‌మెంటు ఇది తప్ప మాట్లాడేది లేదు అంటె ఎట్లా? హౌ కెన్ యు ఫీల్ యిట్ యాజ్ యింపార్టెంటు? తప్పుకదా? మాకుయిప్పుడే కావాలి? యిప్పుడే తీసుకోవాలంటె ఎట్లా?.....

శ్రీ బి·వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ప్రభుత్వం ఒక శాసనసభ నియోజకవర్గానికి, 50 లక్షల రూపాయలు కేటాయిస్తూ తొలివిడతగా రూ· 25 లక్షలు···

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా···

శ్రీ టి· సీతారాం:– అధ్యక్షా····

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– నతింగ్ విల్ గో ఆన్ రికార్డు ఎక్సెప్టు 304 – యిద్దరు నిల్చోవడం – అది పనికి రాదు· 304 అయిన తరువాత ఇక్కడ కూర్చున్న స్పీకర్‌గారు యిప్పిస్తామన్నారు· రోశయ్యగారితో స్టేట్‌మెంటు ఇప్పిస్తానని చెప్పారు· ఏదైనా ఒకటే వినాలి··· అలాంటప్పుడు స్పీకరుగారు ఎందుకు? అసెంబ్లీ ఎందుకు? ఐ డోంట్ ఎలౌ ఎనిబడి··· అది, అసలు అడిగే అవసరంలేదు··· అడిగినప్పుడు స్టేట్‌మెంటు ఇప్పిస్తాను న్నారు· నేను అప్పుడే చెప్పాను – ఇక్కడ వున్నపేనల్ ఛైర్మన్‌గారు చెప్పారు – స్టేట్‌మెంటు ఇప్పిస్తానని· ఎప్పుడు తీసుకుంటారంటె, స్పీకర్‌గారికి అంత పట్టింపు వుండదా? అంత గట్టిగా అడిగే అవసరంలేదు· మళ్లీ చెప్పుతున్నాను – ఎప్పుడు అనేది మాకు తెలుసు – నేను యిప్పుడే మాట్లాడతాను· అయాం నాట్‌గోయింగ్ టు ఎలౌ ఎనీతింగ్ ఆల్‌సో··· యిట్ యీజ్ నాట్‌గుడ్···

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్·టి· రామారావు:– అధ్యక్షా····

మిస్టర్ స్పీకర్:– లీడర్ ఆఫ్‌ది అపొజిషన్ యీ విధంగా ఛాన్సు తీసుకోవడం మంచిది కాదు···

శ్రీ ఎన్·టి· రామారావు:– నేను చెప్పేది విని, మాకు ఏమి చెప్పుతారో చెప్పండి? మొన్న హౌసు ఎడ్జరన్ చేశారు····

(ఇంటరప్షన్)

మొన్న తమరు ఎడ్జరన్ చేశారు – వారు, గౌరవమంత్రివర్యులు····

మిస్టర్ స్పీకర్:– 304 కాగానే అన్నారు··· మీరు అడిగేది తెలుసు కాబట్టి, లీడర్ ఆఫ్‌ది అపొజిషన్‌కు అప్పీలు చేస్తున్నాను· ప్రతిసారికాకుండా···

శ్రీ ఎన్·టి· రామారావు:– వి ఫీల్ యిట్ యాజ్ ఎస్యూరెన్సు····

మిస్టర్ స్పీకర్:– యస్.... పదజాలం సరిగా లేకుండా, అన్‌పార్లమెంటరీ కాకుండా, కొన్ని పదాలు విడిచిపెడుతూ, మాట్లాడాలని, సభ్యులు తెలుసుకోవాలని మరొక్క సారి కోరుతున్నాను....

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– కాస్త భాషను కంట్రోల్‌చేయమనండి?.... మేము అదే భాషలో చెప్పగలము – తిట్టగలము....

శ్రీ టి. సీతారాం:– కంట్రోల్ హిజ్ వాయిస్ అల్‌సో.....

శ్రీ మహ్మద్‌జానీ:– చూసి ఊరుకోమంటారా ఏమిటి?....

శ్రీ టి. సీతారాం:– ఏమి చేస్తావోయ్....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– నతింగ్ విల్ గో టుది రికార్డు... జానీగారు కూర్చోండి... నౌ ది మేటర్ యీజ్ ఓవర్.....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– 41, 42 కింద యీ రెండు జీవోలలో కొన్ని గైడ్‌లైన్స్ ఇస్తూ, ఒక్కొక్క నియోజకవర్గానికి 50 లక్షలు విడుదల చేస్తున్నామన్నారు. దీనియొక్క నిధులు, విధులయొక్క విదులు ఏ రకంగా నిర్వహించాలి? ఖర్చుకు సంబంధించినంతవరకు ఒక జీవోలో స్పష్టంగా చెప్పారు. యీ విధులకు సంబంధించి ప్రభుత్వం చెప్పిన ప్రకారం బియ్యం రేటు పేదలకు యిచ్చేది, దానికి కూడా రూపాయిన్నర అదనంగా వేయించి దానికింద అయ్యే నిధులకు జమచేసి యిస్తామన్నారు. అభివృద్ధి కొసం యిస్తామనే అన్నారు. దీనిలో, జీవోలో నిర్దేశించిన ప్రకారం మేము నిర్వహించాలి. 50 లక్షల కింద 10 పర్సెంటు బోర్‌వెల్స్, గ్రామీణరోడ్లు, దీనితోపాటు మరమ్మత్తులు, కొత్తగా వేసే రోడ్లు, మూడు కమ్యూనిటీ హాల్స్, మూడు మురుగుకాలువలు, మారుమూల గ్రామప్రాంతాలలో అభివృద్ధి, ఇరిగేషన్ అదేవిధంగా, మంచినీటి సరఫరా పథకాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రైమరీ పాఠశాలలు, 55 పర్సెంటు 65 పర్సెంటు ఎస్.సి., ఎస్.టి., బి.సి., వారి అభివృద్ధి కోసం, దానితోపాటు 8 ట్యూబ్‌వెల్స్, ఎ.పి.ఎస్.యి.బి, కరెంటు, బలహీనవర్గాలకు యిచ్చేది, వివరిస్తూ దానితో పాటు కోళ్ల పరిశ్రమ, యిట్లా దాదాపు 13 ఐటమ్స్ యిచ్చారు యిందులో... ఒక బోరు ఎంత వుంటుంది? యిది మొత్తం సర్వస్వం అన్నట్లుగా వుంది. ఇలా, ఏ రకమైన అభివృద్ధి దాల్చబోతోంది అర్థంకాక? ఒక్కొక్క నియోజకవర్గంలో ఇళ్లు కూడా దీని కింద పెట్టారు. 5 మండలాలు, 8 మండలాలు ఒక్కొక్క నియోజకవర్గములో వున్నాయి. ఒక నియోజకవర్గంలో కనీసం రెండు యిల్లు యిస్తే దానికి 20 లక్షల రూపాయలు కావాలి అంటే, యిళ్లకే 20 లక్షలు పోతాయి. గ్రామంలో వుండె రోడ్లను బాగుచేయాలంటే, ఒక్క గ్రామానికే 5 లక్షలు అయినా

గ్రామంలో వున్న ఇంటర్నల్‌రోడ్లు బాగుపడవు. ఒక్క బోర్‌వెల్ 20 వేలు అవుతుంది. 5 మండలాలలో కలిపి వంద లేదా 150 గ్రామాలదాకా వుంటే ఈయొక్క కేటాయించిన రూ. 50 లక్షలు 10 గ్రామాల అభివృద్ధికి కూడా సరిపోవు. రిపోవు. ఈ అభివృద్ధి పథకం శాసన సభ్యుని భ్రష్టు పట్టించే విధంగా, శాసనసభ్యున్ తలప్ని వున్న వెంట్రుకలను పీకి పారవేసే పద్ధతిలో వుందే తప్ప. నియోజకవర్గం యొక్క అభివృద్ధికి ఏ రకంగాను ఉపయోగపడేది కాదు. అభివృద్ధి పేరుతో పేద వారి కడుపు కొట్టి మిగిలించిన బియ్యం డబ్బునుండి రూ.50 లక్షలు కేటాయించి, యిదే సర్వస్వం, యిదే అభివృద్ధి అని చెప్పినట్లయితే, ఇంతకంటే మోసం, యింతకంటే నేరం మరొకటి లేదని తమరి ద్వారా మనవి చేయదలచుకున్నాను.

కమ్యూనిటీ హాల్స్, స్కూల్స్ విషయం కూడా యిందులో పేర్కొన్నారు. ఒక ప్రైమరీ స్కూలు కట్టాలంటే కనీసం రూ. 60 వేలయినా కావలసి వుంటుంది. ఒక కమ్యూనిటీ హాలు కట్టాలంటే పెరుగుతున్న ధరల ప్రకారం కనీసం రూ. 80 వేలయినా కావలసి వుంటుంది. మంచినీటి పథకం విషయం తీసుకున్నప్పుడు మినీ పబ్లిక్ వాటర్ సప్లయ్ స్కీముకు కనీసం రూ. 6 లక్షలు కావాలని వుంటుంది. పబ్లిక్ వాటర్ సప్లయ్ స్కీమ్సుకు రూ. 13 లక్షల దాకా యిచ్చినా చాలదు. రూ. 100 కోట్లు, రూ. 100 కోట్లు కావలసిన నియోజక వర్గానికి కేవలం రూ. 50 లక్షలు కేటాయించి, ఇదే సర్వస్వం అని చెప్పడం, ఇంతకంటే దారుణం మరొకటి లేదని తమద్వారా మనవి చేయదలచుకున్నాను. అంతేకాకుండా ఇందులో ఏవో కమిటీలు కూడా వేస్తారట. ఆ కమిటీలో బలహీనవర్గాలు, యస్.సి.లు, వీరితోబాటు ప్రజాసేవకు సంబంధించిన సంఘసేవా కార్యకర్త కూడా వుంటారట. ఇక ఈ కమిటీలు ఏరకంగా వుంటాయో చెప్పవలసిన పని లేదు. ప్రభుత్వం వారు గతంలో భూమికి సంబంధించిన ఎస్సైన్‌మెంట్ కమిటీలు వేశారు.

అధ్యక్షా, ఏ మంత్రిగారు సమాధానం చెబుతారో అర్థం కావడం లేదు. ఎవరూ నోట్ చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్:– ఆర్థికమంత్రిగారు నోట్ చేసుకుంటున్నారు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, వారు నోట్ చేసుకుంటున్నందుకు ధన్యవాదాలు తమరు చెప్పమంటే చెబుతాను. గ్రూప్ మీటింగ్స్ నడవడం మంచిది కాదు అని చెప్పడం నా వుద్దేశం. కమిటీల స్వరూపం ఎలా వుంటుందనే దానికి ఒక ఉదాహరణ చెబుతాను అధ్యక్షా. ఎస్సయిన్‌మెంట్ కమిటీలను వేశారు. న్యాయంగా, ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం, ఈ ప్రభుత్వానికి వాటిలో నమ్మకం, విశ్వాసం ఏమాత్రమైనా వుంటే – నామమాత్రం కూడా లేవనుకోండి – ఈ విధంగా చేయదు. శాసనసభలో ఈ విషయంలో చర్చించిన సందర్భంలో కొన్ని విషయాలను మేము పేర్కొనడం జరిగింది. తమద్వారా శాసన సభకు, ప్రజలకు కొన్ని విషయాలను తెలుపదలచుకున్నాను. ఒక్కొక్క నియోజకవర్గం నుండి ఐదుగురు, ఆరుగురు కాంగ్రెస్ కార్యకర్తలను తప్ప, ఏ ఒక్కరినీ కూడా ప్రతిపక్షాల కార్యకర్తలను తీసుకోలేదు. ఇది యదార్థమైన విషయం. ఆనాడు రెవిన్యూ మంత్రిగా వున్న గౌరవనీయులు సమరసింహారెడ్డిగారు ఎక్కడైనా పోటీ చేసిన వారికి ఇంత

శాతం ఓట్లు అని నిర్దేశించిన దాని ప్రకారం వస్తే, అట్లాంటి చోట అవకాశం యిస్తామని అన్నారు. కానీ యివ్వలేదు. ఈ కమిటీలు ఏ రకంగా పని చేస్తాయి? ఈనాడు సమ్మతి, అసమ్మతి అని వర్గాలు ఏర్పడ్డాయి. అందులో పోటీ చేసే వాడు మన వాడు అయితే ఫరవా లేదని ఎకపక్షంగా తీసుకోవడం, అందులో కూడా వారిలో వారికి సిగపట్లు, గుద్దులాటలు వచ్చే ప్రమాదం వుంది. ప్రతిపక్ష పార్టీలు వున్న చోటయివి పూర్తిగా పని చేయడానికి వీలు లేని పద్ధతుల్లో కమిటీలు వేసి, వాటిని ఫంక్షన్ చేయకుండా చేసే పరిస్థితి యిందులో యిమిడి వుంది. ప్రత్యేకించి ప్రభుత్వాన్ని అడిగేది ఏమిటంటే, ఈ జీవో ప్రకారం బియ్యంలో మిగుల్చుకొని నిల్వ చేసిన డబ్బు మాత్రమే కాకుండా, రెగ్యులర్ బడ్జెట్ ద్వారా కూడా ఈయొక్క నియోజకవర్గాల అభివృద్ధికి వేరే కేటాయింపులు చేస్తున్నారా? ఆ కేటాయింపును గురించి జీవోలో ఒక్క మాట కూడా లేదు. ఇప్పటికే డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డులు వున్నాయి అధ్యక్షా. ప్లానింగ్ బోర్డులు ఏమి చేస్తాయి? వాటి విధానాలు ఏమిటి? మా జిల్లాలో డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డులు పని చేయడం లేదు. ఈ ప్రణాళికా బోర్డు సమావేశం జరిగి దాదాపు సంవత్సరం అయింది. 6 నెలల క్రింతం గౌరవ మంత్రిగారు సమరసింహారెడ్డి గారు మా జిల్లాకు వచ్చినప్పుడు ఈ విషయం అడిగాను. అక్కడ ఏమి జరుగుతోందో అడిగే దిక్కులేదు. జిల్లా మంత్రిగారికే సర్వస్వం అప్పచెప్పారు. అయిన చెప్పిందే రూలు. పరిస్థితి ఆ విధంగా వుంది. మీరు ఈ నియోజక వర్గాల కొరకు బియ్యంలో ఆదా చేసిన డబ్బు నుండి రూ. 50 లక్షలు కేటాయిస్తూ, అందులోనే ఇళ్లు, ఫిషరీస్, కోళ్ల పరిశ్రమలు, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ యొక్క కార్యక్రమాలు, మొత్తం 13 ఐటమ్స్ పెట్టి, సర్వస్వం ఇందులో నుండే చేయమనడం, అది ప్రజలను మోసం చేయడమే అవుతుంది. ఇప్పటికే నియోజకవర్గానికి వెడితే ప్రజలు అడుగుతున్నారు" ఎం.ఎల్.ఏ.గారూ, రూ. 50 లక్షలు వచ్చాయట గదా. అందులో మా ఊరి వాటా ఎంత" అని. మీరు గ్రూప్ రాజకీయాలను పరిష్కారం చేయడం కోసం, అందులో భాగంగా ఈ విధంగా కేటాయించారేమోనాకు తెలియదు. కానీ ఇది నియోజకవర్గాల అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడదు. ప్రభుత్వం దీన్ని ఉపసంహరించుకోవాలని. యిది మాకు వద్దని, జిల్లా ప్రణాళికా బోర్డుల ద్వారానే ఖర్చు చేయాలి తప్ప ఈ రకంగా చేయడం వల్ల నిధుల దుర్వినియోగం జరగడం తప్ప గ్రామాల అభివృద్ధి జరుగదని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం దీన్ని కూలంకషంగా పరిశీలించాలని, ప్రభుత్వం వెంటనే దీన్ని వాపస్ తీసుకోవాలని కోరుతున్నాను. దీన్ని పూర్తిగా తిరస్కరించాలని యిక్కడ వున్న సమ్మతి, అసమ్మతి వర్గాల శాసనసభ్యులకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇది మాకే కాదు, మీకు వర్తిస్తుంది. ఈ కమిటీల వల్ల మీలో మీకు సమ్మతి, అసమ్మతి పేరుతో తగాదాలు వస్తాయి. జనాలు మనలను వేధిస్తారు. ఇది పూర్తి అభివృద్ధి నిరోధకమైనదని చెబుతూ, దీన్ని ఉపసంహరించుకోవాలని, ప్రణాళికా బోర్డు ద్వారానే నిధులను ఖర్చు చేసే పరిస్థితి వుండాలని తమ ద్వారా మనవి చేస్తూ, ప్రభుత్వం దీన్ని వాపస్ తీసుకోవాలని కోరుతూ ఈ అవకాశం కల్పించిన తమకు ధన్యవాదాలను సమర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, గత మార్చి నెలలో శాసనసభ సమావేశాలు జరిగాయి. ఆ సందర్భంగా మనందరికీ హామీ యిచ్చారు రూ. 50 లక్షల చొప్పున

నియోజకవర్గానికి యిస్తాము అని. మరలా శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి, శాసనసభలో ఆ విషయం చర్చకు వస్తుంది కాబట్టి దాన్ని ఎవాయిడ్ చేయడానికి 12వ తేదీనాడు ఈ జీవో యిచ్చారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుండే గత 5 నెలల్లో ఎందుకు ఖర్చు చేయలేదో చెప్పమనండి. మా కొలీగ్ ఆల్‌రెడీ పాయింట్ అవుట్ చేసినట్లు యిది ప్రమాదకరమైన జీ.వో. ఎం.ఎల్.ఏ.కు ఏ–రకంగా కూడా గౌరవం తెచ్చే జీ.వో. కాదు. రూ. 50 లక్షలు యిచ్చారు కాబట్టి జనం పొద్దున్న నుండి మన దగ్గరే కూర్చుంటారు. మీరు స్పీకర్‌గా వున్నా మంథని శాసనసభ్యులే. ప్రజలు మీదగ్గరకు కూడా తప్పకుండా వస్తారు. డి.ఆర్.డి.ఎ. మార్జిన్ మనీ కావాలనీ, విలేజ్, ఖాదీ ఇండస్ట్రీస్ విషయంలో మార్జిన్ మనీ కావాలని, హౌసింగ్ సబ్సిడీ కావాలని అడుగుతారు. రూ. 50 కోట్లు యిచ్చినా కూడా ఎం.ఎల్.ఏ బ్రతికే సమస్యే లేదు. పైగా నలుగురు మెంబర్స్‌తో కమిటీ వేస్తామని అన్నారు. నేను వీకర్ సెక్షన్స్ కమిటీ విషయంలో వ్యతిరేకిని కాదు. కమిటీల ద్వారా మరలా ఎం.ఎల్.ఏ మీద పెత్తనం వుంటుంది. అధ్యక్షా, ఈ కమిటీ వద్దు. ఈ కమిటీని స్క్రాప్ చేయాలి. కమిటీని వేసే జీవోను రద్దు చేయాలి. Planning Boards are there – they should function. ప్లానింగ్ బోర్డ్స్ ద్వారా డబ్బు ఖర్చు చేయించండి. ప్రతి నియోజకవర్గంలో రూ. 50 లక్షలు పెట్టేది, ఇది పూర్తిగా మోసమండీ. మీరు ఇది గుర్తించి, మా రక్షణకు రావాలి. బియ్యం ద్వారా సేవ్ చేసిన డబ్బు రూ.150 కోట్లు అని చెప్పారు. It is more than Rs. 450 crores as far as my knowledge goes. బియ్యం క్వాంటిటీ 25 కిలోల నుండి 16 కిలోలకు తగ్గించారు. రెండున్నర రూపాయల నుండి మూడు రూపాయలకు ధరను పెంచారు. మరలా పెంచబోతున్నారు. ఈనాడు కేంద్రప్రభుత్వం వడ్ల మద్దతు ధరను పెంచుతున్నట్లు పేర్కొంది. అసెంబ్లీ సమావేశాలు అయిన తరువాత బియ్యం ధరను పెంచుతారని చెబుతున్నాను. పేద ప్రజల నోళ్ళు కొట్టి అదా చేసిన డబ్బు ఎం.ఎల్.ఏ.లకు యిచ్చి కాన్‌స్టిట్యుయేన్సీలో ఖర్చు చేయండని చెబుతున్నారు. దీనిలో 15 శాతం హౌసింగ్ కొరకు అని చెప్పారు. మాకు ఇంతకుమునుపే యిచ్చిన హౌసింగ్ ఏమి చేస్తారు? మాకు నియోజకవర్గానికి 271 ఇళ్ళు యిచ్చారు. చీఫ్ మినిష్టర్‌గారు దయతో మరొక 75 ఇళ్ళు యిచ్చారు. దానికి రూ. 24 లక్షలు ఖర్చవుతుంది. సబ్సిడీ యివ్వాలి కదా. ఈ ప్రభుత్వం మోసం చేస్తూ వుంది. గారడీ చేస్తూ వుంది. హౌసింగ్ స్కీమ్ యొక్క డబ్బును వెనక్కు లాగుకొని హౌసింగ్‌కు మీరే పెట్టుకోండి అని అన్నప్పుడు, హౌసింగ్ స్కీమ్‌కు రూ. 24 లక్షలు ఖర్చయినట్లయితే అందులో రూ. 12 లక్షలు సబ్సిడీ మనమే యివ్వవలసి వుంటుంది. చీఫ్ మినిష్టర్‌గారు కూడా యిదే విధంగా సబ్సిడీ యివ్వవలసి వుంటుంది. వీకర్ సెక్షన్స్ హౌసింగ్ కాలనీ కొరకు ఈ కేటాయించిన రూ. 50 లక్షల నుండి పెడదామంటే, గతంలో హౌసింగ్ స్కీము ఏదయితే వుందో దాన్ని రద్దు చేసినట్లేనా? పూర్వం వున్న హౌసెస్ యాజ్ యిట్ ఈజ్ యిస్తామని వాటితోబాటుగా అదనంగా ఈ డబ్బు యిస్తామనీ చెప్పవలసిందిగా కోరుతున్నాను. 200 ఇళ్ళకంటే ఎక్కువ యివ్వడానికి వీలులేదని సీలింగ్ పెట్టారు. నా కాన్‌స్టిట్యుయెన్సీలో 70 పంచాయతీలు వున్నాయి. పంచాయతీకి మూడు ఇళ్ళు కూడా రావు ఈ సీలింగ్ ప్రకారం. ఈ సీలింగ్ ఏమిటండీ? ఇది అనవసరమైన వ్యవహారంగా నేను భావిస్తున్నాను. ఇది మోసపూరితమైనటువంటిదిగాను, ఎం.ఎల్.ఏ.లకు యిచ్చిందిపెట్టడం

కోసం పెట్టిన జీవోగా నేను భావిస్తున్నాను. ఈ పద్ధతిలో వున్న ఈ జీవోను విత్‌డ్రా చేసి ప్లానింగ్ బోర్డుకు డబ్బును అప్పచెప్పి, ఆ కాన్స్టిట్యుయెన్సీ అభివృద్ధికి బోర్డుల ద్వారా ఖర్చు చేసే విధానం పెట్టాలి. డి.ఆర్.డి.ఏ. ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్, హౌసింగ్, ప్రభుత్వ పథకాలు, యివన్నీ కూడా యధాతధంగా నడవాలి. డబ్బుకు ఈ విధంగా లింకు పెట్టి మోసం చేసే పరిస్థితి వుండకూడదని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(బెల్)

మీరు యిదే విధంగా చేస్తే మేము మా మాట తరువాత చెబుతామని విజ్ఞప్తి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, గత సంవత్సరం ఈ ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యం తీసివేసి మూడు రూపాయలకు కిలో బియ్యం చేసిన సందర్భంలో, ఆ మిగులుబాటు డబ్బంతా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఆయా నియోజవర్గాల అభివృద్ధి కోసం ఖర్చు చేస్తామన్న ఈ ప్రభుత్వం, ఈ రోజు వచ్చిన జీవోను బట్టి చూస్తే 'మని పూసి మారేడు కాయ' చేస్తున్నట్లుగా కనబడుతోంది. గతంలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను అట్టడుగున వున్న హరిజన, గిరిజన, బలహీన వర్గాల కోసం చేపట్టడం జరిగిందో, అవే కాకుండా అదనంగా సంక్షేమ కార్యక్రమాలను చేపడతామని చెప్పిన ఈ అబద్ధాలకోరు ప్రభుత్వం కేవలం గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల కోసం మాత్రమే ఈ డబ్బును వినియోగించడం సిగ్గుచేటు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం – అధ్యక్షా తమకు కూడా తెలుసు – యన్.టి. రామారావుగారి నాయకత్వంలో నియోజకవర్గానికి 500 నుండి 600 దాకా ఇళ్ళను కేటాయించడం జరిగింది. ఆ ఘనత వారికే దక్కింది. ఈనాడు ఒక్కొక్క నియోజకవర్గానికి రూ. 50 లక్షలు మాత్రమే కేటాయించారు. అందులో 15 శాతం ఇళ్ళ కొరకు సబ్సిడీ యిస్తారు. అంటే 200 కంటే మించి ఇళ్ళను కేటాయించే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు అని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా....

మిస్టర్ స్పీకర్:– కొంచెం స్లోగా మాట్లాడితే అందరికీ అర్థం అవుతుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఇందులో 10 శాతం డ్రైనేజెన్ కొరకు అని చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమాలన్నింటినీ చేపట్టింది. అంతే కాకుండా హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు, వారి అవసరాలను తీర్చడానికి, వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధంగా చేయడానికి గతంలో యస్.టి. ఫైనాన్స్ కార్పొరేషన్, బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్, యస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్, వీటి ద్వారా డి.ఆర్.డి.ఏ మొదలగు స్కీములకు మార్జిన్ మనీ, సబ్సిడీ యిప్పించి కార్యక్రమాలను చేపట్టారు. ఈ ప్రభుత్వం నియోజకవర్గానికి 50 లక్షల రూపాయలు యిస్తోంది. అందులోనే మార్జిన్‌మనీ, సబ్సిడీ, హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు కేటాయించడం చాలా విచారించదగ్గ విషయమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గతంలో అట్టడుగున వున్న

హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు, వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడేలా చేయడానికి, వ్యవసాయదారులు వ్యవసాయం చేసుకుంటున్నప్పటికీ, కుటీర పరిశ్రమలను నెలకొల్పుకొని ఈ వృత్తులను చేసుకోవడానికి, ప్రభుత్వం సబ్సిడీ, మార్జిన్‌మనీ యివ్వడం జరిగింది. ఈనాడు నియోజకవర్గానికి రూ. 50 లక్షలు అంటే, అట్టడుగున వున్నటువంటి, హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మా ప్రభుత్వ హయాంలో 'గ్రామోదయ' స్కీము ద్వారా మండలానికి 45 మంది యువకులకు చొప్పున నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పన చేయడం జరిగింది. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేయడం జరిగింది. ఈనాడు ఈ సంక్షేమకార్యక్రమాలన్నింటినీ చేపట్టడానికి బడ్జెట్ లేని పరిస్థితి ఏర్పడిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా మిగతా 10 శాతం డబ్బుతో ఎన్నో కార్యక్రమాలను చేపట్టడానికి యిందులో రూపకల్పన చేయడం జరిగింది. ఏవయితే కాలువలు, రిపెయిర్స్, పెండింగ్ వర్క్స్, స్పిల్‌వోవర్ వర్క్స్, రోడ్లు బాగు చేయడానికి, వీటన్నింటి క్రింద 10 శాతం కేటాయించడం జరిగింది. ఈయొక్క నియోజకవర్గాలు అభివృద్ధి చెందడానికి, నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, అట్టడుగున వున్న హరిజన, గిరిజన, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ఈ జీవో ఏ మాత్రం ఉపయోగపడదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వాన్ని ఒక విషయం అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం అదనంగా ఈ డబ్బును కేటాయించడం జరుగుతోందా, లేక గతంలో కేటాయించిన దానిలో భాగంగానే ఈనాడు కేటాయించడం జరుగుతోందా అని అడుగుతున్నాను. ఈ జీవో వల్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కుంటుపడుతున్నాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కుంటుపడిపోవడమే కాకుండా, మట్టిలో కలిసిపోయే పరిస్థితి ఏర్పడింది. కమిటీ సభ్యులను వేశారు. ప్రభుత్వం తమ కార్యకర్తలను సంతృప్తిపరచడానికి, పదవులు యివ్వడానికి మాత్రమే నియోజకవర్గ స్థాయిలో కమిటీలను వేశారు. నలుగురు మెంబర్స్‌ను వేయడం జరిగింది. దురదృష్టం ఏమిటంటే 'చేటలో తౌడును పెట్టి కుక్కలకు పంపినట్లు' చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. రేపు కమిటీల ద్వారా ఏమి న్యాయం చేయగలుగుతారో ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను. వాస్తవం చెప్పాలంటే శాసనసభ్యులు అమాయకులు అనుకుంటోంది ఈ ప్రభుత్వం. గతంలో ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను కూడా మర్చిపోయారు. ప్రజలకు ఏవయితే ఆశలు చూపారో అవన్నీ కూడా మర్చిపోయారు. ఈరోజు శాసనసభ్యులను కూడా మోసపూరితమయిన జీ.ఓ. ఇచ్చి మోసపుచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. నిజంగా చెప్పాలంటే ఈ రోజు కాంగ్రెసు పార్టీలో ఉన్న శాసనసభ్యులకు ఏమీ తెలియదు కొత్తగా వచ్చారన్నట్లుగా అనుకుంటున్నారేమో ముఖ్యమంత్రిగారు. రూ. 50 లక్షలు నియోజకవర్గానికి ఇస్తున్నారు. కానీ వాస్తవానికి ఆ ముఖ్యమంత్రి ఎప్పుడూ ప్రజలచేత ఎన్నుకోబడిరాలేదు. ప్రజల సమస్యలు ఏమీ తెలియదు. నియోజకవర్గంలో పర్యటిస్తున్నప్పుడు ఎన్ని సమస్యలు ఉంటాయో తెలియదు కాబట్టి ఈ జీ.ఓ.ను విడుదల చేయడం జరిగిందని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. ఈ జీ.ఓను వెంటనే రద్దు చేయాలి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలో ప్లానింగ్ బోర్డులు ఏర్పాటు చేసి క్రూషియల్ బ్యాలెన్స్

అయితేనేమి, ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలన్నీ కూడా ప్లానింగ్ బోర్డుల ద్వారా మంజూరు చేయడం జరిగింది. అవి ప్రజలకు అందించడం జరిగింది. అదే విధంగా ఈరోజు ఇచ్చే నిధులు కాకుండా అదనంగా ఇచ్చి ప్లానింగు బోర్డు ద్వారా నిధులను మంజూరు చేయించి గ్రామీణాభివృద్ధి, నియోజకాభివృద్ధి జరపాలని అడుగుతున్నాను. అట్టడుగున ఉన్న హరిజన, గిరిజన, బలహీనవర్గాల సంక్షేమం కోసం పని చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే ఈ జీ.ఓ. రద్దు చేసి ఈ నిధులను ప్లానింగు బోర్డుకు కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండు చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, ఈ రూ. 50 లక్షలు నియోజకవర్గానికి అని గత వోటాన్ ఎకౌంట్ బడ్జెటులో చూపించడం జరిగింది. వోటాన్ అకౌంటులో ఇది ప్రత్యేకమయిన కార్యక్రమం అనీ వోటాన్ అకౌంట్ బడ్జెటు యొక్క ప్రత్యేకత ఇది అనీ కూడా మంత్రిగారు చెప్పడం జరిగింది. దాని తరువాత మళ్లీ ఇంతవరకూ జీ.ఓ. ఇవ్వకుండా ఈ సమావేశాలు ప్రారంభం అయ్యే ముందు ఈ జీ.ఓ. ఇచ్చారు. ఆ జీ.ఓ. ఇవ్వడంలో ప్రభుత్వం బాధను అర్థం చేసుకున్నాను. ప్రభుత్వం దివాళా తీసింది. ప్రభుత్వం వనరులు సమీకరించుకునే పరిస్థితి లేదు. అసమ్మతితో కృంగి కృశించి పోతున్నారు. పరిపాలన మళ్లీ రెండు సంవత్సరాలు చేస్తే దానికి నిధులు లేవు కాబట్టి ఈ రూ. 50 లక్షల నిధులూ ఏ విధంగాన్నైనా ఖర్చు చేయకుండా కూర్చోవడానికి ఈ జీ.ఓ. తీయడం జరిగింది. ఆ అధికారి ఎవరో కానీ ఆ సూత్రధారి ఎవరో కానీ జీ.ఓ.లో ఉన్న అంశాలనూ ఆ పేజీలను చూస్తుంటే బడ్జెటు డాక్యుమెంటు కన్నా ఎక్కువ ఉంది. ఆ జీ.ఓ తీసి ఈ నిధులు ఖర్చు పెట్టకుండా చాలా జాగ్రత్త పడ్డారు. రాజ్యాంగ బద్ధంగా ఈ జీ.ఓ చెల్లదనీ అభివృద్ధి ప్లానింగు బోర్డులున్నాయి కాబట్టి వాటి మీద మళ్లీ పెత్తనం చేసే విధంగా ఇటువంటి జీ.ఓ. తీయడం రాజ్యాంగ బద్ధం కాదు కాబట్టి దీనిని వెంటనే ఉప సంహరించుకోవాలని మనవి చేస్తున్నాను. ఇంకో విషయం ఏమంటే ఎం.ఎల్.ఏ.లను ప్రలోభానికి గురి చేసే విధంగా ఈ చర్య తీసుకున్నట్టుగా చాలా స్పష్టం అవుతోంది. ఈ జీ.ఓ. వల్ల శాసనసభ్యులను ప్రలోభానికి గురి చేస్తారనే అపవాదు మేము అనుభవిస్తున్నాము. ఈ రూ. 50 లక్షలు ఎం.ఎల్.ఏ.లకు ఇచ్చారంటే అవి వారి జేబులోకో లేక వారి అకౌంటులోకో పోతుందన్న అభిప్రాయం ప్రజలలో ఉంది. ప్రజలు వచ్చి మమ్మల్ని అడుగుతున్నారు. అయ్యా ఆ డబ్బులు ఏ బ్యాంకులో ఉన్నాయో చెప్ప మంటున్నారు. అంతే కాదు రూరల్ ఏరియాలో ఉన్న కొంతమంది బ్యాంకర్స్ కూడా అడుగు తున్నారు. ఆ డబ్బు వస్తే మా బ్యాంక్స్‌లో డిపాజిట్ చేయమంటున్నారు అది చాలా బాధాకరమయిన అంశం.

గత శాసనసభలో అధ్యక్షా తమరితో కూడా ఒక పొరపాటు చేయించారు. ఈ ప్రభుత్వం ఎవరినీ కూడా సక్రమంగా ఉంచదు. ఎం.ఎల్.ఏ. లకు ఇళ్ల స్థలాలు రూ.50 లక్షల రూపాయలు ఇస్తున్నారు – వోటు వేసి మా ప్రజలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని అంటే ఇక్కడ ఇళ్లు తీసుకుంటూ, రూ. 50 లక్షలు తీసుకుంటున్నారన్న అపవాదు ఉంది. చిరాన్ ప్యాలెస్, యూసఫ్‌గూడాలో కొంతమంది ఓపెన్ ల్యాండ్‌ను ఎంక్రోచ్

చేసారట. ఎందుకు ఎంక్రోచ్ చేసారని అక్కడున్న పోలీసులు అడిగితే ఎం.ఎల్.ఏ.లకు చేసారు కదా వాళ్ళురాలేదు కాబట్టి వారి భూమిని మేము అక్రమించుకుంటే ఏమిటి అన్న ప్రశ్న అడిగారట. ఇటువంటి సమస్య లేవనెత్తి శాసన సభ్యులకున్న గౌరవాన్ని తీసివేసారు. ఈ జి.ఓ. వల్ల ఇంకొక అనర్థం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కరీంనగర్ జిల్లాలో రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం తీసుకున్నారు. శాసన సభ్యులు చూపించిన కార్య క్రమాలను తీసుకుని దానిని ప్లానింగు బోర్డులో సమీక్షించి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అప్రూవల్‌తో ఈ చర్య తీసుకోవడం జరిగింది. దాని వల్ల కొన్ని జిల్లాలో కొంతమంది శాసన సభ్యుల ఇంటరెస్టుతో రక్షిత మంచినీటి పథకాలు తీసుకుందామనుకుని ఓవర్ హెడ్ ట్యాంక్స్ కట్టించారు. ఇంకో నియోజకవర్గంలో హరిజన కమ్యూనిటీ హాల్స్, ఇంకో నియోజకవర్గంలో చెక్ డ్యామ్స్ కట్టించారు. నేటిపారుదల వసతి కోసం ఇవన్నీ చేసి ఈ డబ్బును ఉపయోగించుకోవాలన్నా అవకాశం లేదు. ఇంతవరకూ నిర్మించిన చెక్ డ్యామ్స్‌కు మళ్ళీ మెయిన్టెనెన్సు ఇవ్వాలన్నా దాని సోర్స్ పూర్తి చేయాలన్నా దీని వల్ల కాదని స్పష్టంగా తెలుసు. రోజ్‌గార్ నిధులు ఇవ్వడం వల్ల చాలామంది సర్పంచులు సస్పెండయ్యారు. రోజ్‌గార్‌లో ఉన్న నిబంధనలకు అనుగుణంగా ఏ సర్పంచ్ కూడా రాష్ట్ర ప్రభుత్వంలో కార్యక్రమాలు నిర్వహించలేదు. ఈనాడు ఎం.ఎల్.ఏ.లకు కూడా ఉరితాడు పెట్టడానికి ఈ కార్యక్రమం పెట్టారు. ఎన్.ఆర్.ఇ.పి., ఆర్.ఎల్.ఇ.పి. పనులే కాదు, ఒక చిన్న ఊరి నుంచి మరొక చిన్న ఊరికి కావలసిన రోడ్లు ఏ పథకం క్రింద తీసుకునేవసతి లేదు. 1983 లో స్కైక్లోన్ వచ్చినప్పుడు కొన్ని పనులు చేపట్టిన దానికి ఇప్పటికి బాకీలు చెల్లించలేని దుస్థితిలో దీనిని ఎలాంటి జాప్యం చేయకుండా శాసనసభలో చర్చకు వచ్చింది కాబట్టి దీనిని మరో 6 నెలలు పోస్ట్‌పోన్ చేయడానికి మళ్ళీ ఇంకొక జీ.ఓ. తీసి డబ్బు మిగుల్చుకునే దానికి ప్రయత్నం చేయకుండా వెంటనే ప్లానింగుబోర్డులో పెట్టి ఎం.ఎల్.ఏ. ల నామినేషన్స్ ప్రాధాన్యత ఇట్టి, ఎం.ఎల్.ఏ.ల సూచనల మేరకు ఈ వర్క్ తీసుకోండి. కలక్టరు స్క్రూటినీ ఉండాలి. ఛీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ స్క్రూటినీ ఉండాలి. దీనిలో దుర్వినియోగం కానీ పక్షపాతం కానీ చూపించే అవకాశం లేదు. ఈ రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్‌కు ఏ నిబంధనలు రూపొందించిందో ఆ నిబంధనలనే వర్తింప చేసి ఈ డబ్బును వెంటనే ప్రణాళికా బోర్డుకు కేటాయించాలనీ, ఈ జి.ఓ. ను ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, మొత్తం మీద ముఖ్యమంత్రి జనార్థనరెడ్డిగారు జగన్నాటకం మాత్రం ఆడారు. మామూలు సామెత ఏమంటే ఒక దెబ్బకు రెండు పిట్టలు అన్నారు. ఇప్పుడు ఒక దెబ్బతో 4 పిట్టలు అన్నట్లుగా ఉంది. గౌరవనీయసభ్యులు చెప్పిన విషయాలను నేను మళ్ళీ మళ్ళీ చెప్పి టైం ఖర్చు పెట్టడం మంచిది కాదు. కొన్ని విషయాలు మాత్రం చెబుతాను. మొత్తం మీద ఒక దెబ్బతో 4 పిట్టలు అవేమంటే – 1. ప్రభుత్వం యొక్క మంత్రి వర్గం మీద ప్రజల యొక్క అవినీతి ఆరోపణలు లేకపోతే బాధ్యతా రహితం, తమ ప్రజల యెడల నిర్లక్ష్య భావం అనే ఆరోపణలున్నాయి. తన మంత్రి వర్గం ఒక్కటి మాత్రమే ఎందుకు గురి కావాలి అని రాండి శాసనసభ్యులూ మీరందరూ కూడా మాతోబాటు మీరందరూ కూడా సమానంగా ఈ పాపానికి బాధ్యులు కండి అన్నారు. 2. అభివృద్ధి కార్యక్రమాన్నిటికీ సున్నా చూట్టి ఈ ఎం.ఎల్.ఏ.లను ప్రజలలో అప్రదిష్టపాలు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలలో వెల్లుబుకుతున్న ఆగ్రహం

ఏదయితే ఉన్నదో ఆ ఆగ్రహాన్ని ఎం.ఎల్.ఏ.ల పై మళ్లించడం ఉంది. ఇప్పటికే రోజ్‌గార్ యోజన ఖోజ్‌గార్ యోజనగా మారిపోయింది. చివరకు ఇప్పుడేమంటే ఎం.ఎల్.ఏ. లను అన్ని విధాల అప్రతిష్ఠపాలు చేయడానికి, ప్రజల యొక్క ఆగ్రహానికి వీళ్లను బలి చేయడానికి తప్ప మరేమీ కాదు. 3. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత నుంచి పోయిగా తప్పుకుంటున్నారు. రాష్ట్రంలో భాగమే వివిధ నియోజకవర్గాలు. ఆ నియోజక వర్గాలను అభివృద్ధి పరచడానికి తమ వంతు ఏమీ లేదని బువ్వ నీ కల్లు నీ లల్లాయిలో అన్నట్లుగా ఈ రూ. 50 లక్షలే సర్వస్వం, ఎం.ఎల్.ఏలే సర్వస్వం అన్నట్లుగా చేసి బాధ్యత నుంచి తప్పుకోవడమే. 4. రూ. 147.50 కోట్లు ఏదయితే దీనికోసం కేటాయించారో 6 నేలలు గడిచింది. అందులోసగం ఇప్పుడిచ్చారు. అంటే వారికి స్పష్టంగా తెలుసు. సగం కూడా ఖర్చు కాదు. కాబట్టి మన డబ్బు మనకు మిగులుతుంది ఈ విధంగా లోటు బడ్జెటు పూడ్చుకోవడం జనాన్ని మోసగించవచ్చు. ఏ విధంగా చూచినప్పటికయినా ఈ జీ.ఓ. అన్ని రకాలుగా అనర్థదాయకమయినది. వోటాన్ అకౌంట్ బడ్జెటులో బలహీన వర్గాలకు గృహనిర్మాణం కొరకు ప్రత్యేకంగా పెట్టలేదు. ఈసారి గృహనిర్మాణం పేరు ఎత్తలేదు. పేరు ఎత్తలేదంటే ఇది అందులోనే ఉందని అర్థం. వారు నియమించిన కమిటీ ఎలాంటి కమిటీనో పెద్దలు వివరించారు. ఆ కమిటీ అంతటితో ఆగదు. రూ. 5 లక్షల పనులు నామినేషన్ మీద ఇచ్చే అధికారం ఉంది. ఉన్న మంత్రులూ, కమిటీ మెంబర్లు తలా ఒకటీ గుత్తకు తీసుకుని ఎవరి ఇష్టం వచ్చిన వాళ్లకు వాళ్లు నామినేషన్స్ ఇచ్చుకోవచ్చు.
11.50 ఉ. ఏ విధంగా చూసినప్పటికీ ప్రజావ్యతిరేకమయినది. రూ. 2 కిలో బియ్యం పథకం నోరు కొట్టి కాకులకు, గద్దలకు వేసినట్లు లంచగొండులను మేపడానికి పనికి వచ్చేది. ఎం.ఎల్.ఎలను అప్రతిష్ఠపాలు చెయ్యడం అవుతుంది. ఈ జీ.వోను ఉపసంహరించుకోవాలి ఈ డబ్బు ఏదయితే ఉందో దీనిని డి.ఆర్.డి.ఎ., ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్, బి.సి ఫైనాన్స్ కార్పొరేషన్ ఇటువంటివి యథావిధిగానడవాలి. ఎం.ఎల్.ఎ.ల సలహాలను విధిగా కలెక్టరు తీసుకోవాలి. ఎం.ఎల్.ఎ.లకు ప్రిఫరెన్స్ ఇవ్వాలి. జిల్లా ప్లానింగ్ బోర్డు అంటారో అభివృద్ధి సమీక్షా మండలి అంటారో కానీ వేరేదయినా కానీ దానికే ఉండాలి. ఈ జీ.వో ను ఉపసంహరించుకోకపోతే నా నియోజకవర్గం వరకూ మాత్రం దీనిలో నేను ఉండను. ఆ డబ్బును ఆ జిల్లా కలెక్టరుకే ఇవ్వండి. అంతేకానీ నేను మాత్రం ఉండను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఈ జీ.వో వల్ల నాకు అనిపించింది ఏమంటే కాంగ్రెస్‌పార్టీ వారు తమ పద్ధతులలో మాత్రమే జిల్లా ప్రగతి సాధించేట్లుగా కనిపిస్తోంది. మామూలుగా అందరికీ తెలిసినట్లుగా సాధారణ మానవుడికి వోటర్లకే కల్లబొల్లికబుర్లు చెప్పి మోసం చేసి వోట్లు సంపాదించే సాంప్రదాయం కాంగ్రెస్‌పార్టీకి ఉంది. ఈ విషయం అందరికీ తెలిసినదే. ఇప్పుడు కేవలం వోటర్లు అయితే చాలదు. శాసనసభ్యులకు కూడా మోసం చేసి, పనికిరాని వారిగా తయారుచేసి రాజ్యం చేయాలనే ఉద్దేశంతో ఈ జీ.వో. ఇచ్చినట్లుగా కనిపిస్తోంది.

ఇందులో నూతనంగా ఇచ్చిన డబ్బు మాత్రం ఎక్కడా కనిపించలేదు. నియోజకవర్గం అభివృద్ధికిగాను అదనంగా ఈ డబ్బు ఇస్తున్నాము, ఇదివరకు జరిగేవి జరుగుతాయి, ఇది అదనంగా అని ఎక్కడా కూడా చెప్పలేదు, చెప్పేదానికి కూడా ఆస్కారం లేదు. ఇది వరకూ ఉండే కార్యక్రమాలు జిల్లా స్థాయిలో ఉన్న వాటిని మళ్ళీ ఈ జి.వొ ద్వారా శాసన సభ్యులకు ప్రమేయం ఇచ్చినట్లుగా ఉంది. ప్రత్యేకమైన అధికారం కానీ, నియోజకవర్గం కోసం ప్రత్యేకంగా డబ్బు కానీ ఈ జి.వొ ద్వారా ఇచ్చినట్లుగా కనిపించలేదు. ఇంకా కొంత తగ్గుతుందేమో అనే ఆందోళన ఉంది. 200 ఇళ్ళకు సబ్సిడీ ఇవ్వాలని చెప్పారు. 15 శాతం వీకర్ సెక్షన్స్ హౌసింగ్ ప్రోగ్రాం క్రింద సబ్సిడీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గత సంవత్సరం మా జిల్లాలో ఒక్కొక్క నియోజకవర్గానికి 425 ఇళ్ళు కేటాయించారు. అటువంటిది ఈ సంవత్సరం సగానికి సంగం తగ్గించి 200 ఇళ్ళకు ఇచ్చినట్లుగా ఈ జి.వొ ద్వారా తెలుస్తున్నది. ఇదెంతవరకూ న్యాయం? వాస్తవంగా ఈ జి.వొ ద్వారా ఏమయినా మేలు చేస్తున్నారా? లాభం కలుగుతోందా? మళ్ళీ ఎన్నికలు వస్తే శాసనసభ్యులు ప్రజల ముందుకు వెళ్ళే అవకాశం లేకుండా చేస్తారా?

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఎవరూ నోట్ చేసుకుంటున్నట్లుగా లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– వారికి ఇష్టం ఉంటే సమాధానం చెబుతారు. స్పందన లేదు. శాసనసభను నామమాత్రంగా జరపాలని చూస్తున్నారు. సభ్యులు మంచి మాటలు చెబుతు న్నారు, వినాలనే స్పందన లేదు.

మిస్టర్ స్పీకర్:– నోట్ చేసుకుంటున్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– 180 మంది కాంగ్రెస్ సభ్యులకుగాను అక్కడ ఎంత మంది ఉన్నారో చూడండి. ఇటువైపున ఎంత మంది ఉన్నారో చూడండి. సమ్మతి, అసమ్మతితో బయట ఉన్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, మీరు ఎప్పుడూ న్యాయాన్ని ఒప్పుకోవాలని మా కోరిక. ప్రజాస్వామ్యానికి విలువ ఇస్తే, ప్రాధాన్యత ఇస్తే తప్పకుండా న్యాయం జరుగు తుంది. ప్రజలు సంతోషపడతారు. ఒకసారి అధికారం వస్తే చాలు, చెప్పిన మాటలు మరిచి పోయి, వారి ఇష్టం వచ్చినట్లు అధికారం చెలాయించే అలవాటు కాంగ్రెస్ పార్టీకి ఉంది. ఇది క్రొత్త కాదు. ఎప్పుడూ మోసం చేసే అలవాటును తప్పించలేము. 15 శాతం సబ్సిడీతో హౌసింగ్ స్కీము ఇంతవరకూ ఉన్నదే. క్రొత్తది కాదు. దానిని కూడా తగ్గించారు. 10 శాతం పూర్తయిన వీకర్ సెక్షన్స్ హౌసింగ్‌కు సంబంధించి సివిక్ ఎమినిటీస్ అని ఎలక్ట్రి ఫికేషన్‌కు ఇచ్చిన డబ్బు. దానిని చేస్తున్నారు. నియోజకవర్గంలో రెండు, మూడు హౌసింగ్ కాలనీలకుగాను మేము చెబుతున్న వాటికి వారు చేస్తున్నారు. ప్రత్యేకంగా మాకు ఇచ్చిన అధికారం కనిపించడం లేదు. 65 శాతం గురించి జి.వొలో చెప్పారు. డి.ఆర్.డి.ఎ. డి.పి.ఎ.పి. ఈ కార్యక్రమాలు చేస్తున్నాయి. బ్యాంకులు సహకరిస్తే తప్ప, ఈ డబ్బు

ఖర్చవుతుందని చెప్పలేము. ఇది వరకు ఇచ్చిన డబ్బు కూడా ఖర్చు కాకుండా ఉంది. బ్యాంకులు సహకరించడం లేదు. 10 శాతం నియోజకవర్గంలో కమ్యూనిటీ నీడ్స్ కోసం అన్నారు. ఈ మొత్తం చాలా చిన్నది. దీని వల్ల నియోజకవర్గ అవసరాలు తీరవు. ఈ జి.వో వల్ల ప్రజలకు శాసన సభ్యులు పనికిరానివారుగా కనిపిస్తారు. ప్రభుత్వం డబ్బు ఇచ్చినా, శాసన సభ్యులు చెయ్యడం లేదనే అభిప్రాయం వారిలో కలిగేట్లుగా ప్రభుత్వం చేస్తోంది. ఈ జి.వో.ను విత్‌డ్రా చేసి, ఈ డబ్బు ప్రభుత్వమే ఖర్చు చేసి, నియోజక వర్గాలను బాగుచేస్తే మంచిది. శాసనసభ్యులు సలహాలు ఇవ్వడానికే. విధానాలు చెప్పడానికే మంచి మాటలు చెప్పడానికే పనికి వస్తారు. ఆ పని చేసే యంత్రాంగం ప్రభుత్వానికి వేరే ఉంటుంది. ఎగ్జిక్యూటీవ్ బాడీ ఉంటుంది. అది పని చెయ్యాలి. "మీకు డబ్బు ఇచ్చారు, పని చెయ్యడం లేదు" అనే పేరు మాకు అంటకట్టారు. ప్లానింగ్ బోర్డు, పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు పెట్టి ఏర్పాటు చేసి, ఈ డబ్బువారికే ఇస్తే బాగుంటుందని చెబుతూ ఈ జి.వో విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):– అధ్యక్షా, ఈ జి.వో కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది. మోహన్‌కందాగారు అయిదారు నెలలు కష్టపడి పులినో, ఏనుగునో పట్టాలనుకుంటే, ముఖ్యమంత్రిగారు తొందరపడి ఎలుకలను పట్టారు. గతంలో వోట్ ఆన్ ఎకౌంట్ సందర్భంలో ప్రకటించింది, ఇప్పుడు ఈ బడ్జెట్ సమావేశాలలో కానీ జి.వోగా రాలేదు. శాసనసభ ప్రారంభమయినప్పటికి నుంచి రకరకాల ప్రారంభోత్సవాలలో చెప్పడం జరిగింది. మంగళగిరి బస్‌స్టాండ్ సందర్భంలో చెప్పారు. రూ. 50 లక్షలు ఎం.ఎల్.ఎ లకు ఇస్తున్నట్లు చెప్పారు. పత్రికలలో హెడ్డింగ్స్‌తో వచ్చింది" ఎం.ఎల్.ఎ లకు రూ. 50 లక్షలు తాయిలం" అని. ఇదంతా శాసనసభ్యులు వారి ఇష్టప్రకారం ఖర్చు చేసినట్లుగా ప్రజలకు అనుమానం వస్తోంది. ఈ పరిస్థితులలో ఈ జి.వో రావడం పట్ల శాసనసభ్యులు అసంతృప్తి, నిరసన వ్యక్తం చేశారు. ఈ జి.వోలో ఒక్కటి మాత్రం చెబితే సరిపోయేది. ఏమి ఏమి చెయ్యరాదో చెప్పారు. అంతటితో వదలితే పోయేది. మిగతా పనులు వారి వారి నియోజకవర్గాలలో పరిస్థితులను బట్టి, అవసరాలను బట్టి శాసనసభ్యులకు ఫ్రీహ్యాండ్ ఇవ్వాలి. చెయ్యకూడని ఐటమ్స్‌లలో ఫర్నిచర్ కానరాదని అన్నారు. రకరకాలు స్కీములలో ఆపరేషన్ బ్లాక్ బోర్డు, యు.కె. అసిస్టెన్స్‌లలో స్కూలు బిల్డింగ్స్ కట్టాము. వాటికి ఫర్నిచర్ లేదు. ఉపాధ్యాయుడు కూర్చోడానికి కూడా కుర్చీ లేదు. ఇటువంటివన్నా ఎగ్జెంప్షన్ ఇవ్వాలి. మూడు, నాలుగు జిల్లాలలో ముఖ్యంగా తెలంగాణాలలో వెనుకబడిన ప్రాంతాలలో చాలా కార్యక్రమాలు తీసుకున్నాము. అవి కొన్ని అసంపూర్తిగా ఉన్నాయి. ఈ విధంగా ఉన్న కార్యక్రమాలు పూర్తి చేసుకోడానికి ఇందులో అవకాశం ఇవ్వాలి. ప్లానింగ్ బోర్డుకే అధికారం ఇస్తే బాగుంటుంది. కమిటీకి ఆర్.డి.వో. స్థాయిలో గల కన్వీనర్‌ను పెట్టారు. మళ్ళీ కలెక్టరుకు ప్రపోజల్ పెట్టాలన్నారు. ఇప్పటికే జాప్యం జరిగింది. దీని వల్ల ఇంకా ఆలస్యం అవుతుంది కనుక వెంటనే ఈ జి.వో.ను మాడిఫై చేసి, ఏమేం చెయ్యరాదో నిర్దేశించి, శాసనసభ్యులకు అధికారం ఇచ్చి, మంచి కార్యక్రమాలు అమలు చేసే విధంగా తద్వారా శాసనసభ్యుల గౌరవం పెంచే విధంగా అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

విషయములు : (1) నియోజకవర్గాలలో అభివృద్ధి కోసం నిధులను విడుదలచేసే విషయం.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, నేను వోట్ ఆన్ ఎకౌంట్ సందర్భంలో స్పష్టంగా చెప్పను. మీరు శాసనసభ్యులకు 50 లక్షలు ఇస్తామన్నారు. మీరు వోట్ ఆన్ ఎకౌంట్‌లో పెట్టినా, డబ్బులు లేవు. దివాళా తేసే పరిస్థితి ఉంది? ఈ వాగ్దానం నిరుపయోగం అవుతుంది. అని స్పష్టంగా చెప్పడం జరిగింది. వాళ్ళు ఇప్పుడు జి.వో.యం.ఎస్.నెంబర్లు 41 మరియు 42ని జారీ చేశారు. జి.వో.యం.ఎస్. 42 ప్రకారం అయినా 50 లక్షలు ఇప్పుడు రిలీజ్ కావడం లేదు. 25 లక్షల రూ.లు రిలీజ్ చేశారు. 25 లక్షలు ఇంకా రిలీజ్ చేయవలసి ఉంది. అంతేగాక, 41 జి.వో. ప్రకారం ఏ విధంగా ఖర్చు పెడతారో నాకు అర్థం కావడం లేదు. డి.ఆర్.డి.ఏ. ప్రోగ్రామ్ కూడ ఇందులో పెట్టారు. సోషల్ వెల్ఫేర్ ప్రోగ్రామ్, పంచాయితీరాజ్ ప్రోగ్రామ్స్ కూడ పెట్టారు. వాళ్ల ద్వారా విడుదల అయ్యే డబ్బులు అన్నీ ఇందులో చేర్చడం జరిగింది. ఒక్కటి కూడ మినహాయించలేదు. ఇంకొకటి అధ్యక్షా అప్రజాస్వామ్య పద్ధతిలో అనుసరించడం జరిగింది? అధికార పార్టీ సభ్యులు ప్రతిపక్ష పార్టీ వైపు నుండి ఉన్న శాసనసభ్యులను ఇరకాటంలో పెట్టేందుకు, తగాదాలు సృష్టించేందుకు, అప్రతిష్టపాలు చేసేందుకు ఈ జి.వో.లు జారీ చేశారు. వేరే బయట వాళ్లను నల్గురిని ప్రభుత్వం నామినేట్ చేస్తుందంట. ఛైర్మన్ నామమాత్రంగా ఉంటాడు. కాబట్టి అప్రతిష్టపాలు చేసేందుకు ఈ జి.వో. జారీ చేశారు. వారికి ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదు. వారు ప్లానింగ్ బోర్డుకు ఈ డబ్బులు రిలీజ్ చేసి, శాసనసభ్యులయొక్క సూచనల ప్రకారం అందులో వారు ఇన్‌వాల్వ్ కావలసిన అవసరం లేదు కాని అధ్యక్షా నేను మీ దృష్టికి తేసుకొనివస్తున్నాను – వాళ్ళు ప్లానింగ్ బోర్డుకు ఛైర్మన్ కూడ వేశారు. ఛైర్మన్ సర్వ అధికారాలను ఉపయోగించుకొని, ఎక్కడయితే, ప్రతిపక్ష యం.ఎల్.ఏ.లు ఉంటారో వాళ్ల ప్రతిపాదనలను త్రోసివేసి, తమ ఇష్టం వచ్చిన ప్రతిపాదనలను పెట్టుకొని, కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అట్లా కాకుండా, ఈ 50 లక్షల రూ.లు ప్లానింగ్ బోర్డుకి రిలీజ్‌చేసి సంబంధిత యం.ఎల్.ఏ.ల ప్రతిపాదనలపైనే ఖచ్చితంగా అమలు జరిగేటట్లు చూడవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ జి.వో.లను విత్‌డ్రా చేయాలి. యం.ఎల్.ఏ.లను అప్రతిష్ట పాలు చేయకుండా, తగాదాలు సృష్టించకుండా నా యొక్క ఈ సలహాను తేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఆర్థికమంత్రిగారు ఆలోచించి పై జి.వో. లను విత్‌డ్రా చేయాలని కూడ మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇంకొకటి మన ఆర్థిక మంత్రిగారు పోయిన బడ్జెట్‌లో వాగ్దానం చేశారు. ఏమి వాగ్దానం అంటే అస్సైన్‌మెంట్ కమిటీలో కూడ ప్రతిపక్ష వాళ్లకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. ప్రత్యేకంగా మార్కిసిస్టు పార్టీకి, సి.పి.ఐ. వాళ్లకు ప్రత్యేకంగా ప్రాతినిధ్యము ఇస్తామని చెప్పారు. అధ్యక్ష ఎక్కడ ఉన్నదో ఆ వాగ్దానం. ఏ మూల పోయిందో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి ఇది కూడ అదే విధంగా జరుగుతాది కాబట్టి దీనిని రద్దు చేయాలని నా కోరిక.

---

ఆర్థిక శాఖామంత్రి (శ్రీ యన్. సంతోష్‌రెడ్డి):– అధ్యక్షా, పేద బలహీనవర్గాల ప్రయోజనంకోసం, ఆస్థులను ఏర్పాటు చేసుకొనడానికి ఉపాధికల్పన, ఆదాయం వచ్చే పథకాలను చేపట్టాలనే ఉద్దేశ్యంతో శాసనసభ నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు" అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. శాసనసభ నియోజకవర్గ స్థాయిలో ఈ పథకం–ప్రణాళిక రచన, మంజూరు, నిర్వహణ సమీక్షలు జరుపవచ్చును. ఒక్కొక్క శాసనసభ నియోజకవర్గానికి 50 లక్షల రూ.లు చొప్పున బడ్జెట్‌లో 1992–93 సంవత్సరానికి ఈ పథకం క్రింద 14,750 లక్షల రూ.లు కేటాయించడం జరిగింది.

శ్రీ యం. ఓంకార్:– సార్ ఏమయిందంటే, ట్రెజరీ బెంచ్‌ల నుండి ఎవరిని మాట్లాడ నీయడం లేదు. వారు మాట్లాడితే మాకు సంతృప్తిగా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:– 304 నిబంధనలో ఇచ్చిన దాని కన్నా ఎక్కువగా మాట్లాడకూడదని మీకు కూడ తెలుసు.

శ్రీ యం. ఓంకార్:– ఎక్సెప్షనల్‌గా ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– ఎక్సెప్షన్ ఇవ్వమని మీరు డిమాండ్ చేయండి. ఐ డోంట్ హేవ్ ఎనీ అబ్జెక్షన్.

శ్రీ యస్. సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, పథకాల రూపకల్పన, మంజూరు, నిర్వహణకు సంబంధించిన కార్య విధాన విషయంలో అవసరమైన మార్గదర్శక సూత్రాలను 12–8–1992 వ తేదీన ఆర్థిక, ప్రణాళిక జి.వొ.యం.యస్.నెంబరు 41 జారీ చేసి, ఆ ప్రతులను గౌరవ సభ్యులకు ఇదివరకే అందచేయడం జరిగింది. ప్రతి శాసనసభ నియోజక వర్గానికి ప్రభుత్వం వారు నిర్దేశం చేసి ఈ క్రింది సభ్యులతో సంబంధిత శాసనసభ్యుడు అధ్యక్షుడుగా ఉండే ఒక సంఘం ఉంటుంది. ఆ సంఘం పథకాలను రూపకల్పన చేసి, అజమాయిషీ వహించడమే కాక, వాటి అమలు ప్రగతికి సమీక్షిస్తుంది. ఈ సంఘంలో యస్.సి. నుండి ఒకరు, యస్.టి. నుండి ఒకరు, వెనుకబడిన కులాల నుండి ఒకరు, సమాజ కార్యకర్త ఒకరు.

(తెలుగుదేశం, ఇతర ప్రతిపక్ష పార్టీల గౌరవ సభ్యులు ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు)

శ్రీ పి. నాగేశ్వరరావు:– జి.వొ. అంతా చదువవలసిన అవసరం లేదు. మా దగ్గర జి.వొ.లు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:– వారిని మాట్లాడనీయండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మేము జి.వొ చదివాము. అంత టైమ్ వేస్టు చేయవలసిన అవసరం లేదు. మా అందరికి ఉన్న ఆందోళన ఏమిటంటే ఈ 147 కోట్లు గతంలో ఉన్నటు వంటి వివిధ పద్ధతుల క్రింద ఉన్నవి కాకుండా అదనంగా ఇస్తున్నారా లేదా చెప్పమనండి. ఇట్ ఈజ్ ఏ స్ట్రైట్ క్వశ్చన్, అండ్ దేర్ షుడ్ నాట్ బి ఎనీ కమిట్ ఆన్ దిస్. ప్రణాళిక బోర్డుకు ఇవ్వమని అడిగాము.

మిస్టర్ స్పీకర్:– మీరు అన్నదే చెప్పమనాలా?

శ్రీ పి. నాగేశ్వరరావు:–చెప్పమనండి అదే. అంతకంటె వద్దు.

మిస్టర్ స్పీకర్:– అంటే మీరు అన్నదే ప్రభుత్వం ఒప్పుకోవాలా?

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఒప్పుకోకపోయినా మాకు తెలుసునండి. ప్రజల దగ్గరకు వెళ్లతాము. దే కాంట్ బ్లేమ్ అజ్.

శ్రీ యస్. సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, పువ్వాడ నాగేశ్వరరావుగారికి కూడ ఓపిక లేకుంటే నేను ఏమి చేస్తాను. నేను వివరణ ఇచ్చాక, ఇంకా మీరు అడిగితే చెబుతాను. దయచేసినన్ను పూర్తిగా చెప్పనీయండి.

(శ్రీ టి. బాల్‌రెడ్డి, ఈజ్ ఆన్ హిజ్ లెగ్స్)

మిస్టర్ స్పీకర్:– బాల్‌రెడ్డిగారు మీ ఓపిక ఇట్లా నశిస్తే ఎట్లా? కొద్దిగా ఓపిక పట్టండి.

శ్రీ యస్. సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, పై సభ్యులలో ఒక మహిళా సభ్యురాలు తప్పనిసరిగా ఉండాలి. సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి లేదా సంబంధిత జిల్లా కలెక్టరు నియమించిన సమాన హోదా గల ఒక అధికారి కన్వీనర్‌గా ఉండాలి. బలహీన వర్గాల ప్రయోజనం కోసం పర్యవేక్షించేందుకు తగిన పథకాలు రూపకల్పన చేసి, వాటి నిర్వహణపై అజమాయిషీ వహించేందుకు ప్రత్యేక గ్రూప్‌లతో చర్చించడానికి గౌరవసభ్యులకు వీలు కల్పించేందుకు మాత్రమే ఈ సంఘాలను ప్రతిపాదించడం అయింది. 1992 మార్చి నుండి సెప్టెంబరు వరకు గల కాలానికి వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదించినందున ఒక్కొక్క నియోజకవర్గానికి 25 లక్షల రూ.లు చొప్పున మొదటి వాయిదాగా 7375 లక్షలు విడుదల చేయడం జరిగింది. ఇది బడ్జెట్ కేటాయింపులో 50 శాతం మాత్రమే. ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో తుది బడ్జెట్ ఆమోదం పొందిన తరువాత మిగతా మొత్తం విడుదల చేయడం జరుగుతుంది అధ్యక్షా. ఇది నా వివరణ. గౌరవ సభ్యులు మాట్లాడింది సాంతం విన్నాను అధ్యక్షా. వారి అభ్యంతరం అంతా కమిటీ విషయంలోనే అధ్యక్షా. నియోజక వర్గానికి 50 లక్షల కార్యక్రమం సదుద్దేశంతో, పవిత్రమైన ఆశయంతో చేయడం జరిగింది. దీనిలో వారికి ఎలాంటి అభ్యతరాలుగాని సందేహాలుగాని ఉండటానికి ఆస్కారం లేదు. పోతే, కమిటీ విషయంలో కూడ యిలాంటి సందేహాలు పెట్టుకోవలసిన అవసరంగాని, అభ్యంతరం ఉండటంగాని న్యాయం కాదు అధ్యక్షా. మీకు తెలుసు, ఈ కమిటీలో ఒక షెడ్యూల్డు కులం సభ్యుడు, షెడ్యూల్డు ట్రైబ్ సభ్యుడు ఒకరు, వెనుకబడిన తరగతులకు చెందిన వారొకరు, సంఘ సేవకుడు ఒకరు సభ్యులుగా ఉంటారు అధ్యక్షా. దీనిలో వారికి అభ్యంతరం ఎలా వుంటుందో నాకు అర్థం కావడం లేదు. ఇది బలహీనవర్గాల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమం. వెనుక బడినవర్గాల అభివృద్ధికి, బడుగువర్గాల అభివృద్ధికి ఈ సభ్యులు ఉండటం వల్ల వారికి అభ్యంతరం ఉండటానికి ఆస్కారం లేదు. నా విజ్ఞప్తి ఏమిటంటే యిందులో యిబ్బందులు ఏవైనా వుంటే, ఆశించిన అభివృద్ధి సాధించుకోనట్లయితే చక్కని సలహాలు యివ్వండి. అందరం కూర్చుని చర్చించుకుని వాటిని సవరించుకోవడానికి ప్రయత్నం చేద్దాం. దీనిలో మీరు అభ్యంతరం పెట్టడం న్యాయం కాదు. అదే విధంగా ఈ జి.ఓ. వల్ల ప్లానింగ్‌బోర్డు అధికారాలు హరించబడతాయనే మాట చెప్పారు,

దానికి ఏమీ యిబ్బంది లేదు. దానిలో ఏమీ మార్పు జరగదని చెబుతున్నాను. బోడేపూడి వెంకటేశ్వరరావుగారు హౌసింగ్ విషయంలో 15 శాతం అన్నారు. అది 15 శాతం కాదు అధ్యక్షా. మనకి 50 లక్షలు పెట్టారు. అందులో 15 శాతం హౌసింగ్ స్కీములో సబ్సిడీ అన్నాము. ఒక్కొక్క యింటికి 4 వేల రూపాయలు సబ్సిడీ యిస్తున్నాము. 200 ఇళ్లకు గాను 4 వేల చొప్పున 8 లక్షల రూపాయలు అవుతుంది. అందుకని ఈ ఇళ్లు కూడ మనకు యిచ్చే ఇళ్లకు అదనంగా యిచ్చినవని చెప్పడం జరిగింది. దీనిలో ఏదో అపోహ పడటం, పెద్దగా చేయడం న్యాయం కాదు అధ్యక్షా. మేము దీనిని ఎంతో సదుద్దేశంతో చేస్తేంటే మాధవరెడ్డిగారు యిదేదో.... అబద్ధాలకోరు ప్రభుత్వం అంటున్నారు. అధ్యక్షా, అబద్ధం ఏమిటో నిజం ఏమిటో వారికి తెలుసు అధ్యక్షా. వాళ్లు ఎన్నెన్నో వాగ్దానాలు చేసి ఈ రాష్ట్రంలో ఏంచేశారో అందరికీ తెలుసు. దానిలోకి పోదలచుకోలేదు. అందుకని, ఈ జి.ఓ. రద్దు పరిచే ప్రసక్తేరాదు. ఇంకా చక్కని సూచనలు యివ్వండి. మెరుగుపరచి, బలహీనవర్గాల అభివృద్ధికి ఈ కార్యక్రమాలు చేద్దాం.

మిస్టర్ స్పీకర్:– సంతోష్‌రెడ్డిగారూ, వాళ్లు జి.ఓ. రద్దు చేయడం గురించి అడిగారు, మీరు రద్దు చేయం అన్నారు. రెండవ విషయం ఏమిటంటే యిది రెగ్యులర్‌గా వచ్చే స్కీములకు మీరు యిచ్చే భేదం పడుతుందా? ఆ స్కీములో ఏదైనా యిబ్బంది పడుతున్నారా అని.

శ్రీ ఎస్. సంతోషరెడ్డి:– మనకు నార్మల్‌గా వచ్చే స్కీముకు, అదనంగా ఈ 200 యిళ్లు వచ్చాయని మనవి చేశాను అధ్యక్షా.

(ప్రతిపక్షాల నుంచి అభ్యంతరాలు)

మిస్టర్ స్పీకర్:– వాళ్లు ఏది క్లారిఫికేషను యిస్తే అదే జి.ఓ. Now I am going to 304..... మళ్లీ చెబుతున్నాను. 304లో మీ వంతు ఎవరికి యిచ్చిన మళ్లీనాకు రాలేదని పోట్లాడవలసిన అవసరం లేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, గత తెలుగుదేశ ప్రభుత్వంలో సమగ్రమైనటు వంటి జిల్లా అభివృద్ధి జరగాలంటే అది ప్లానింగ్ బోర్డు వల్ల జరగాలని నిర్ణయించడం జరిగింది. అదే విధంగా అక్కడ ఉన్న శాసనసభ్యులతో అందరితో సమాన బాధ్యతతో వ్యవహరించి ఆ ప్లానింగ్‌బోర్డులు ఎలా పని చేశాయో మీకు తెలుసు. మరి ఈనాడు పేరలల్ ఇండివిడ్యువల్ అథారిటీ, ఇండివిడ్యువల్ అథారిటీ... కేవలం పేరలల్ ఇండివిడ్యువల్ అథారిటీ కాదు. తూర్పుగోదావరి జిల్లాలో 21 మంది శాసనసభ్యులుంటే 21 పేరలల్ అథారిటీస్ వున్నాయి. ఈనాడు డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డుకి. దీని వల్ల కేవలం ఘర్షణలు పడటం.. సరైన వ్యవహరించే నాథుడు లేకపోవడం సమగ్రమైన అభివృద్ధి జరగకపోవడం. యిది కూడ జరుగుతోందని తమ ద్వారా మంత్రిగారికి దృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా వారిని కోరేది ఏమంటే ప్లానింగ్ బోర్డు అన్నది అందరి శాసనసభ్యులతో ఆ జిల్లా వ్యాప్తంగా జరగబడేటటువంటి సమగ్రమైన అభివృద్ధి సంస్థ. కాబట్టి అందరూ కలసి చేసుకుంటారు. ఎవరికి వారు అభివృద్ధి కోరుకుని ఆ విధంగా చేసుకుంటారు. అంతే తప్ప ఎవరికి వారే

యమునా తీరే అని ప్రతివారికి పెత్తనం యిస్తే ప్రతి జిల్లా ఏమవుతుంది? అందరూ ఆలోచించవలసినదని మీ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా. ఈ నిధుల విషయంలో డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డుకు వేరు యిచ్చేవికాకుండా మీరు అదనంగా యిస్తున్నారా? మరి అదనంగా ఎందుకు యివ్వవలసి వచ్చింది వ్యక్తిగతంగా యిండివిడ్యువల్స్‌కి? ఏదైనా సరే సమిష్టి బాధ్యత వహించవలసిన డిస్ట్రిక్ట్ ప్లానింగ్‌బోర్డు ఉండగా ఈ విధంగా వ్యవహరించడం మంచిది కాదని, ఒక సమగ్రమైన అభివృద్ధి కోరి పూర్తిగా ఆలోచించవలసిన అవసరం ఎంతైనావుంది. కేవలం డబ్బు దుర్వినియోగపడటంగాని, వ్యక్తిగతమైన పోషణ జరగడం కాని మంచిది కాదని, అప్పుడు సమగ్రమైన అభివృద్ధి జరగదని కూడ వారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీద్వారా రెండు వివరణలు అడుగుతున్నాను అధ్యక్షా. మేము అడుగుతున్నాం, ఇది ర్కైస్ ద్వారా సేవ్ చేసిన స్కీము అనీ, అలా సేవ్ చేసిన అమౌంట్ అనీ, నియోజకవర్గాలలో పేదల అభివృద్ధి కోసం కేటాయిస్తున్నామనీ అన్నారు. మాకు వచ్చిన అనుమానం, లేకపోతే, నిజం అయినటువంటిది. యిక్కడ స్కీమ్సు నుంచి డబ్బు తీసి 147 కోట్ల రూపాయలు యిచ్చారన్నారు. అయినా మాకు క్లియర్ కాలేదు. మళ్ళీ అడుగుతున్నాం. Is it an additional amount for housing for D.R.D.A. schemes for rural development, for Panchayat Raj for maintenance of primary education. రెగ్యులర్‌గా వచ్చే బడ్జెట్ కాకుండా ఈ 50 లక్షలూ అదనంగా యిస్తున్నారా? రెండవ వివరణ అధ్యక్షా, హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులకు మేము ఏదో వ్యతిరేకం అయినట్లు, వారు అంటున్నారు. కాదు సార్. వి ఆర్ ఫర్ ఇట్. ఆ పేద ప్రజల కోసం మేము దెబ్బలాడేము. దీని పేరు మీద మీ అనుయాయులను శాసనసభ్యుడి మీద ఉపయోగించి కుక్కలు చింపిన విస్తరి లాగా అక్కడ తయారు చేసే బదులు.. There is already a Planning Board Committee which consists of, Sir, ..... ప్రతి జిల్లాలో హరిజన, గిరిజన ఎం.ఎల్.ఏలు వున్నారు. వారిని అగౌరవం చేయవలసిన అవసరం లేదు. అక్కడ అభివృద్ధికి ఈ డబ్బు కేటాయించి ఆ నియోజకవర్గాలలో ఖర్చు పెట్టడం ద్వారా. మంచే చేస్తాం. దుర్వినియోగం అవ్వదు. Are you prepared to take into this Committee the SCs, STs, BCs from recognised political parties. మేము కోరేది.......
ఎం.ఎల్.ఏ.ల మీద వారి అనుయాయుల పెత్తనం చేసేలా అవుతోంది. అందుకని రికగ్నైజుడు పొలిటికల్ పార్టీల నుంచి ఎస్.టి., ఎస్.సి., బి.సి.లను తీసుకుంటారా? మూడవది, ర్కైస్ స్కీము ద్వారా సేవ్ అయిన అమౌంట్ ఏది? దేనికి ఎంత కేటాయిస్తున్నారు?

Mr. Speaker:- These are all clarifications.....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మేము మంత్రిగారికి చెప్పాము. మేము మాట్లాడినవి నేను పునఃచరణ చేయనుగానీ, సుటిగా సభ్యులందరూ అడిగారు. గౌరవనీయులైన ప్రతిపక్షనాయకులు అడిగారు, నాగేశ్వరరావుగారు అడిగారు, నేను అడుగుతున్నాను 12.20 మ.

మరొకసారి. ఇది మాకు అర్థం అయినంతవరకు, పేపర్లలో వచ్చినంతవరకు దీయ్యందా్వరా నిధులను సేవ్ చేయదలచుకున్నాము మిగులును అని అన్నారు. దీంట్లో 13 ఐటమ్స్ పెట్టిన తరువాత మాకు వచ్చే అనుమానం ఏమిటంటే, రెగ్యులర్ బడ్జెట్ దీనికిలేదా అని వచ్చే సౌండ్ ఇందులో ఉంది. మీరు క్లారిఫై చేశారు. జి.వొలో ఉంది. గౌరవనీయులైన ఆర్థిక శాఖా మంత్రిగారు ఒక నియోజకవర్గంలో శాసనసభ్యులే. ఒక మంచినీరు పథకానికి చాలవు ఈ డబ్బులు. ఇందులో నిరుద్యోగం పరిష్కారం చేయడానికి, ఇందులో సర్వస్వం ఉన్న పద్ధతిలో ఈ జి.వొ ఉంది. ఇది రెగ్యులర్ బడ్జెటా, కాక అదనమా అనేది క్లారిఫై చేయాలి. రెండవది ఒక తత్వం ఉంది. అన్నమయితే నేమిరా మరి సున్నమయిత నేమిరా, అందుకే ఈ పాడుపొట్టకు అన్నమే వేద్దామురా అని. ఇందులో హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు మేము వ్యతిరేకం కాదు. ఈ విషయంలో అందరికంటే ముందు మేమే ఉంటాము. ఇందులో రాజకీయ పక్షపాతంలో మీరు వ్యవహరించారు. గతంలో మీరు చెప్పినదానికి భిన్నంగా మీరు వ్యవహరించారు. కాబట్టి నేను కమిటీలను అడగదలచుకోలేదు. ఈ డబ్బులు మాకు యివ్వమని అడగదలచుకోలేదు. అయ్యా, ప్రణాళికా బోర్డు దేనికి అప్పచెప్పండి. ఇందులో ప్రజాప్రతినిధులుంటారా? ఏ రకంగా మీరు ఇది వరకు సంఘసేవకుల నామినేట్ చేశారో, ప్రణాళికా బోర్డులో ఎం.ఎల్.ఏ.లు ఉంటారు కాబట్టి దయచేసి దీనిని ప్రణాళికా బోర్డుకు అప్పగించాలి. మంత్రిగారు దీనికి సరైన సమాధానం చెప్పాలి. సరైన పద్ధతిలో దీనికి ప్రాపర్ చెకప్ ఉంటుంది, ఈ నిధులు దుర్వినియోగం కాకుండా ఉపయోగపడుతుంది అని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారి వివరణ అంతా చూస్తే, తిలాపాపం తలా పిడెకెడు పంచడానికి నిశ్చయించుకున్నారు. నన్ను మాత్రం ఇందులో నుండి మినహాయించండి మహాప్రభో.

మిస్టర్ స్పీకర్:– ఈ విషయంలో ఎక్కువ క్లారిఫికేషన్స్‌కు పోకుండా ముగించితే మరల 304 లో క్లారిఫికేషన్‌కు అందరికీ అవకాశం యిస్తాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్) :– అధ్యక్షా, జంటనగరాలలో, కంటోన్మెంట్‌లో కలిపితే, 13 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. హైదరాబాదు, సికిందరాబాదు అవసరాలు చాలా ప్రత్యేకమయినవి. ఏదయితే ఈ నియోజకవర్గాల అభివృద్ధి జి.వొ ఉందో, ఈ జి.వో ప్రకారం పోతే అధ్యక్షా... అధ్యక్షా, మీరు వినాలి. మీకు తెలియంది కాదు. ఈ జి.వొ ప్రకారం పోతే మేము మా మా నియోజకవర్గాలలో ఒక్క నయాపైసా కూడా ఖర్చుపెట్టలేము. ఇక్కడ హైదరాబాదు, సికిందరాబాదు సిటీ అవసరాలు పూర్తిగా వేరు. రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, కాలుష్యం వీటి గురించి మేము ఖర్చుపెట్టాలంటే, ఈ జి.వొ లో మీద్వారా మంత్రిగారికి అడుగుతున్నాను. హైదరాబాద్ సిటీకి నిజంగా ఖర్చుపెట్టాలను కుంటే ఈ జి.వొలో ఏమయినా మార్పులు చేస్తారా? మాకు యిప్పటికే లెటర్స్ వస్తున్నాయి. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ నుండి, సంబంధిత అధికారులు రాస్తున్నారు. మీ 50 లక్షల రూపాయల బడ్జెట్ నుండి మాకు పనులు చెప్పండి, అదేవిధంగా మునిసిపల్ కార్పొరేషన్, అదేవిధంగా ఇతర డిపార్ట్‌మెంట్ల నుండి లెటర్స్

వస్తున్నాయి. మాకు అనుమానం ఉంది. జనరల్‌గా ఏద్మైతే సంవత్సరానికి బడ్జెట్ ఖర్చు పెడతారో, ప్రజల అవసరాల గురించి, అది కాకుండా ప్రత్యేక బడ్జెట, లేదా అనేది అనుమాన నివృత్తి పరచవలసిందిగా వారితో మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు శ్రీ యన్.టి. రామారావుగారు, ప్లానింగ్ బోర్డు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చూపించ దలచింది. ఏ కార్యక్రమం అదనంగా తీసుకోవాల్సిన అవసరం లేదు. ప్లానింగ్ బోర్డు ద్వారా చేయాలన్నారు. మీకు తెలుసు అధ్యక్షా, ప్లానింగ్ బోర్డు యథావిధంగా పని చేస్తుంది. ప్లానింగ్ బోర్డు అధికారులుగానీ, ప్లానింగ్ బోర్డు నిధులుగాని మార్చే ప్రసక్తి లేదు. కాబట్టి ఈ కార్యక్రమం సెపరేట్‌గా కొనసాగుతుంది.

(అంతరాయం)

పూర్తిగా చెప్పనివ్వండి. ఇదేమీ మర్యాదగా లేదు మీకు. ఇదేమి పద్ధతి?

శ్రీ పి. నాగేశ్వరరావు:- ప్లానింగ్ బోర్డు ఎక్కడా ఫక్షన్ కావడంలేదు. సంవత్సరం ఒక మాసం అయింది ప్లానింగ్ బోర్డు ఫంక్షనింగ్ ఆగిపోయి.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- నాగేశ్వరరావుగారూ ఈ పద్ధతి మార్చుకోవాలి మీరు. ముందునన్ను మాట్లాడనివ్వండి. మధ్యలో అడ్డు తగులుతున్నారెందుకు?

మిస్టర్ స్పీకర్:- సమాధానం చెప్పనివ్వండి. మీ దగ్గర ఫంక్షనింగ్ జరగకపోతే ఎక్కడా జరగడంలేదని చెప్పవద్దు. ఆయనను సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, పెద్దలు ప్రతిపక్ష నాయకులకు సమాధానం చెబుతున్నాను. నాగేశ్వరరావుగారి దగ్గరకు నేనురాలేదు. వారెందుకు ఉలికిపడుతున్నారు. నాగేశ్వరరావుగారు అనేది ఏమిటంటే, పొలిటికల్ పార్టీలకు చెందినవారిని సభ్యులుగా పెడతారా అని. దానితోబాటు బియ్యంలో ఎంత మిగులుబాటు వచ్చింది, సబ్సిడీ బియ్యంలో అని అడిగారు. రూ. 150 కోట్లు మిగులు వచ్చింది. ఇది సెపరేట్ కార్యక్రమంగా బడ్జెట్ చేయడం జరిగింది. పొలిటికల్ పార్టీల విషయాన్ని పరిశీలిస్తాను. అదేవిధంగా, అధ్యక్షా, మీరు చూశారు నేను బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు కొన్ని పద్దుల్లో స్వల్పంగా పెరుగుదల, కొన్ని పద్దుల్లో స్వల్పంగా తరుగుదల కనిపించింది. అయితే అదనంగా ఈ రూ. 50 లక్షలు సెపరేట్ స్కీమ్. కోదండరెడ్డిగారు ఒక సలహా యిచ్చారు. పట్టణాలలో ఈ స్కీమ్‌ను ఏవిధంగా అమలుచేస్తారని. దీనిని మేము పరిశీలిస్తాము రెడ్డిగారు కూడా చక్కని సలహా యిచ్చారు. మేము మరల చర్చించి దీనిలో మార్పులు చేర్పులు ఉంటే దీనిని పరిశీలన చేస్తాము.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Please resume your seats. I am not going to allow any discussion.

(అంతరాయం)

మీరన్నది కావాలనే సిద్ధాంతం· ఇది మంచి పద్ధతి కాదు· దయచేసి కూర్చోండి·

(అంతరాయం)

జి·వొ మేము రద్దుచేసే ప్రసక్తి లేదని, రెండవసారి అదనంగా యిస్తున్నాము అన్నారు· దీంట్లోఎస్·సి·, ఎస్·టి·లకు కూడా ఉంది· వారు సమాధానం యిచ్చారు· సభ్యులిచ్చిన సలహాల మీద ఆలోచిస్తామని అన్నారు· ఇంతకుమించి సమాధానం రాదు· నో నో అంటే ఎట్లా ఇది చెప్పండి·

·30 మిస్టర్ స్పీకర్:– 304 నిబంధనలో రెండవ అంశం·

శ్రీ ఎన్·టి· రామారావు:– అధ్యక్షా, కాకులనుగొట్టి గద్దలకు వేసినట్లుగా 97 లక్షల కుటుంబాలు చౌకబారు బియ్యం యిచ్చేవారికి బదులు కేవలం కొద్దిమందిని మేపు కుంటాము· మేము కమిటీలు వేసుకుంటాముఅన్నారు· వి ఆర్ సారీ ఫర్ ఇట్· డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డుకే ఇవ్వాలన్నది మా మొదటి సజెషన్· తరువాత అది కాదు అంటారా, కేవలం ఎక్కడ అయితే తెలుగుదేశం శాసనసభ్యులుంటారో కాదు· మేము డిస్ట్రిట్ ప్లానింగ్‌బోర్డ్‌కే సరెండర్ చేస్తాము· ఆ డబ్బు డిస్ట్రిట్ ప్లానింగ్ బోర్డ్‌నే సమగ్రంగా గౌరవిస్తామని, ఆ డిస్ట్రిట్ ప్లానింగ్ బోర్డ్‌నే సమగ్రంగా వాని అభివృద్ధి కోసం ఖర్చుపెట్టమనండి, మీకు మనవి చేస్తున్నాను సవినయంగా·.

మిస్టర్ స్పీకర్:– యస్, సమాధానాలు చెప్పిన తరువాత కూడా యింకా సమాధానం ఏముంది? మళ్లీ మూడవ క్లారిఫికేషన్·

వి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, నా స్టేట్‌మెంట్‌కూడా వినండి· మేము ఎందుకు చెబుతున్నామనేది మంత్రిగారు సదుద్దేశంతో అర్థంచేసుకునేదికాలేదండి· మేము యిచ్చే నిర్మాణాత్మక సలహాలలోకూడా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంలోనే ఉన్నదని అర్థమవుతూ ఉన్నది· అందుకనే ప్లానింగ్ బోర్డ్‌లకే ఈ డబ్బు ఇమ్మని అడగము. ఇవ్వమని ఈ కమిటీలద్వారా అన్నారు· ఈ కమిటీలను మేము నమ్మడం లేదు· Because they want to constitute some Committees over and above M.L.A. and blackmail the M.L.A. అది మాకు ఉన్నటువంటి అభిప్రాయం స్పష్టం అవుతున్నది· అందుకని మా నియోజకవర్గంలో మా పార్టీ ఉన్న ఎనిమిది నియోజకవర్గాలలో వి ఆర్ సరెండరింగ్ దిస్ అమౌంట్ టుది ప్లానింగ్ బోర్డ్· We don't want to be the Chairman of the Committee.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మా ఆవేదనను మంత్రిగారుగానీ, తమరుగానీ సవివరుగా అర్థము చేసుకోండి. ఇప్పటికే మనకు ప్రణాళికా బోర్డులు ఉన్నాయి. ఇవి ప్రాపర్‌గా ఫంక్షన్ చేస్తున్నాయి. చేయడంలేదని అన్నారు. మా అభిప్రాయం కూడా చెప్పాము. ప్రాపర్‌గా పని చేయాలి. సంవత్సరంన్నర అయ్యిందండీ, మా దగ్గర పనిచెయ్యడం లేదు కానీ, పని చేయించడానికి తీసుకోమన్నామని చెప్పమన్నాము. చెప్పలేదు. అయినా సబ్జక్ట్ టుది కరక్షన్, నేను చెప్పేది ఏమిటంటే ఇవి ఈ నిధులు అసలు ఖర్చు కాకుండా దగా కోడిపుంజుల కొట్లాటలకు తోడ్పడే పరిస్థితి ఉంది. మీరు వేసే కమిటీల ద్వారా (ఒకటి) అదనం అన్నారు. మరి అదనము ఏమిటో మాకు అర్థం కాలేదు. స్పష్టత కాలేదు (రెండు) (మూడవది) ఏమంటే మీరు చెప్పినటువంటి ప్రజాస్వామ్యసూత్రాల ప్రకారమే మేము మా పార్టీ తరఫు నుంచి దీనికి మేము ఛేర్‌మెన్‌లుగా ఉండదలచుకోలేదు. ఉండము. ఉండి మేము ఆ పాపాన్ని మోయలేము. అందుకని ప్రణాళికా బోర్డుకే సరండర్ చేస్తాము. మావైపు నుంచి ఉండము. మేము ఉండము.

మిస్టర్ స్పీకర్:– ఐ యాం గోయింగ్ టుది సెకండ్ క్వశ్చన్.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– ఇప్పుడు మీ ద్వారా నేను మరొక్కసారి మంత్రిగారిని కోరుతున్నాను. దీనివల్ల మేము స్పష్టంగా చెప్పాము: శాసనసభ్యులు కొన్ని కార్యక్రమాలు వారు ప్రియారిటీ ఇచ్చి ఇదివరకే ప్రారంభించడం జరిగింది. అది పూర్తిచేసుకోవాలంటే ఈ డబ్బులు ఉపయోగపడతాయనే ఆశతోనే ఉన్నాము. కానీ దీనిలో ఉన్నటువంటి నిబంధనల వల్ల కొన్ని ఇండివిడ్యుయల్స్ స్కీమ్స్‌వల్ల అంతేకాకుండా ఒక కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు. మరి ఆ కమిటీ ఏ విధంగా ఏర్పాటు చేస్తామన్నది మరి ఊహించవచ్చు. ఇదివరకు ఏర్పరచిన ఎన్నైన్ కమిటీలు అవన్నీ పని చేయడం లేదు. ఇది కేవలం ఈ యాభై లక్షల రూపాయలు ఖర్చు కాకుండా అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు అస్తవ్యస్తంగా ఉండడానికి చేసిన ప్రయత్నం. ఇది మరి మంత్రిగా, ప్రభుత్వానికా ఇటువంటి ఆలోచన ఎందుకు వస్తుందో అర్థంకాలేదు. ఒక సామెత ఉంది. పనిలేని నాయి బ్రాహ్మణుడు ఒక పిల్లిని పిలిచి దాని తలగొరిగినట్లు, మీ పని లేకుండా మీకూ అభివృద్ధి కార్యక్రమాలు చేయమంటే.

మిస్టర్ స్పీకర్:– నాయీ అంటున్నారు, బ్రాహ్మణుడు అనలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నేను స్పష్టంగా ఆపదం ఉపయోగించలేదు. కాబట్టి ఈ పదం ఉపయోగించాను. నా హద్దులలో ఉన్నాను. ఈ ప్రభుత్వానికి ఎలాంటి పని లేకుండా ఏదో ఒకటి ముందు పెట్టి జీ.వో. మీద చర్చ చేయించడం, అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా పూర్కోడం ఇది మంచి పద్ధతి కాదు. జీ.వో.ని వెంటనే ఉప సంహరించుకోండి. మా పార్టీ పరంగా కూడా మీరు చేయబోయేటటువంటి ఈ అప్రస్తుతపు కమిటీకి అధ్యక్షులుగా ఉండడానికి మేము కూడా సిద్ధంగా లేము. ఈ జి.వో. అభివృద్ధికి ఆటంకంగా ఉంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఇది ప్రతిపక్షాల, స్వపక్షంకాదు, ఇది శాసనసభ్యులకు సంబంధించింది ఈ విషయం. నేను కాంగ్రెస్ శాసనసభ్యులతో, చాలా మందితో మాట్లాడాను. ఇది వారికి కూడా, ఎవరికి కూడా సమంజసంగా ఉందన్న అభిప్రాయం

లేనటువంటి శాసనసభ్యులు చాలా మంది కాంగ్రెస్‌లో ఉన్నారు. ఎందుకంటే, ఇది శాసన సభ్యులకు ఎంతో లాభం చేకూర్చుతుందని అనుకోవడానికి వేరుకానీ, ఇది నష్టం మాత్రం తప్పకుండా చేకూర్చుతుంది. ఇందులో ఏవరికి కూడా శ్రేయస్కరమయినటువంటి పని జరగదు. అందుకని మేం ప్రభుత్వాన్ని నా పార్టీ తరఫున కోరేదేమంటే వారు దీనిని ఉప సంహరించుకోవాలి. ఈ కమిటీలు వేయడం అంత బాగాలేదు. మీరు కనక ఉపసంహరించు కోలేకపోతే ఈ డబ్బు ఆ ప్లానింగ్ బోర్డ్‌కి అప్పజెప్పడం చాలా బాగుంటుంది. నేను కూడా నా కాన్‌స్టిట్యుయెన్సీ డబ్బులు ఆ ప్లానింగ్‌బోర్డ్‌కి అప్పజెబుతాను.

మిస్టర్ స్పీకర్:- మీరు అప్పజెబుతారు.

శ్రీ జె. కె. రెడ్డి:- సలహా వినండీ, ఇది అందరి సమస్య, మీకు సమస్య, మాకూ సమస్య. ఈ యొక్క జీ. వో. లో ఏవైతే నిబంధనలున్నాయో, వాటిని సడలించాలని సభలో ఉన్న అందరి అభిప్రాయం. అది మార్చాలి. అలాగే నిబంధనలను మార్చాలి. మీరు ఒక కమిటీ వేస్తున్నారు. ఆ కమిటీలో శాసనసభ్యులు వారి యొక్క ఛాయిస్ ప్రకారం ఈ కమిటీలో మెంబర్స్ వేసుకొని, ఈ నిబంధన మార్చి ఈ యొక్క అమౌంట్ శాసనసభ్యులు ఇష్టప్రకారంగా డెవలప్‌మెంట్ వర్క్సుకి పూర్తిగా ఉపయోగించబడుతున్నట్లుగా కొంచెం సవరణలు చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యన్. సంతోష్‌రెడ్డి:- నేను ఇందాకే అన్ని వివరాలు సవివరంగా చెప్పాను. గౌరవసభ్యులంతా నిరసన వ్యక్తం చేశారు. వారి అభిప్రాయాలు చెప్పారు. మళ్లీ మళ్లీ నేను చెప్పవల్సింది ఏమీ లేదు. కానీ ఒకటి మాత్రం తమరికి స్పష్టం చేయాలనుకున్నా. ఈ యాభై లక్షల రూపాయలు ఈ రెండు సంవత్సరాలలోనే మేము ఖర్చు చేస్తాము, అభివృద్ధి కార్యక్రమాలకుగాను. ఎవరికీ కూడా ఎలాంటి అభిప్రాయ బేధాలు, అపోహలుగాని ఉండడానికి వీలు లేదు.

మిస్టర్ స్పీకర్:- నౌ సెకండ్ 304 మిస్టర్ నర్సింహులు.

## (2) ప్రకాశము జిల్లా, చీమకుర్తి గ్రామంలో హరిజన స్త్రీల హత్య గురించి

12.40 ము. శ్రీ యం. నరసింహులు (ఆలేరు) :- అధ్యక్షా, ప్రకాశము జిల్లా చీకుర్తి గ్రామంలో ముగ్గురు హరిజన మహిళలను ఏ విధంగా రేప్ చేసి మానభంగం చేసి చంపిన విషయం మన సభలో ఉన్నటువంటి వారికి తెలుసు, ప్రజలందరికి కూడా తెలుసు. అధ్యక్షా సిద్ధ ప్రకాశరావు అనే వ్యక్తి ఏసమ్మ అనే అటువంటి 16 సంవత్సరముల హరిజన అమ్మాయి మీద దుర్బుద్ధితో ఆ అమ్మాయిని ఏ విధంగా అయినా ఆమె శీలాన్ని దోపిడీ చేయాలనే దుర్బుద్ధితో మరి ఆదివారము రోజున అన్ని క్వారీస్ క్లోస్ ఆరోజు బందు ఉన్న పరిస్థితులలో ప్రత్యేకముగా మరో ఐదుగురు వ్యక్తులను పనికి రమ్మని తీసుకుపోయి ముఖ్యముగా అక్కడ ఉన్న చౌకీదారు వాళ్ల చాలా దగ్గర బందువు వాళ్లను అక్కడకు తీసుకు వెళ్లి పనిచేయించుకొని అన్నము పెడతామని చెప్పి తీసుకువెళ్లి ఆ అమ్మాయిని ప్రకాశరావుగారు రేపు చేయడం ఆ తరువాత అరుపులు విన్నటువంటి మరో ఇద్దరు

మహిళలు లోపలకు వెళ్ళిరి ఆ తరువాత ఈ సందర్భం ఎక్కడ బయట పడుతుందో అనే ఉద్దేశ్యంతోటి ఆ మహిళలను చంపివేసి వాళ్ళను ప్రక్కనే ఉన్న చెరువులో పడవేసినారు. ఇదీ ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి బడుగు వర్గాల గతి మొన్న చుండూరు అంతేకాక కొప్పూరు గ్యాంగ్ రేపు జరగడం అదేరకముగా చీమకుర్తిలో ముగ్గురమ్మాయిల మాన భంగం చేసి ఏవిధంగా భావిలో పడి మరణించారని రికార్డు సృష్టించడం అప్రైవ్ చేయాలని ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరం. అధ్యక్షా హరిజనులను గిరిజనులను బలహీన వర్గాలను ఏదో ఒక పద్ధతిన వీల్నైనంత మేరకు మరి అన్నిరకాలుగా మానభంగాలుచేసి శిక్షించేవారు నోరు మూయించారు అక్కడ నుండి పోలీసు కష్టడీ పెట్టి వాళ్ళకు ఇష్టమును ఐన పద్ధతిలో కూడా అక్కడ ఉన్న డాక్టర్లను అందరనూ వాళ్ళ వశము చేసుకొన్నటువంటి పద్ధతి మీకు తెలియనిది కాదు అధ్యక్షా. చుండూరులో జరిగినటువంటి సంఘటనలు చూశారు ఏదో విధంగా ఈ ముఖ్యమంత్రిగారు 24 గంటలు రెండురోజులను నాకు తెలిసిందని చెప్పిన ముఖ్యమంత్రి డబ్బులకు లొంగి ఏదోవిధంగా కేసును దాటవేస్తున్నారు. హరిజనులకు అన్యాయం చేశారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా చీమకుర్తిలో గ్రెనైట్ ఈ ముఖ్యమంత్రిగారి బంధువు వెంకటేశ్వరరావుగారు ప్రస్తుతం ఉన్న సిద్ధప్రకాశరావుగారి తండ్రి స్నేహితుడు ఈ ముఖ్యమంత్రిగారు కేసును బయటకు రాకుండా హరిజనుల నోరు నొక్కడానికి ప్రయత్నం చేస్తున్నారని. మరొకసారి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇంతవరకు ఈ విషయంలో ఎలాంటి చర్యగాని, విచారణగాని జరగలేదు. సాక్ష్యం చెప్పడానికి వచ్చిన వారందరిని చంపుతామని బెదిరించి నిజాన్ని బయటకు రాకుండా చేస్తున్నారు. అధ్యక్షా ఒక విషయాన్ని గమనించవలసి.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్షస్థానములో వున్నారు)

ఉంది. ఈ ముఖ్యమంత్రిగారు 'ఏద్నైతే భస్మాసుర హస్తం లాగా ఈ గవర్నమెంటు హరిజనుల పేరు చెప్పుకొని గెలిచి అదే హరిజనుల తలప్కై భస్మాసుర హస్తం మోపడానికి ప్రయత్నిస్తోందో అదే హరిజనులతో ఈ ప్రభుత్వం నాశనమౌతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఏవిధంగా హరిజన, గిరిజన వర్గాలరిజర్వేషన్‌లు ఒకటి ఒకటిగా చేస్తూఉంటే ప్రభుత్వం హరిజనులమీద కసి కట్టి ఉన్నది. హరిజన వోటర్ల పేరు చెప్పు కొని ప్కైకి వచ్చిన ఈ ముఖ్యమంత్రి ఈ విషయంప్కై శ్రద్ధ చూపడం లేదని మీద్వారా మనవి చేస్తున్నాను. ఆరు రోజులు నేను ఆమరణ నిరాహారదీక్ష పూనుకొని వుంటే డాక్టర్‌లను పంపకుండా తన కసి వెళ్ళకక్కిన ముఖ్యమంత్రిగారని మనవి చేస్తున్నాను. మాకు అన్యాయం జరిగితే తమ ప్రజల దృష్టికి తేవడానికి ప్రభుత్వ దృష్టికి తేవడానికి ఉంటే ముఖ్య మంత్రి నా మీద కసి కట్టి ఉన్నారు. ఈ విధంగా ముఖ్యమంత్రి, ప్రభుత్వం హరిజనుల పట్ల తమ విధానాన్ని అమలు పరుస్తూ ఉన్నది. అదే విధంగా మానభంగం చేస్తున్న వాళ్ళందరికి ప్రభుత్వం అండగా ఉంటోంది అని నేను మీద్వారా ఈ సభ దృష్టికి తెస్తున్నాను. ముఖ్యముగా ఈ ప్రభుత్వము పూర్తిగా హరిజన పేద వర్గాలకు గిరిజనులకు వ్యతిరేకమ్కైన విధానాలతో ఉంటోంది. ఓరియంటల్ గ్రెనైట్‌లో పనిచేస్తున్నటువంటి ఏసమ్మ అనే స్టూడెంట్ మానభంగం చేసి అది చూచిన మహిళలను చెరచి చంపి పాండ్‌లో వేసిన

సంఘటనలో ప్రభుత్వం తప్పించుకోనడానికి ప్రయత్నం చేస్తున్నది. ఈ విషయం మీద జుడీషియరీ ఇన్‌క్వయిరీ వేసి చర్య తీసుకోవాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను అధ్యక్షా. ఈ ప్రభుత్వం చలించకపోతే, ఈ ప్రభుత్వం కనుక సరైనటువంటి న్యాయం చేయండి అని అడిగిన వాళ్లను దెబ్బలుకొడుతున్నారు. వెంకటేశ్వరరావు అనే చౌకీదారును అనేకసార్లు దెబ్బలు కొట్టినట్లు వింటున్నాము. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ముందుకువచ్చి నిజాన్ని చెప్పగలిగితే ప్రజలు హర్షిస్తారు. దయచేసి ఈ విషయంలో ముందుకు వచ్చి తప్పు దాటవేయడానికి ప్రయత్నం చేయకూడదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను అధ్యక్షా.

12.50 మ. శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో చీమకుర్తి మండలం రామతీర్థం వద్ద ఒరియంటల్ గ్రెనేట్ కంపెనీ ఒకటి ఉన్నది. ఇతరత్రా ఎన్ని అక్రమాలు జరిగిన అవి వేరే విషయం విచారించుకోవచ్చు. అక్కడ ఒత్తుల రాములమ్మ, భూపతి అంజమ్మ, ఒత్తుల ఏసమ్మ అనే హరిజన స్త్రీలు ఆదివారంరోజున కొందరు దుండగులు వెళ్లి పనికి రండి అని చెప్పి తీసుకువచ్చి వారిని మానభంగం చేశారు. ఇది వాళ్లు రెసిష్టు చేశారు మానాన్ని కాపాడుకొనే దానికి, అయినా పశు బలంతో దుండగులు వారిని మానభంగం చేసి, వారి రెసిష్టును రుజూవు కావాలంటే రొడ్డులతో కొట్టారు, బ్లేడ్లతో కోశారు చాకుతో కోశారు వాల్లను వశపరచుకోడానికి వాళ్ల వంటిని ఒకసారి చూస్తే అవి అన్నీ గాయాలు ఉన్నాయి. కాని ఏమీ చెబుతున్నారు ప్రభుత్వానికి పట్టలేదు. అక్కడ ప్రజలు అంతా మానభంగం చేసి హత్యచేసి అక్కడ పారేస్తే జనానికి తెలుసు ఆందోళ జరిపితే దుడంగులకు ప్రభుత్వానికి ఏమీ లంకె ఉన్నదో ఏమీ సంబంధం ఉన్నదో? ఉంటే ఆయినాకు ఎవరో ఆ సంబంధాన్ని పెట్టు కొని ఆకేసును మాఫీ చేయడానికి ఒక సుందరమైన కట్టు కథ అల్లారు. కట్టు అయినా అందం చందం ఉండాలి. కళ్లు ఉండాలి. కాని యిటువంటి కట్టుకథ ఎప్పుడూ చెప్పలేదు. ఒక ఫర్లాంగు దూరంలో ఒక గంట ఉంటే వాళ్లు మొదట ఏమిఅన్నారు అంటే జారీ పడ్డారు అన్నారు. జనం ఒప్పుకోలేదు. అయితే బిచ్చర్లును కడుగుతూ ఉంటే జారి పడ్డారు అని అసలు గుంటేలేదు. గుంటలో వాళ్లు పడి చచ్చేంత నీరు లేదు. యివి అన్నీ మసిపూసి మారేడుకాయచేసి ఆ కేసు మాఫీచేసి వాళ్ల పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. ఏస్థాయిలో విచారణ జరగలేదు. అక్కడ ప్రజలంతా ఏమిటి అన్యాయం ప్రభుత్వం ఉన్నట్టా పోయినట్టా అని అడుగుతూ ఉంటే ఏమి మర్యాద లేకుండా ప్రజల పట్ల ముఖ్యంగా హరిజన స్త్రీలను మానభంగం చేసి అత్యాచారం చేసి చంపేస్తే దిక్కు లేకుండా, మొక్కు లేకుండా ఈ రాష్ట్రం ఉంటే ఎందుకు ఈ ప్రభుత్వం తగలపడ్డాదా అని నేను అడుగుతున్నాను న్యాయ విచారణ జరపండి మీకు దమ్ము ఉంటే రుజువుచేసుకోగలమని, అంతా అబద్ధమని మీకు ఉంటే జరపండి న్యాయ విచారణ. యిప్పటికి అయినా పాలనాలేదే. ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా యిచ్చిన పాపాన పోలేదే. హరిజనులు అడగలేరనె, నోరులేదనా అందువల్ల కొత్త కథచెబుతున్నారు. ప్రచారం చేస్తున్నారు. దుండగులు నిజంగా బయట పడాలంటే వారిని శిక్షించాలి అంటే మీరు ఖచ్చితంగా న్యాయ విచారణ జరపాలి. న్యాయ విచారణ జరిపి ఆ విధంగా దానిని విచారిస్తే తప్పు దోషులు బయటపడకుండా ఉండడానికి వీలులేదు. ప్రభుత్వం అన్ని కట్టు కథలు మాని నేను చెప్ప దలచుకొన్నాను ఎక్సేగ్రేషియా ప్రకటించాలిని నేను కోరుతున్నాను.

ఛైర్మన్:– హోమ్ మినిష్టరుగారు ఉన్నారు వస్తున్నారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- అధ్యక్షా, ఇది 26-4-1992 తేదీన జరిగిన ఇన్సిడెంటు చీమకుర్తిలో. ఆరోజు ఆదివారం గ్రానెటు ఫాక్టరీలకు అంతా సెలవు యిచ్చారు. ఏగ్రానైటు ఫ్యాక్టరీకూడా ఆదివారం రోజున పనిచేయడంలేదు. ఈ యొక్క రాములమ్మ, అంజమ్మ, ఏసుమ్మ అనే వాళ్లు ఈయొక్క ఓరియంటల్ గణేష కంపెనీకి దాదాపు 20 రోజులుగా పనిచేస్తూ వచ్చారు. ఏసుమ్మ అనే అమ్మాయి 9వ తరగతి పాస్ అయి 10వ తరగతిలోకి వచ్చింది. ఈ అమ్మాయి కొంచము అందంగా ఉంటుంది. ఈ అమ్మాయి మీద ఓరియంట్ గణేష్ ఫ్యాక్టరీ ఓనర్ శ్రీ సిద్ద ప్రకాశరావు. అదే విధంగా స్వాతి గణేషులో పనిచేసేటటువంటి శ్రీ ఈశ్వరరెడ్డి అంటే పల్లవి గణేష శ్రీ సుబ్బారెడ్డి కొడుకు శ్రీ ఈశ్వరరెడ్డి. పల్లవి గణేష అంటే అందరికి తెలుసు. ఇదే అసెంబ్లీలో దాని గురించి చర్చ జరిగింది. ముఖ్యమంత్రిగారికి ఏవిధమైన సంబంధం ఉన్నదో పల్లవి గణేష తరుపున చీమకుర్తిలో ఉండే విలువైన గ్రానైట్లు ఏవిధంగా ముఖ్యమంత్రి కాజేస్తున్నాడో ఏవిధంగా ఇల్లీగల్ క్వారీయింగ్ జరుగుతున్నదో మీకు తెలుసు. ఆ యొక్క పల్లవి గణేషుకు సంబంధించిన సిష్టర్సు కన్సరండ్ స్వాతీ గణేష ఈశ్వరరెడ్డి అదే విధంగా సుబ్బా రెడ్డి కొడుకు ఉన్నారు. వీళ్లు ముగ్గురు కలసి ఈ ఏసమ్మను ఎట్లా అయినా సరే ఇది చేయాలని ఒక దురుద్దేశ్యం పుట్టింది. ఆ రోజు ఆదివారం అయినా సరే శ్రీ వెంటేశ్వర్లు అనే వాచమెన్‌ను పంపించారు ఉదయం పోయి మీరు పనికి రమ్మని చెప్పి అన్నారు. మీకు ఎక్కువ కూలి యిస్తాము రమ్మనమని అంటే ఏసుమ్మ తండ్రి అన్నారు ఆదివారం రోజున మనం ఎందుకు పనిచేయాలి మనం ఎంతో మనం సంపాదించుకొన్నాము పోయిగా తిని ఉందామని చెప్పి వాళ్లు రాము అన్నారు. మళ్లీ మధ్యాహ్నం పంపించి ఏమీ లేదు టిప్పర్ వచ్చింది టిపర్లో ఉండే రాళ్లు దించివేస్తే సరిపోతుంది దీనికి మేము మూడు రెట్లు కూలి యిస్తాము దానికి రమ్మన్నారు. మూడు రెట్లు కూలి వస్తుంది వస్తుంది కదా ఒక గంట సేపు పనిచేయమన్నారు కదా వీళ్లు అంతాకూడా శ్రీ నరసింహ, రమణమ్మ, రాములమ్మ, అంజమ్మ, ఏసమ్మ అంతా పోయారు. శ్రీ వెంకటేశ్వర్లుకు పూర్తిగా తాగించారు. అతన్ని పంపించారు తీసుకువచ్చారు. అంతకు ముందు రాళ్లు టిప్పర్లో నుంచి రాళ్లను అన్‌లోడ్ చేయవలసిన అవసరంలేదు. ఆటోమ్యాటిక్‌గా లేపేస్తే పడిపోతుంది. అంతకు ముందు రాళ్లు ఎక్కడ లోడ్‌చేస్తారో రాళ్ల అంతా టిప్పర్‌లో వస్తాయి. ఆటోమ్యాటిక్‌గా లేపి క్రిందకు పడిపోయే దానికి వాళ్లు అన్‌లోడింగ్ అని మధ్యపెట్టి వాళ్లు దురుద్దేశ్యం పెట్టుకొని మొత్తం మీద రేపు చేశారు. స్వాతీ గణేష వాళ్లు ఎబాండ్‌చేసిన ఈ యొక్క టిప్పర్‌ను కడుగుతున్నామని చెబుతున్నారు. టిప్పర్‌ను కడగవలసిన అవసరంలేదు. లేపితే దుమ్ము అంతా క్రింద పడిపోతుంది. ఇది 26వ తారీఖున జరిగింది. నేను ఆ గ్రామానికి 27వ తారీఖున పోవడం జరిగింది. మొదట నేను ఆ గ్రామానికి వెళ్లాను. దిగి మేము చూసినాము అక్కడ మోకాటి నీరుకూడా లేదు. కనీసం 10 అడుగుల దూరంలో......

ఛైర్మన్:- మిష్టర్ వీరారెడ్డిగారు, విప్‌గారు హోమ్ మినిష్టరుగారిని రప్పించండి స్టేటుమెంటు యివ్వాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- అధ్యక్షా, వాళ్లు చెప్పారు 20 అడుగులు లోతుఉందని చెప్పి యిప్పుడు ఎవరైనా చూడండి. 20 అడుగులు లోతులేదు ఒక 10 అడుగులు తరువాత అక్కడ ఏదో 6,7 అడుగుల గుంత ఉంది. వీళ్లు ఏమి చెప్పారు

నరసింహాకు ఈతరాదు జారిపోయారని చెప్పి. జారిపోతే అతని భార్య రమణమ్మకదండి; అతని సొంత భార్య. మొగుడు పడిపోతుంటే భార్య పడిపోకుండా రాములమ్మ పట్టుకొంది రాములమ్మకు ఈత బ్రహ్మాండంగా వచ్చునట అ గ్రామస్థులు చెప్పారు. రాములమ్మ ఈత కొట్ట కలదు. అ అమ్మాయికి ఈతరాకుండా ఉండే ప్రశ్న లేదని చెప్పారు. అ రాములమ్మ పట్టుకోవడం దాని తరువాత నరసింహం ఎవరైతే మునిగి పోయాడో వాడు గడ్డకు వచ్చాడు. వీళ్ల ముగ్గురు పడిపోతారు. ఇది ఎంత అశ్చర్యమో అర్థంచేసుకోవాలి. ఎవరైతే మునిగిపోయాడో వాడు బయటకు వచ్చాడు. అయన భార్య కామ్ముగా ఉండిపోయింది. మొగుడు చచ్చిపోతాడని అరవడం ఏమీ లేదు. పై పెచ్చు ఈ ముగ్గురు పడిపోయినట్లు వాళ్లు చెప్పారు. దాని తరువాత ఈకాశీదాసు అనే వాడు అ ప్రక్కన ఉన్నట్లు వచ్చాడు రక్షించపోయినారు అన్నారు. ఇది జరిగిన రెండు గంటలకు. 4 గంటల వరకు ఎవరూ చెప్పలేదు. 4 గంటలకు ఒక శవం తేలింది. అప్పుడు అప్రక్కనే పోయో వాళ్లు అంతా చూసి వాళ్లు చచ్చి పోయిన అప్పటికి తీరా చూస్తే రెండు శవాలు అరోజు బయట పడ్డాయి. యింకో శవం తరువాత బయట పడటం జరిగింది. సరే పోలీసు స్టేషన్‌లో రంగారెడ్డి అనే ఎస్.ఐ. ఉన్నాడు వీళ్లు పోయి చెప్పారు. అక్కడ శవాలు పడ్డాయి అంటే మాకు కంప్లెయింటురాలేదని చెప్పారు. దాని తరువాత జనం అంతా అల్లకల్లోలం చేస్తే నేరుగాపోయి స్వాతి గణేష్ ఓనర్‌తో మాట్లాడి నేరుగా శవం దగ్గరకు పోలేదు. ప్రక్కనే వాళ్ల అఫీసు ఉంది ఒక 50 గజాల దూరంలో నేరుగా వాళ్ల అఫీసుకు మోటారు బైక్ వేసుకొని సిద్దా ప్రకాశరావు, ఈశ్వరరెడ్డితో ఈ యొక్క గణేస్ సుబ్బారెడ్డి కొడుకుతో మాట్లాడి యిక్కడకు వస్తాడు. యిక్కడకు వచ్చి ట్విస్టు చేయడం జరిగింది. ఈ యొక్క పని వాళ్లను అరెస్టు చేయలేదు. నరసింహాను రమణమ్మను తీసుకొని పోలీసు స్టేషనులో పెట్టారు. మేము పోయాము అ తరువాత రోజు. అక్కడ వాళ్లు అంతా బంద్ చేశారు. వాళ్లు ఒక ప్రదర్శన చేస్తే హరిజనుల మీద లాఠీ చార్జీ చేశారు. ఫైరింగ్ కూడా యిచ్చారు 30 రౌండ్లు కాల్చారు. అరోజు 30 రౌండ్లు కాల్పడం లాఠీచార్జి చేయడం జరిగింది. నేను పోయిన తరువాత వాళ్లు భయభ్రాంతులతో ఉంటే నేను హరిజనవాడలో ఉంటే మళ్లీ మొత్తం జనం అంతాకూడా వచ్చారు. పోలీసు స్టేషనుకు పోతే శ్రీ ముద్దుకృష్ణంనాయుడు వచ్చాడు ఈ యొక్క పోలీసు స్టేషను ఎటాకు చేయను వచ్చారు సెండు ఫోర్సు అని చెప్పి ఎందుకంటే వాళ్లు తప్పు చేశారు. మేము న్యాయం చేయమని పోలీసు స్టేషను అడుగుదామని పోతే వాళ్లు అంతా భయభ్రాంతులై ఉన్నారు. అంటే ముద్దుకృష్ణంనాయుడు వచ్చాడు మొత్తం హరిజనవాడ వచ్చి గలాటా అవుతుందని చెప్పి అక్కడ ఒంగోలుకు మేము అక్కడ ఉండగా 5,6 బస్సుల పోలీసులను తెప్పించుకొన్నారు. వాళ్ల రక్షణ కోసం. ఈ యొక్క నరసింహంను, రమణమ్మను జైల్లో పెట్టారు. ఎందుకంటే వాళ్లు సాక్షం చెబుతారని. వాళ్లను సాక్షం చెప్పనీయకుండా వాళ్లుకు అనుకూలంగా సాక్షం చెప్పడం కోసం వాళ్లకి అనుకూలంగా సాక్ష్యంజరిగింది. అవిధంగా స్టేటుమెంట్లు యిప్పించుకొన్నారు. 29వ తేదీన దాని గురించి స్టేటుమెంటు యిప్పించుకోవడం జరిగింది. మేము అడిగాము వాళ్లు భయపడుతున్నారు పోలీసులు ఉన్నారు కదా సర్ అని. మేము అంటా వాళ్లకు చెప్పాం అంటున్నారు. అంతకు మించి నేను జరగనిది వాళ్లకు చెప్పడంలేదు. అదే విధంగా ఈ యొక్క వెంకటేశ్వర్లు 3–5–1992 వాళ్లు రేపు చేశారని చెప్పాడు ఈ వాచ్‌మెన్.

డి.ఎస్.పి. దగ్గర స్టేటుమెంటు యివ్వడం జరిగింది. కలెక్టరు దగ్గర స్టేటుమెంటు యివ్వడం జరిగింది. తీరా వాళ్ళు ఏమి చెప్పారు మేము శవాల్ని అన్ని కూడా హాస్పటల్‌కు పంపించామన్నారు. ఈ హాస్పటల్‌యొక్క సూపరింటెండెంటు శ్రీ సిద్ధప్రకాశరావు బంధువులు. దానిని మేము ప్రూవ్‌చేస్తాము. శ్రీ సిద్ధప్రకాశరావు బంధువులుకాబట్టి ముఖ్యమంత్రికార్యాలయం నుంచి ఫోనుకాల్సు పోయినాయి. ఈకేసును మీరు ఏమీ పట్టించుకోకండి దీనిని హష్‌ప్ చేయండి అని చెప్పి ముఖ్యమంత్రి పేషీనుంచి ఫోనుకాల్సు పోతున్నాయి కాబట్టి ఎస్.పి. కాని డి.ఎస్.పి కాని సి.ఐ. కాని ఎస్.ఐ. రంగారెడ్డికాని ఆ తరువాత యిక్కడ హాస్పటల్ సూపరిన్‌డెంటు కాని వాళ్ళు అంతా ఉన్నది. అక్కడ అంబేద్కర్ ఎసోసియేషను ప్రెసిడెంటు ప్రభాకర్ అనే ఒక కుర్రోడు ఉన్నాడు. ఆ కుర్రోడు పోయి అడిగితే నీవు నక్సలైటువయ్యా. నీవు నక్సలైటు మాటలు మాట్లాడుతున్నావని ఆ అబ్బాయిని కొట్టడం, 1.00 మ. ఆ అబ్బాయిని అరెస్టు చేయడానికి ప్రయత్నం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇది ఖచ్చితంగా పల్లవి గ్రానైట్సు యజమాని సుబ్బారెడ్డి కొడుకు ఈశ్వరరెడ్డి, ఈ సిద్ద ప్రకాశరావు రేప్ చేసి చంపి ఈ ముగ్గురు హరిజన మహిళలను అందులో వేసారు. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే, హరిజనులని మీకు ఏమాత్రం అయినా అభిమానం ఉంటే - మేము హరిజనులను ఉద్ధరిస్తున్నామని, హరిజనులకు సేవ చేస్తున్నామని మొదటినుంచి కాంగ్రెస్ వారు చెప్పుకొంటూ వస్తున్నారు. ఈవిధంగా ముగ్గురు హరిజన మహిళలు హత్య చేయబడి పారవేయబడితే కనీసం ఈ ముఖ్యమంత్రిగారు అక్కడికి పోలేదు. మేము పోయిన తరువాత అన్ని పార్టీల వారు పోయారు. సి.పి.ఐ. సి.పి.ఎమ్, బి.జె.పి - అందరూ పోయారు. అందరూ కూడా ఏకకంఠంతో ఇది రేప్ అండ్ మర్డరు అని నిర్ధారించడం జరిగిందని ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. ఇది చేసినవారు ముఖ్యమంత్రి యొక్క బంధువులు. ముఖ్యమంత్రి బంధువులు కాకపోతే ఎందుకు జుడీషియల్ ఎంక్వయిరీ వేయకూడదు? ఈనాడు హౌసు కమిటీని వేయమని చెప్పండి. ఇప్పటికీ మించి పోయింది ఏమీ లేదు. అక్కడికి పోదాము, మొత్తం విచారిద్దాము, మొత్తం నిజానిజాలు తేలుద్దాము. ఈ రోజున ఈ ప్రభుత్వం ఇచ్చిన స్టేట్‌మెంటులో ఏమీ లేదు. డాక్టరు రిపోర్టు బాగా ఇచ్చారు అంటే డాక్టరు సిద్దా ప్రకాశరావుకు బంధువు. ముఖ్యమంత్రి పేషినుంచి ఫోను కాల్సు పోయాయి. ఇవన్నీ రికార్డ్‌డ్‌గా ఉన్నాయి. ఈ ప్రభుత్వానికి ధైర్యం ఉంటే జుడీషియల్ ఎంక్వయిరీ వేయమని చెప్పండి లేకపోతే ఒక హౌసు కమిటీని వేయమని చెప్పండి, నిజానిజాలు తెలుస్తాయి. రేపో లేకపోతే మర్డరో తెలుస్తుంది. ఆ కుటుంబానికి 5 వేలు ఇచ్చామని అన్నారు, ఆ 5 వేలు ఎక్కడ సరిపోతుంది? చుండూరులో లక్ష రూపాయలు ఇచ్చారు. ఆ విధంగా ఇక్కడ కూడా ఎందుకు ఇవ్వకూడదు? ఎందుకు వారికి 2 ఎకరాల పొలం ఇవ్వకూడదు? ఆ కుటుంబ సభ్యులకు చిన్నచిన్న పిల్లలు ఉన్నారు. అంజమ్మకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వారిని ఎందుకు రెసిడెన్షియల్ స్కూలులో చదివించకూడదని ఈ ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. వారికి లక్ష రూపాయలు ఇవ్వాలి, రెండు ఎకరాల పొలం ఇవ్వాలి, వారి పిల్లలకు చదువు చెప్పించాలి, తరువాత జుడీషియల్ ఎంక్వయిరీ కాని హౌస్ కమిటీ కాని వేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందా? మేము నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాము. మేము నిరూపించలేకపోతే మా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడానికి కూడా మేము సిద్ధంగా ఉన్నాము. ముఖ్యమంత్రి బంధువులకు సంబంధం ఉంది

కనుక ఇది చెబుతున్నాము. కనుక ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మాకు సంబంధం లేదని ముఖ్యమంత్రిగారు నిరూపించుకోవాలని అనుకుంటే జుడీషియల్ ఎంక్వయిరీ లేకపోతే హౌసు కమిటీ వేయాలని మేము డిమాండు చేస్తున్నాము.

శ్రీ జి.వి. శేషు (సంతనూతలపాడు):– అధ్యక్షా, చీమకుర్తి నా నియోజకవర్గంలో ఉంది. ఈ చీమకుర్తి గ్రామంలో ఈ దారుణమైన సంఘటన ఏప్రిల్ 24వ తేదీన సుమారు 2 గంటల ప్రాంతంలో జరిగింది. దీనికి సంబంధించినంతవరకు నేను దీనిని స్పీచ్‌గా కాకుండా వివరంగా మేము ప్రభుత్వం నుంచి ఏమి అడిగాము, ప్రభుత్వంవారు స్పందించి మాకు ఏమి చేసారు అనేదానిమీద 2,3 మాటలు చెబుతాను. అసలు ఇటుకలు అనేవి వెయ్యి. ఆ ఇటుకలను లోడ్ చేయడానికైనా, అన్‌లోడ్ చేయడానికైనా ఐదుగురు కూలీలు అవసరమై లేదు. అయినా దీని వెనుక ఉన్నటువంటి పరిస్థితులు ఏమిటో మాకు తెలియవు కాని మేము అక్కడికి వెళ్ళి చూసిన తరువాత – ఇవి హత్యలే తప్ప ప్రమాదపూర్వకంగా జరిగినటువంటి మరణాలు కావనేది మేము ధృవపరచుకొనడం జరిగింది. ఎక్స్ మినిష్టరు శ్రీ సమ్మయ్యగారు ఇప్పుడు నేషనల్ కమిషన్ ఫర్ ఎస్.సి అండ్ ఎస్.టి కి గవర్నమెంటు ఆఫ్ ఇండియాలో మెంబరుగా ఉన్నారు. వారు కూడా ఆ సంఘటన జరిగిన స్థలాన్ని సందర్శించారు. ఆయన కాని నేను కాని అవి హత్యలే తప్ప ప్రమాదపూర్వకంగా జరిగినటువంటి మరణాలు కావు అనేది మాత్రం మేము ధృవపరచుకొనడం జరిగింది. దీనిమీద నిరపరాధులను శిక్షించాలని మేము అనడం లేదు. ఈ సంఘటన జరిగిన తరువాత హోం మినిష్టరుగారికి ఒక మెమోరాండం ఇచ్చాను. దానిమీద స్థానికంగా ఉన్న పోలీసులు సరైన చర్య తీసుకోలేదు కనుక అక్కడ యాజిటేషను చేసేవారు కాని శాసనసభ్యుడిగా నేను కాని సి.బి.ఐ ఎంక్వయిరీ వేసి విచారణ చేయించి న్యాయం చేయాలని మేము కోరాము. ముఖ్యమంత్రిగారిని కూడా కలిసి అటువంటి మెమోరాండం ఒకటి ఇవ్వడం జరిగింది. హోం మినిష్టరుగారి నుంచి కాని ముఖ్యమంత్రిగారి నుంచి కాని నాకు ఎటువంటి సమాధానం రాలేదు. మొత్తం మీద ఇక్కడ జరిగినటువంటి విషయంలో ముగ్గురే ముగ్గురు ప్రత్యక్ష సాక్షులు ఉన్నారు. దానిలో వెంకటేశ్వర్లు అనే ఆయన ఇవి హత్యలు అని చెబుతున్నాడు. వాళ్ళలో కూలీలుగా పోయినటువంటి నరసింహులు, అతని భార్య అవి హత్యలు కావు, ప్రమాద వశాత్తు నీళ్ళలో పడిన సంఘటన అని చెప్పారు. కొంతమంది గౌరవనీయులైన శాసనసభ్యులు అక్కడ గొయ్యి లేదని చెప్పారు, గొయ్యి మాత్రం ఉంది. దానిలో లోతుగా ఉండేటటువంటి పరిస్థితి, ప్రమాదవశాత్తు చనిపోయే దానికి అవకాశం ఉంది కాని జరిగినటువంటి పరిస్థితులు చూస్తే మాకు హృదయపూర్వకంగా అనిపించ లేదు కనుక దానిని ప్రశ్నిస్తున్నాము. మేము అడిగేది ఒక్కటే. ఆ ఐదుగురు కూలీలలో ప్రత్యక్ష సాక్షులైనటువంటి ఆ ఇద్దరినీ ఇంటరాగేట్ చేయాలని ఎస్.పి. గారికి ఎన్నిసార్లు చెప్పినా వారికి భయంగా ఉంటుంది. బైటకు పోవడానికి పోలీసు రక్షణలో ఉండాలని అన్నారు. ఈ మధ్య ఒకటి విన్నాను. వారికి హైదరాబాద్‌లోని ఫ్యాక్టరీలో పని చూపించారని అంటున్నారు. అది ఎంతవరకు వాస్తవమో తెలియదు. వారిని పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు లాగ పోషించ వలసిన అవశ్యకత ఏమి వచ్చింది? అది ఏమైనాసరే హరిజనులకు, గిరిజనులకు జరుగుతున్నటువంటి ఈ అత్యాచారాలల్లో న్యాయం జరగాలంటే సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయాలి. పోస్టు మార్టం రిపోర్టు అక్కడున్నటువంటి రెడ్డప్ప అనే ఆయన దానికి స్పందించి సరిగా

చేయలేదని మాకు అనుమానం ఉంది. ఈ అనుమానాలన్నీ నివృత్తి కావాలంటే సి.బి.ఐ. దర్యాప్తు జరగాలి. మేమందరం, అన్ని సంఘాలవారు అది ఒకటే కోరాము. అది వేసి, ఆ ముగ్గురు హరిజన మహిళలను హత్య చేసిన సందర్భంలో ఆ కుటుంబాలకు న్యాయం కలిగించాలని మీద్వారా ముఖ్యమంత్రిగారికి, హోం మినిష్టరుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదని గౌరవసభ్యులు చెప్పారు. ప్రభుత్వం ఎంతవరకు ఇవ్వాలో అంతవరకు అప్పుడే నా చేతులద్వారా ఇవ్వడం జరిగింది. అయితే 25 వేలా, లక్షా అనేటటు వంటిది – ఇవి ఘర్షణలు కావు కనుక, కులాలమధ్య జరిగిన ఘర్షణ కనుక ఆ రూలు దానికి వర్తించ లేదు. అందువల్ల వారు ఇవ్వలేక పోయారు. డబ్బు విషయం కాదు, ఇంకొకటి కాదు, మాకు న్యాయం కావాలని కోరుతున్నాము. సి.బి.ఐ. ఎంక్వయిరీ వేసి నిజంగా ఎవరైనా పొరపాటు చేస్తే, క్రిమినల్సు ఎవరైనా ఉంటే వారిని శిక్షించవలసిందిగా కోరుతూ చనిపోయినవారి కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

డాక్టరు యం.వి. మైసురారెడ్డి:– అధ్యక్షా, శ్రీ కె. నర్సింహం, అయిన భార్య రమణమ్మ, మరణించిన ముగ్గురు మహిళలు అంటే రాములమ్మ, అంజమ్మ, యేసమ్మలు (హరిజనులు) చీమకుర్తి గ్రామనివాసులు. ఈ గ్రామం చుట్టూ కొన్ని గ్రానైటు క్వారీలు వున్నాయి. 24–4–1992 తేదీన మధ్యాహ్నం సుమారు 1–00 గంటకు ఓరియంట్ గ్రానైట్ కంపెనీ వాచ్‌మన్ శ్రీ బి. వెంకటేశ్వర్లు ఇటుకలు ఎత్తడం, దించడానికి సదరు వ్యక్తులను నియోగించాడు. ఎత్తడం, దించడం పనిపూర్తిఅయిన తరువాత, ఈ వ్యక్తులు, ఇటుకలను ఎత్తడానికి, దించడానికి ఉపయోగించినట్టి టిప్పరులోనే చీమకుర్తికి తిరిగి వస్తున్నారు. దారిలో టిప్పరును కడగడానికి వీలుగా 20 అడుగుల లోతు నీరున్నట్టి స్వాతి కంపెనీ వదలు కొన్న క్వారీవద్ద డ్రైవరు టిప్పరును ఆపాడు. టిప్పరును కడగడంలో రమణమ్మ తప్పిస్తే వ్యక్తులు డ్రైవరుకు, క్లీనరుకు సహాయపడ్డారు. టిప్పరును కడుగుతూ శ్రీ నర్సింహం నీళ్లలోకి జారిపోయి, ఈత రాకపోవడంతో మునిగిపోతూ వుండినాడు. నర్సింహంకు రక్షించాలనే దృష్టితో రాములమ్మ నీళ్లలోకి దిగింది. ఈత తెలియకపోవడంతో ఆమె కూడా మునిగిపోతూ వుండింది. ఆ పిమ్మట అంజమ్మ, యేసమ్మలు కూడ రాములమ్మను కాపాడడానికి నీటిలోకి దిగివారు కూడా మునిగిపోతూ వుండినారు. ఈలోగా, శ్రీ నర్సింహంను టిప్పరు క్లీనరు కాపాడ గలిగాడు. గొయ్యికి ఇంకొక ప్రక్కన స్నానం చేస్తున్నట్టి శ్రీ కాశీదాస్ అనే అయన మునిగిపోతున్న ముగ్గురు మహిళలను రక్షించడానికై గొయ్యిలో ఈదుకుంటూ వచ్చాడు. అయితే లాభం లేకుండా పోయింది. చివరకు ముగ్గురు మహిళలూ నీటిలో మునిగిపోయినారు. ఈలోగా, ఆ సమీప ప్రదేశాల్లోని ప్రజలు అక్కడ గుమిగూడారు. అంజమ్మ, యేసమ్మల మృతదేహాలను నీటిలోంచి బయటికి తీయడం జరిగింది. రాములమ్మ మృతదేహాన్ని మరుసటి రోజున ఉదయాన బయటికి తీయడమైంది. 27–4–1992 తేదీన మృతదేహాలపై శవ పంచాయతీ నిర్వహించడం జరిగింది. చనిపోయినవారు మానభంగానికి, హత్యకు గురై వుంటారేమోనన్న అనుమానాన్ని శవ పంచాయతిలో మృతుల రక్త సంబంధీకులు వెల్లడి చేశారు. ఆ పిమ్మట మృతదేహాలను ఒంగోలులోని ప్రభుత్వ ఆసుపత్రికి శవ పరీక్ష నిమిత్తం పంపడం జరిగింది. షెడ్యూలు తెగలకు చెందిన ఒక లేడి డాక్టరు షెడ్యూలు కులాలకు చెందిన ఒక డాక్టరుతో

కలిపి నలుగురు డాక్టర్ల బృందం శవ పరీక్ష నిర్వహించినది. Pannel of Doctors. D.N. Reddappa, B.C. Government Hospital. He belongs to Dhobi caste, Dr. Indira Kumari, Girijan, Government Hospital, Ongole Dr. Rajeswara Rao, S.C. Caste, Government Hospital Ongole, Dr. Vidyasagar Rao, Government Hospital, Ongole. ముగ్గురు మహిళలు మునిగిపోవటం వలన శ్వాస ఆడక మృతిచెందినట్లు శవ పరీక్షలో వెల్లడి అయింది. శవ పంచాయతీలో వెల్లడించిన అనుమానాల దృష్ట్యా, మానభంగం జరిగిన గుర్తుల కొరకు యేసమ్మ శవాన్ని పరీక్షించడం జరిగింది. అట్టి గుర్తులు ఏవి కన్పించలేదు. కన్నెపొర యధాతధంగా వుంది. మరణించిన ముగ్గురు స్త్రీలయోనిలో నుండి దూది ఉండలతో తీసిన ద్రవం మచ్చలను ఫోరెన్సిక్ పరీక్షకు పంపగా మానభంగం జరగలేదని ఆ పరీక్షలో వెల్లడ యింది. చీమకుర్తి పోలీసు స్టేషనులో సి.ఆర్.పి.సి. 174 సెక్షను క్రింద నేరం నెం. 30/92గా రిజిష్టరు చేసిన ఈ కేసులో శ్రీ నరసింహం, రమణమ్మ, బి. వెంకటేశ్వర్లును 26-4-1992ననే పరీక్షించటం జరిగింది. ప్రమాదవశాత్తు మునిగిపోయి మరణించినట్లు వారు వెల్లడించారు. ఇతర సాక్ష్యుల్యైన ట్రక్కు డ్రైవరు, క్లీనరు, కాళీదాసు కూడ వారు ప్రమాదవశాత్తు మునిగిపోయి మరణించినట్లు వెల్లడించారు. శ్రీ నరసింహం, ఆయన భార్య శ్రీమతి రమణమ్మ వాఙ్మూలాలను 29-4-1992న సి.ఆర్.పి.సి. 164 సెక్షను క్రింద మేజిస్ట్రేటు నమోదు చేశారు. ప్రమాదవశాత్తు మునిగిపోయి మరణించినట్లు వారు నిర్ధారించారు.

శ్రీ సిద్ధ ప్రకాశరావు , ఇతరులు కలసి ఆ స్త్రీలను మానభంగం చేసి, హత్యచేసి ఆ శవాలను నీటిలో పారవేశారని ఆరోపిస్తూ శ్రీ బి. వెంకటేశ్వర్లు ఒంగోలు, ఎస్.డి.వి.ఓ. ఎదుట 3-5-1992న ఆలశ్యంగా ఒక ప్రకటన చేశారు. నేరానికి తాను ప్రత్యక్ష సాక్షినని కూడ ఆయన పేర్కొన్నారు. అయితే, ప్రత్యక్ష సాక్షులు, వైద్య సాక్ష్యం శ్రీ బి. వెంకటేశ్వర్లు ఇచ్చిన ఆలస్యపు ప్రకటనను సమర్థించ లేదు. అందువల్ల మానభంగం, హత్య అన్న ఆరోపణలు నిజంకాదు.

ప్రకాశం జిల్లా కలెక్టరు మానవతా దృక్పధంతో మృతుల కుటుంబాల ఒక్కింటికి రూ. 5,000/-ల చొప్పున నగదు సహాయాన్ని ఇప్పటికే మంజూరు చేశారు.

శ్రీ యం. నరశింహులు:- కధ ఎంత చక్కగా అల్లుకుంటూ వచ్చారు అంటే — వారు చెప్పింది ఏవిధంగా న్యాయం అని ప్రభుత్వ పరంగా అనుకుంటున్నారో నాకు అర్థము కావడ్డం లేదు. వాస్తవంగా అక్కడ రేప్ జరిగింది. తరువాత మిగతా యిద్దరు లేడీస్ లోపలకి వెళ్ళారు. వారిని వీరిని కూడా చంపేసినట్లుగా బయట ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. నరశింహ భార్య కూడా అందులో ఉన్నారు. ఈ విధంగా కధ అల్లుకుని చెప్పడం అనేది సమంజసం కాదు. దీని మీద జుడిషియరీ ఎంక్వైరీ వేయండి. సిద్ధ ప్రకాశరావు డబ్బు కలవాడు. అక్కడ ప్రజలు ప్రకాశం జిల్లాలోని వారికి తెలుసు ఈయన గురించి. సిద్ధప్రకాశరావును వెంటనే అరెస్టు చేయండి. జుడిషియరీ ఎంక్వైరీ వేయండి. ఆంధ్రప్రదేశ్‌లో హరిజనులను అడుగడుగునా హెరాష్ చేస్తూనే వస్తున్నారు. యిది న్యాయం

కాదు. యిదివరలో హరిజనులను చుండూరులో హత్య చేస్తే యిద్దరు పోలీసు కానిస్టేబుల్స్‌ను సస్పెండు చేయమంటే వారిని సస్పెండు చేయకుండా ఈ ప్రభుత్వము వారిని కాపాడుకుంటూ వచ్చింది. అది ఏ విధంగానూ న్యాయం కాదు. యిప్పుడు ఈ సంఘటన విషయంలో వారికి న్యాయం కలగచేయండి. ప్రభుత్వమునకు చిత్తశుద్ధి ఉంటే న్యాయ విచారణ చేయించండి. లక్ష రూపాయలు మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా యివ్వండి. వారికి న్యాయం చేయాలని, జుడిషియరీ ఎంక్వైరీ వేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామయ్య:– స్థానిక శాసనసభ్యులు శేషుగారు చెప్పారు. ఆయన మా ప్రతి పక్షంలో ఏమీ లేరు. ప్రభుత్వములో ఉన్నవారు. ఆయన యదార్థము చెప్పారు. హత్య జరిగిన తరువాత దానిని రెసిస్ట్ చేసుకోవడం గురించి యింకో హత్య చేయడం జరిగింది. ఈ హత్యలు అతి తెలివిగా చేశారు. అహంభావం కలిగిన, తెగబలిసిన కోటీశ్వరులైన ఈ దుండగులకు రక్షణ ప్రభుత్వము కల్పిస్తూంది. యిక్కడ ఉన్న ప్రభుత్వానికి ఆ కోటీశ్వరులకు లంకె ఉంది. ఈ విషయాలన్నీ బయటకు రావాలంటే న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను. వెంటనే లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– వాస్తవం ఏమిటంటే – మాకన్నా ముందుగా శేషుగారు వెళ్లారు. యస్.ఐ.గారు సరిగా బిహేవ్ చేయలేదు. కంప్లయింటు యివ్వలేదు అని చెప్పారు. కంప్లయింటు యిచ్చిన తరువాత యస్.ఐ. ఒరియంట్ గ్రానైట్స్ శ్రీ సిద్ధ ప్రకాశరావును కలసి రావడం జరిగింది. యస్.ఐ.గారు వారి మీద ఏమి చర్యలు తీసుకున్నారు. శేషుగారు లోకల్ యం.యల్.ఎ. గారు, ఎక్స్ మినిష్టరుగారు, మీ పార్టీ వారు, స్వయంగా ఆయన మా కన్నా ముందు పోయి చూశారు. వారు స్వయంగా పోయి చూసిన తరువాత హత్య చేయబడ్డారని చెప్పారు. మీ పార్టీ వారు చెబుతూ ఉంటే – ఎందుకు జుడిషియరీ ఎంక్వైరీ వేయరు? సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ ఎందుకు వేయరు? ఎందుకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించరు? పల్లవి గ్రేనైట్స్ సిద్ధప్రకాశరావు గారు — సుబ్బారెడ్డిగారి కొడుకు వారు చేశారు – సుబ్బారెడ్డిగారి కొడుకు ఈశ్వరరెడ్డి ముఖ్యమంత్రిగారు బంధువులు. ముఖ్యమంత్రిగారి దగ్గర నుంచి ఫోను కాల్స్ పోయినది నిజం కాదా? హౌస్ కమిటీ వేయాలని డిమాండు చేస్తున్నాము. వెంటనే హౌస్ కమిటీని వేయండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– గౌరవ అధికారపార్టీ సభ్యులు శేషగారు చెప్పింది 1.20 వాస్తవము. గతములో స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇందులో ఏదో ఫిష్షిఉంది. కనుక సి.బి.ఐ.మ. ఎంక్వయిరీ అయినా చేయించండి. లేకపోతే జుడీషియరీ ఎంక్వయిరీ, అదీకాకపోతే హౌస్ కమిటీని అయినా వేయండి. రాష్ట్రములో మరీ ఎక్కువగా జరుగుతున్నాయి. గతములో ఎన్నో ఇటువంటి ఇన్సిడెంట్సు జరిగినప్పుడు మాట్లాడుకొన్నాము. అధికార పక్ష సభ్యులే అడుగుతున్నారు కాబట్టి, హౌస్ కమిటీనే వేయాలని కోరుతున్నాను.

డాక్టరు ఎం.వి. మైసూరారెడ్డి:- నేను నా స్టేట్‌మెంట్‌లో వివరించాను. ఈ ప్రభుత్వానికి తప్పుచేసిన వారెవరయినా సరే, రక్షించే అవసరం ఏమీ లేదు. ఎవరినీ షీల్డ్ చేసేది లేదు. తప్పు చేసిన వారిని ఈ ప్రభుత్వము కఠినమైన చర్య తీసుకుంటుంది. ఆధారము లేకుండా చర్య తీసుకోడానికి వీలుండదు. వెనకబడిన తరగతులకు చెందిన డాక్టరు కూడా ఉన్నారు.

శ్రీ జీ. ముద్దుకృష్ణమనాయుడు:- ప్రజలు మాముందు పోస్టుమార్టెన్ చేయమని అంటే, వాళ్లను మెడపట్టి త్రోయించారు. అది అవునా కాదా?

డాక్టరు ఎం.వి. మైసూరారెడ్డి:- ఇక్కడుండే క్రూసియల్ పాయింట్ ఏమంటే, వారెవరూ చూడలేదు. ఐ విట్‌నెస్ వారున్నారు. పానెల్ డాక్టర్లు వాళ్లు టెక్నికల్లీ ఎక్స్‌పర్ట్స్. పూర్తిగా ఇక్కడ కులప్రసక్తి ఏమీ లేదు. పానెల్ డాక్టర్లు వివిధ కులాలకు సంబంధించిన వారున్నారు. కనుక కులం సంబంధం లేదు. పానెల్ డాక్టర్లలో ఇద్దరు హరిజన డాక్టర్లు కూడా వున్నారు. ఇంతకన్నా ఏమి కావాలి సార్.....

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- ఇక్కడ రెండు ఇష్యూలు ప్రభుత్వం ముందున్నాయి....

డాక్టరు ఎం.వి. మైసూరారెడ్డి:- నన్ను చెప్పనీయండి అధ్యక్షా, నేను చెప్పింది వినండి. నేను చెప్పింది వినకుండా, వాళ్లు చెప్పిందే వినాలి, కుందేలుకు మూడు కాళ్లేననే ధోరణిలో చెబుతూ వుంటే... పోస్ట్‌మార్టమ్ రిపోర్టు గురించి చెబుతున్నాను. ఇందులో ఫోరెన్‌సిక్ ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు. పోస్టుమార్టమ్ రిపోర్టులో 'రేప్' అని రుజువు కాలేదు. ఇన్వెస్టిగేషన్‌లో ఫోరెన్‌సిక్ ఎక్స్‌పర్ట్స్ నుండి... The evidence of both direct witness, the complainant and his wife reveals that it is a case of accidental death and there are no offences of rape and murder. రేప్, హత్యా అవునా కాదా అనేదానికి ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్ తీసుకొన్నాము తెలుసుకోకుండా, దీనిపైన అభియోగాలు వేయడం ఏమీ బాగు లేదు. ఈ ప్రభుత్వానికి ఎవరినీ షీల్డ్ చేయాలనే ఉద్దేశము లేదు. నిన్నకూడా ఒక పత్రికలో.....

(ఇంటరప్షన్స్)

నేను చెప్పేది వినదలచుకోలేదంటే నేను కూర్చుంటాను. The medical evidence and the postmortem examination of all the three dead bodies revealed that there are neither external injuries nor internal injuries on the bodies of the deceased and the cause of death is due to drowning and due to asphyxia. No physical clues were found at the scene of offence for the offence of rape

and murder. No signs of any resistence offered by the deceased women were found on the dead bodies. There are no symptoms of sexual intercourse found during the postmortem examination. Hymen of one of the deceased girls was found intact suggesting that she is a spinster. The original version of the watchman stated before the Collector, Prakasam District on the date of occurrence is corroborating the version of the complainant and his wife. The later version of the watchman appears to have been....., అది నేను చెప్పదలుచుకోలేదు. Basing on all these facts, రేప్‌గాని హత్యగానీ జరిగినట్లుగా కనిపించడం లేదు. అన్ని ఇన్వెస్టిగేషన్స్ చేశారు. చేసిన డాక్టర్లు ఏమీ లేదని అంటున్నారు. రిపోర్టులో మసి పూసి మారెడి కాయను చేసేది ఏమీ లేదు.

శ్రీ ఎం. నరశింహులు:- ఎవరినో రక్షించడానికి, ఎవరినో ఉద్ధరించడానికి ప్రయత్నం చేయడం మంచిది కాదు. ఈ ప్రభుత్వము ఏ కేసులో ఎక్కడ న్యాయం చేసిందో చెప్పమనండి. ప్రత్యక్ష సాక్షులను వారు ఎక్కడ సాక్ష్యము చెబుతారోనని, వాళ్లను తీసుకొని పోయి పోలీసు స్టేషన్‌లో పెట్టి, చంపుతామని వాళ్లను బెదరించి భయానక పరిస్థితులను కల్పించారు. యాక్చువల్‌గా రేప్ చేసి చంపి తీసుకొని పోయినట్లు ప్రజలు, అపోజిషన్ పార్టీ వాళ్ళు, పెద్దలు ప్రకాశం జిల్లా నుండి వచ్చిన ఎం.ఎల్.ఎ.లు చెబుతున్నారు. ఇంతకన్నా సాక్ష్యాలు ఏమి కావాలి? చిత్తశుద్ధి వుంటే జుడీషియల్ ఎంక్వయిరీ వేయించండి. న్యాయ విచారణ చేయించండి. భయం ఏముంది? 5 వేలు రూపాయలు ఇవ్వామని అంటే ఇంతకంటే దురదృష్టకరం మరొకటి లేదు. ఇది ఏవిధంగా న్యాయం చేసినట్లవుతుంది? న్యాయ విచారణ జరిపించమని ప్రతిపక్షాలు మొత్తం కోరుతున్నాయి. ఎంతో మంది సోషల్‌వర్కర్స్ చెబుతున్నారు? ఒక రిటయిర్డ్ ఐ.ఏ.ఎస్. ఆఫీసరు కూడా రేప్ అని ఒప్పుకున్నారు. జరిగిన వాస్తవాలను చెబుతున్నాను. 16 ఏండ్ల అమ్మాయి శీలాన్ని దోచుకొన్న వారిని వెంటనే అరెస్టు చేయండి. జుడీషియల్ ఎంక్వయిరీ చేయించండి. ఆ తరువాత లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించండి. జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే వచ్చిన నష్టమేమిటని అడుగుతున్నాను?

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, మీరు, గౌరవనీయ సభ్యులందరు స్పష్టంగా అన్నారు. కోరింది ఏమిటి అధ్యక్షా, న్యాయ విచారణ. న్యాయం లేదా ఈ దేశంలో, ఆడమ. 1-30
పిల్లలు హరిజన బాలికలు ఒక వయస్సులో కుటుంబం చేసుకుంటున్నటువంటి, సంసారం చేసుకునేటటువంటి సభ్యులు వారిని అమానుషంగా, దారుణంగా ఎవరో పెట్టుబడి గుత్తాధికారులు చేసేటటువంటి దౌర్జన్యానికి బలి అయిపోయారు అన్న ఆరోపణ వచ్చినప్పుడు ప్రజలందరు కూడ ఇక్కడ ఏక కంఠంతో డిమాండు చేస్తున్నప్పుడు ప్రజలను కాదని ఈ ప్రజాస్వామ్య యుగములో ఈ విధమైనటువంటి దురదృష్టమైనటువంటి విధానానికి ప్రభుత్వం పూనుకోవడం ప్రత్యేకంగా ఎంతో బాధా కరంగా ఉందని మనవి చేస్తున్నాను. మనకు చెల్లెళ్ళు ఉన్నారు. అక్కలు ఉన్నారు. కేవలం అనాథలు కదా అని వీరి ఇష్టము

వచ్చినట్లు వారి శీలాన్ని బలి చేస్తారా అని నేను అడుగుతున్నాను. అది అమానుషంగా ఉంది. ప్రజలకు ఏది మీ ధర్మం? న్యాయం ఎందుకు చెప్పరని అడుగుతున్నాను. ఏం, ఎవరిమీద ఏమీ లేకుండా ఆరోపించడంలేదే. మీ మనస్సులో ఉండే న్యాయం, ప్రపంచం కోరే న్యాయం ఈ ప్రపంచం కోరే ధర్మం చెప్పండి. ఏం, ప్రభుత్వం యొక్క బాధ్యత అది కాదా? ప్రజలు కోరిన న్యాయం ఇవ్వడం వాళ్ళ బాధ్యత కాదా? మనం అన్యాయానికే వడిగట్టామా, ఈ విధమైనటువంటి దురాగతాలనే ప్రోత్సహిస్తామా అనేది మేము కూడ డిమాండు చేస్తున్నాము అధ్యక్షా. ఉప్ డిమాండు జుడీషియల్ ఎంక్వయిరీ. దీని విషయంలో న్యాయ విచారణ జరిపించండి. మీ చిత్త శుద్ధిని కాపాడుకోండి. ఎప్పుడో పురాతనమైన వ్యవస్థ సార్, కాంగ్రెస్ వ్యవస్థ. మహానుభావులు పూజ్య బాపూజీలాంటి మహానేయులు జన్మించి నడిపినటువంటి వ్యవస్థ ఇది. ఎందుకు ఈ అపభ్రంశం తెచ్చు కుంటారు? మీరందరు. దయచేసి న్యాయం సార్, పేద వారు కోరుతున్నారు. న్యాయం ఇవ్వండి, న్యాయం ఇవ్వండి అని అడుగుతున్నారు. ఆ మాత్రం కనుక మీకు ఇంగితం ఉంటే ఈనాడు ప్రజలు ఇచ్చే మర్యాదకి అనుగుణ్యంగా మీరు ప్రజలకు న్యాయం చేయండి అని చెప్పి నేను డిమాండు చేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య:– మీరు ఇక్కడ ఉండి ఉంటే మీరు కూడ దీనికి నోటీసు ఇచ్చి ఉన్నారు. అధ్యక్షా, మాకంటే ఎక్కువగానే మీరు వాదించి ఉండే వారు. నేను ఇందాకనే చెప్పాను. దీని వెనుక చాల బలీయమైన శక్తులు ఉన్నాయి. వారిని కాపాడేదానికి. బలీయమైన శక్తులు ఈ ప్రభుత్వాన్ని కూడ ప్రభావితం చేస్తున్నాయి. అటువంటి పరిస్థితులలో హోం మినిష్టరు నుంచి ఇంతకంటే ఏ స్టేటుమెంటు మేము ఆశిస్తాము. అందువల్ల ఉండేటటువంటి విషయాలు దృష్టిలో పెట్టుకుని తమరు అయినా ప్రభుత్వానికి సూచన చేయండి. ఒక జుడిషియల్ ఎంక్వయిరీ వేయమనండి. ఆ జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే వాస్తవాలు అన్నీ బయటికి వస్తాయి. మేము ఎవరిమీద కావాలని చెప్పడం లేదు. జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలి. వారికి లక్ష రూపాయలు కాంపెన్సేషన్ ఇవ్వాలి. జుడీషియల్ ఎంక్వయిరీ తప్ప మరేమీ లేదు.

డాక్టరు ఎం.వి. మైసూరారెడ్డి:– ఇందులో సి.ఐ.డి. వారు కూడ, ఎస్.టి., ఎస్.సి. సెల్ కూడ ఎంక్వయిరీ చేసినారు. ఇందులో ఏదైనా సమస్య ఉంటే వేసేదానికి మాకు అభ్యంతరం లేదు. ఏ సమస్య లేకుండానే ఊరికే వేయమని అడుగుతున్నారు.

(ఇంటరప్షన్స్)

డాక్టరు ఎం.వి. మైసూరారెడ్డి:– ఇక్కడ మర్డరుగాని రేప్‌గాని లేదని పోస్టు మార్టమ్ రిపోర్టులో చెబుతున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:– స్థానిక శాసనసభ్యులు చెబుతున్నారు. హత్య అని.

డాక్టరు ఎం.వి. మైసూరారెడ్డి:– శాసనసభ్యులు ఒకరు చెప్పినంతమాత్రాన హత్యా అంటే ఎట్లా? ప్రూవ్ ఉండాలి అధ్యక్షా. ఇక్కడ పోస్టు మార్టమ్ రిపోర్టులో గాని

ఫోరెన్సిక్ రిపోర్టులోగాని హత్యా అని రాలేదు. ఏమి ఉందని ఎంక్వయిరి వేయాలి? It is a clear case of asphyxia due to drowing. అని వచ్చిన తరువాత కూడ నన్ను ఏమి చేయమంటారు?

(చాలామంది గౌరవ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి – 'మాకు జుడీషియల్ ఎంక్వయిరీ కావాలి' (అన్నారు).

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:– మినిష్టరు స్టేటుమెంటు ఇవ్వాలి అంటే హౌసు ఆర్డరులో ఉండాలి. ముందు మీరంతా వెళ్ళి మీమీ సీట్సులో కూర్చోండి.

(అనేకమంది గౌరవ సభ్యులు:– జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. హంతకులను వెంటనే అరెస్టు చేయాలి.)

ఛైర్మన్:– దయచేసి సభ్యులందరు తమ తమ సీట్లలో కూర్చోవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు చెబుతారు.

డాక్టరు ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, నేను ముందే చెప్పాను. ఈ కేసులో పోస్టుమార్టమ్ రిపోర్టుగాని ఫోరెన్సిక్ రిపోర్టుగాని అది హత్య అని చెప్పలేదు.

(ఇంటరప్షన్స్)

టెక్నికల్ ఎక్స్‌పర్టుల ఒపీనియన్‌లో ఎక్కడా రాలేదు. పోస్టుమార్టమ్ పేనల్ ఆఫ్ డాక్టర్సు చేశారు. తరువాత ఫోరెన్సిక్ లాబ్‌కి పంపించడం జరిగింది. నీళ్ళలో మునిగిపోవడంవల్లనే చనిపోవడం జరిగింది అని వచ్చింది. ప్రభుత్వానికి ఎవరినిగాని దోషులను రక్షించాలని ధ్యేయం లేదు. వారు కూడ గతంలో ప్రభుత్వం చేసినారు. ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారు. కారంచేడులో, నీరుకొండలో జరిగింది దేశం అందరికి తెలుసు అధ్యక్షా. ఆ రోజులలో దర్యాప్తు ఏవిధంగా జరిపించింది, దోషులను ఏ విధంగా రక్షించింది దేశం అందరికి తెలుసు. కాని ఈ ప్రభుత్వానికి మాత్రం. ఈ పార్టీకి కేవలం హరిజనులు అంటే ఆయువు పట్టు, వారికి ఏమైనా చేసేదానికి సంసిద్ధం అని చెబుతున్నాను. కాని, మాకు మాత్రం, ఈ ప్రభుత్వానికి మాత్రం – ఈ పార్టీకి కాని ఏ రోజు కూడా కేవలం 1.40 హరిజనులు అంటే ఈ పార్టీకి ఆయువుపట్టు, వారికి ఏమైనా చేసేదానికి సంసిద్ధమని చెపుతున్నాను. చెప్పాలంటే కారంచేడులో వారు ఇచ్చిన రిలీఫ్ కాని మేము తరువాత ఇక్కడ చుండూరులో జరిగిన విషయాలను కాని మీరు పరిశీలిస్తే ఒకమాట బయటపడతారు. హరిజనుల మీద జరిగిన అత్యాచారాల మీద ఇది.....

ఛైర్మన్:– వారి డిమాండ్ ఒకటే – You accept it or not?

(ఇంటరప్షన్స్)

డాక్టరు ఎమ్.వి. మైసూరారెడ్డి:- ఎందుకు సార్ - నిజం చెపితే ఉలికిపాటు ఎందుకు సార్? నేను సత్యదూరమైన మాటలు ఏమీ చెప్పడం లేదు.

(ఇంటరప్షన్స్)

ఈ రాష్ట్ర ప్రజలందరికి తెలుసు నేను చెపుతున్నవి వాస్తవాలను కాదనుకోవలసిన అవసరం లేదు.

Chairman:- It is a sensitive issue.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- సెన్సిటివ్ ఇస్యూ, నాకు తెలుసు కాబట్టి నేను కూడా మాట్లాడుతున్నాను. సెన్సిటివ్ ఇస్యూ కానట్లయితే....

Chairman:- The only issue before you is....

(Interruptions)

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- మీరు అడిగే ప్రశ్న నా బుర్రకు ఎక్కలేదు అనుకోవద్దు. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్ళు అంటూ తాము చెప్పినదే కావాలంటే మాట్లాడడములో అర్థం లేదు. ప్రత్యక్ష సాక్షులు కాని, పోస్టుమార్టమ్ రిపోర్టులో కాని, ఫోరెన్సిక్ దానిలో ఏ దానిలో రాకపోయినా కాని, ఏమీ లేకపోయినా కాని అనవసరంగా బురద చల్లడం, ఏవేవో ఆరోపణలు చేసి అంటగట్టడంలో అర్థం లేదు. శాసన సభ్యులందరికి చెప్పినాము - కావాలనంటే నేను అయితే ఒక్క మాట చెప్పగలను. ఈ ప్రభుత్వానికి ఎవరిని అయినా రక్షించవలసిన అవసరం లేదు. అటువంటి అవసరంరాదు. జుడిషియల్ ఎంక్వయిరీ కావాలి అంటున్నారు కదా మాకు ఎలాంటి భయము లేదు, జుడీషియల్ ఎంక్వయిరీ వేసే దానికి మాకు సమ్మతమే.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పండి.

శ్రీ ఎమ్. నరసింహులు:- ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పండి.

Chairman:- The main demand is over.

## ప్రభుత్వ బిల్లులు

### (1) 1992, ఆంధ్రప్రదేశ్ మండల ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రణాళిక మరియు అభివృద్ధి సమీక్షా మండలులు (సవరణ) బిల్లు

Sri Jalagam Prasada Rao:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals (Amendment) Bill, 1992."

Chairman:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals (Amendment) Bill, 1992."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### (2) 1992, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థాన రుసుము మరియు దావాల మదింపు (సవరణ) బిల్లు.

Sri K. Rosaiah:- Sir, on behalf of the Minister for Law and Justice I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 1992."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

---

### వైద్య, ఆరోగ్య శాఖామంత్రి ప్రకటన:

### కేంద్ర ఆర్డినెన్సులకు అనుసరించి రాష్ట్రప్రభుత్వం చేపట్టే చర్యల గురించి.

Sri K. Rosaiah:- In obedience to the wishes of the Members of this August House, I said I will inform the House. If you permit and if the Hon'ble Members are prepared to hear I will inform them about the decision taken by the Government. If they don't want to hear I will sit.

Sri K. Vidyadhara Rao:- Point of Order, Sir.

Chairman:- Under what Rules you want to say?

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు రూల్స్ చెపుతున్నారు, మీతోపాటు మేము శాసన సభ్యులుగా ఉన్నాము. మీ రూలింగ్ ధిక్కరించి మంత్రిగారు మాట్లాడుతుంటే మీరు నన్ను

రూల్ అడుగుతున్నారు. ఆయన ఏమన్నారు అంటే...The Speaker has directed the Minister to make a statement and the Minister came forward to make a statement on this. He has to make a statement. నాలుగురోజుల క్రితం ఆయన హౌస్‌కి ఎస్యూరెన్స్ ఇచ్చారు. అది మీరు కాదని అంటే He has to circulate the statement to the Members. సభాధ్యక్షులు ఛెయిర్ నుంచి డైరెక్షన్ ఇస్తే అది నోటీసు కాదా అని అడుగుతున్నాను.

ఛైర్మన్:- ఆ రోజు రికార్డ్స్ ఒకసారి పరిశీలించవచ్చు. గవర్నమెంటు డెసిషన్ అనేది మెంబర్స్ అడిగారు, చెప్పారు. నేను సభలో కూర్చున్నాను. జ్ఞాపకం ఉంది. స్టేట్‌మెంట్ కాదు. డెసిషన్ ఆఫ్ ది గవర్నమెంటు అని చెప్పి.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రెస్‌లో వచ్చింది.

Sri K. Rosaiah:- Sir, the Indian Medical Council(Amendment) Ordinance, 1992 and the Dentists (Amendment) Ordinance, 1992 were promulgated by the President on 27.8.1992 and I promised to make a statement about the follow up action to be taken by the Government in pursuance of these Ordinances.

2. The Government have examined the scope of the Ordinance in consultation with the Law Department. It may be recalled that the Government have already imposed certain conditions for fulfilment while permitting the establishment of new Medical/Dental Colleges. One of the conditions so imposed is:

"The Society shall apply immediately and secure the requisite affiliation from the University of Health Sciences and also seek recognition of the Medical Council of India/Dental Council of India duly fulfilling the conditions prescribed by the authorities concerned."

3. As the ordinances have been subsequently promulgated, the Colleges should comply with the requirement of the Ordinances also. Accordingly the Government have issued further instructions on 29.8.1992 to all the Colleges established after 1.6.1992 that they have to comply not only with the conditions of the Government order in which permission was granted to them but also with the provisions of the Ordinances promulgated by the President on 27.8.1992.

ఛైర్మన్:- సాయంత్రము 4.30 వరకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 1.48 p.m.)

(సభ తిరిగి సాయంత్రం 4.30 గంటలకు సమావేశమైనది).

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

## వైద్య, ఆరోగ్య శాఖామంత్రి ప్రకటన: కేంద్ర ఆర్డినెన్సులను అనుసరించి రాష్ట్రప్రభుత్వం చేపట్టే చర్యలను గురించి.

(When the Hon'ble Speaker chaired the Assembly, all the Opposition Members were standing on their legs, demanding time for raising their points).

Mr. Speaker:- I know what is going to happen. If you don't want anything. దయచేసి కూర్చోండి. ఒక్కసారే నలుగురు లేచి మాట్లాడే అలవాటు మానుకోండి. ఎందుకు అంతమంది లేవడం? ఇదే గొడవ. right from 9.29 a.m. in the morning.

(Sri T. Seetharam and others were on their legs).

Sri K. Vidyadhara Rao:- Sir, the Hon'ble Minister for Health has mode a statement saying that after promulgation of the Ordinance by the President of India, they have again written to the Managements who has established Medical Colleges that they should aside by the conditions imposed by the Presidential Ordinance అనేక సందర్భాలలో ఈ నిర్ణయం తీసుకొని వుండడం తప్పు అని చెప్పడం జరిగింది. Sir, I cannot understand as to how the Hon'ble Minister could say "The Established Medical Colleges"! In spite of the fact, there are so many coincidences - కర్నాటకకు సంబంధించి మోయిజుద్దీన్ కేసు విషయములో, సుప్రీంకోర్టు, ఈవిధమైన నిర్ణయం తీసుకొని వుండడం తప్పు అని స్పష్టంగా చెప్పడం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు ఫుల్ బెంచ్ స్టే ఇవ్వడం జరిగింది. కర్నాటక జడ్జిమెంట్‌ను బేస్ చేసుకొని, మన రాష్ట్రంలోని మెడికల్ కాలేజెస్‌కు స్టే యిచ్చిన దాన్ని, అడ్మిట్ చేసుకొని స్టే యివ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించడం జరిగింది. రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగింది. Because of the mushroom growth of Medical Colleges, in the interest of the country, the medical colleges ఆనాడు జాయింట్ సెలెక్టు కమిటీకి పంపించారు. 1989లో జాయింట్ సెలెక్టు కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత, దాన్ని బేస్ చేసుకొని తీర్పు యివ్వడం జరిగింది. మీరు మోతీలాల్ వోరా అభిప్రాయం కోసం వెడతారు. సెక్షన్ 3లో if after the first date i.e., 1st June, 1992 - on or before the commencement of the Ordinance, any person has established a Medical College - అనేదాన్ని అవకాశంగా తీసుకొని, ఎందుకంటే వారు అడ్వర్టైజ్ చేశారు. రిక్రూట్ చేసుకోవడానికి హైకోర్టు

అనుమతి యిచ్చింది. మీరు అనుమతి పొందడానికి అప్లయ్ చేసుకోవచ్చు. అప్లికేషన్స్ యిస్యూ చేయవచ్చు అనే దాన్ని అవకాశంగా తీసుకొని మాట్లాడుతున్నాను. ఈనాడు రాష్ట్రంలో నెలకొనివున్న పరిస్థితులు దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజెస్ విషయంలో నెలకొని వున్న వాతావరణం, వీటిని దృష్టిలో వుంచుకొని, మరలా నిర్ణయం తీసుకోవలని వున్నది. వారు యింకో విషయం మరచిపోయారు. హైకోర్టు స్పష్టంగా చెప్పింది అడ్మిషన్స్ తీసుకోవద్దు అని. అడ్మిషన్స్ చేసుకోనప్పుడు ఈ కాలేజెస్ ఏ విధంగా కమెన్స్ అయినట్లు అని అడుగుతున్నాను. అటువంటి దశలో, ఈనాడు మంత్రిగారు స్టేట్‌మెంట్ చేస్తే. "Established Medical Colleges - From where did you get this idea. "Established Medical Colleges."

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఛైర్ వినడం లేదు.

మిస్టర్ స్పీకర్:- ఉదయం 8.30 నుండి సాయంత్రం వరకు ఇదే నడుస్తుందనే భావనకు వచ్చాను. మినిస్టర్ చేత స్టేట్‌మెంట్ యిప్పించాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- బడ్జెట్ మీద జనరల్ డిస్కషన్‌కు యిది చివరి రోజు. అధ్యక్షా, మీరు వినాలి.

మిస్టర్ స్పీకర్:- మీరు అదే మాట్లాడదలచుకున్నారా?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పరిస్థితులను దృష్టిలో వుంచుకోవాలి.

మిస్టర్ స్పీకర్:- మీరు ఈ సబ్జెక్టు తప్ప మాట్లాడరా? వేరే పని లేదా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు పని వుంటే వుంటాము 5 రోజుల నుండి వరుసగా మాట్లాడుతున్నాము. రిప్లయ్ ఈరోజే యివ్వాలి.

మిస్టర్ స్పీకర్:- మీరు మరలా ఎందుకు మాట్లాడతారు?

(ఇంటరప్షన్స్)

4.40 సా. శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు కూడా అవకాశం యిప్పించండి?....

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రభుత్వం మిస్‌రిప్రజెంటేషన్ చేయకుండా సక్రమంగా వుంటే, ప్రభుత్వం యీ నిర్ణయం తీసుకుని, యీ స్థితికి తీసుకు వచ్చిందంటే, ప్రధానమంత్రి యొక్క అభిప్రాయానికి, ఇంటిగ్రిటిని అడిగే పరిస్థితి కలిగిస్తున్నారు. మన రాష్ట్రంలోకి వచ్చారు. ఏదో మూడు కాలేజీలకు సంబంధంవుందని రెకమెండ్‌చేశారని రాష్ట్రంలోకి వచ్చారంటే, దీన్నిబట్టి, స్పష్టంగా అనుమానం కలుగుతుంది. నిజంగా ప్రధానమంత్రి అనుమతి వీరికి లేనప్పుడు యీనాడు స్పష్టంగా ఆర్డినెన్సును యివ్వడం జరిగింది మెడికల్ కాలేజీలను ప్రారంభించేందుకు ఎ.ఎం.సి. అభిప్రాయం తెలుసుకోవాలి. అది తెలుసు కోకుండా.....

మిస్టర్ స్పీకర్:- స్టేట్‌మెంట్ తరువాత నీకు యిష్టం కాకుంటే, యాక్షన్ ఏద్కైనా తీసుకుంటారుగాని, అసెంబ్లీని, వేరేవారిని, బడ్జెట్ కూడా మాట్లాడనీయమంటే ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:- ఏ రకంగా ఎస్టాబ్లిష్ చెప్పండి? మంత్రిగారు ....

(ఇంటరప్షన్)

కాలేజెస్ ఎస్టాబ్లిష్ కాలేదు. ఎడ్మిషన్స్ చేసుకోవద్దు - ఎస్టాబ్లిష్ అన్నారు. సెంట్రల్ గవర్నమెంటు ఆర్డినెన్సు ఉన్నది. జీ.వో.ను ఉపసంహరించుకోవాలి. జీ.వో.ను ఉపసంహరించుకోకుండా ఎస్టాబ్లిష్ అన్నారు. ఏవిధంగా కాలేజెస్ ఎస్టాబ్లిష్ చెప్పండి?...

మిస్టర్ స్పీకర్:- మిగతావారి హక్కులను కొట్టి పారేస్తున్నారు....

శ్రీ కె విద్యాధరరావు:- ఏ రకంగా కాలేజెస్ ఎస్టాబ్లిష్ చెప్పండి? ఎస్టాబ్లిష్ కాకుండా.....

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:- కాలేజెస్ ఎస్టాబ్లిష్ అనేదాన్ని సీరియస్‌గా తీసుకోకుండా.. If the Government does not take the stand that the colleges are established, they are governed by the Ordinance and they have to withdraw the G.O. If the Minister takes shelter under the word 'established' ఏ విధంగా ఎస్టాబ్లిష్ అయ్యాయి; ఏవిధంగా ప్రారంభించారు చెప్పండి? అది చెప్పకుండా యీ ఆర్డినెన్స్ వచ్చిన తరువాత యీ జీవోను విత్‌డ్రా చేయకుండా మనకు ఏ విధంగా అవగాహన కలగాలి?

(ఇంటరప్షన్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- శ్రీ విద్యాధరరావుగారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నేను కూడా బడ్జెట్ మీద మాట్లాడాలి. చాలా సమయం అయిపోయింది. మేము మీద్వారా ప్రభుత్వాన్ని తెలుసుకుంటాం. మీద్వారా గౌరవ విద్యాధరరావుగారిని తెలుసుకొంటాము. ఎందుకంటే, నాగేశ్వరరావుగారు, వెంకటేశ్వరరావుగారు, ఓంకార్‌గారు, మిగతావారు మాట్లాడాలి. సమయం యిస్తే మాట్లాడతాము. ప్రధాన ప్రతిపక్షం మీద ఆధారపడి వుంటుంది. నాకు కూడా అర్థం కావడం లేదు. వాట్ ఎగ్జాక్ట్లీ నౌ గోయింగ్ ఆన్ జీవో ఖచ్చితంగా విత్‌డ్రా కావాలి అని విద్యాధరరావుగారు డిమాండు చేశారు. స్పష్టంగా జీవో విత్‌డ్రా కావాలంటున్నాము. కాబట్టి, ఒకటి, ఎస్టాబ్లిష్ అనేది -Whether it is established or not? Or, whether it is handling in between the High Court and the Medical Council? We are not able to understand. On the other day Mr. Vidyadhara Rao was very clear that in pursuance of the Ordinance issued by the Central Governmet, the State Government should withdraw. Immediately, on the next day, I saw the Telugu Desam Leaders giving statement that the Ordinance helps this Government.

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- I have not said.....

Mr. Speaker:- I have also seen in the papers.

Sri Ch. Vidyasagar Rao:- I want to be with you. నేను కాంట్రాడిక్టు చేయడం కాదు. మా సోదరులు.. I want know their firm stand so that they can lead us also. Their own M.Ps. issued a statement that this Ordinance has so many loopholes and this Ordinance helps the Congress Government and facilitates them to continue these colleges because they have been established.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈయనకు ఎందుకు రావాలి అనుమానం?...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- విద్యాధరరావుగారు, ప్రతిపక్షపార్టీ అని ....

శ్రీ కె. విద్యాధరరావు:- మీ స్టాండు చెప్పండి?.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నా స్టాండు చెప్పడంలో కన్‌ఫ్యూజన్‌గా ఉన్నాను. ఇది విత్‌డ్రా చేశామన్నారు. యిప్పుడు ఏమయింది? స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఏ విధంగా రక్షించుకోవాలని చూస్తున్నారు. ఖచ్చితంగా పొరపాట్లు ఉన్నాయి. హౌ లాంగ్ అని చెప్పితే మేము కూడా నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- యిట్ యీజ్ నాట్ నెససరీ.. ఎప్పటికీ యిదే సబ్జక్టా? అది మాట్లాడకుండా మీరు మాట్లాడరా? ఐ అప్పీల్ దట్ సబ్జక్టు యీజ్ లెఫ్టు బ్లైనో. I appeal to all the Members to leave the subject like that after the statement. We shall go to the Budget.

Sri K. Vidyadhara Rao:- Sri N.T. Rama Rao, the Leader of Opposition, who is also the President of our Party, has very categorically stated and demanded in the House that the pursuance of the Presidential Ordinance, the Government should withdraw the G.O. The M.P. might have said that the Ordinance has been promulgaed to assist the State Government. Our Party stand is very clear, and even the M.P's stand is very clear, that the G.O. should be withdrawn. There is no difference of opinion in that. ఎందుకు మా మిత్రులు విద్యాసాగరరావుగారికి అనుమానం వచ్చిందో, తెలియదు కాని, తెలుగుదేశం పార్టీ, పార్లమెంటు సభ్యులు, పార్టీయొక్క అభిప్రాయాన్ని సుస్పష్టంగా చెప్పారు. అంతేగాని, భారతీయ జనతాపార్టీ ద్వంద వైఖరికి అవకాశం లేదు. మేము స్పష్టంగా డిమాండు చేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్:– ది మేటర్ యీజ్ ఓవర్..

శ్రీ. కె. విద్యాధరరావు:– ది కాలేజెస్ ఆర్ ఎస్టాబ్లిష్ అన్నారు – ఆల్ కాలేజెస్ ఎస్టాబ్లిష్డా?....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పాయింటు ఆఫ్ క్లారిఫికేషన్....

శ్రీకె. విద్యాధరరావు:– ఎస్టాబ్లిష్ అనేమాట మీద క్లారిఫై చేయాలి... లేకపోతే, దయచేసి జీవోను విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఒక క్లారిఫికేషన్...

మిస్టర్ స్పీకర్:– నో,...నో...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ద్వంద్వ వైఖరిని సపోర్టు చేయమంటే చేస్తాము. బేసికల్లీ వి ఆర్ సపోర్టింగ్ ది మేన్ అపోజిషన్ పార్టీ. ఏక కంఠంతో, ముక్తకంఠంతో – అయ్యా, యీజీవోను ఉపసంహరించుకోవాలని, వాస్తవ పరిస్థితులకు భిన్నంగా వున్నదని చెప్పడం వాస్తవమే. వాట్ ఎక్స్‌టెంటు వికెన్ గో.. ద్వంద్వ వైఖరి అన్నారు. ద్వంద్వ వైఖరి అంటే, అయాం ప్రిపర్డ్ టు కరెక్టు మై సెల్ఫ్. అపాలజీ చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక్కటి మనవి చేస్తున్నాను. Still I want guidance from him. This is the property of everybody. It is not the property of Telugu Desam Party or Congress Party. Fortunately or unfortunately, we are also elected Members here and it is our bounden duty to explain our stand. శ్రీ ఎన్.టి. రామారావుగారు చాలా స్పష్టంగా అన్నారు. ఆర్డినెన్సు జారీని దృష్టిలో పెట్టుకుని, ఆనాడు జీవోను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఆ ఆర్డినెన్సు యీ ప్రభుత్వానికి మెడికల్ కాలేజెస్ ఎస్టాబ్లిష్ చేయడానికి సహకరిస్తుందని ప్రెస్ కాన్ఫరెన్సులో చెప్పారు. యిట్ మె నాట్ బి రాంగ్.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఏదో ఒకటి చెప్పండి. మీ వెంబడి ఫాలో అవుతాము.

శ్రీ కె. విద్యాధరరావు:– మా స్టాండు క్లియర్‌గా ఉన్నది. ప్రధానమంత్రికి అనుమతి యిచ్చినా యీ జీవోను ఉపసంహరించుకోవాలి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, తమరు నాకు అవకాశం యిచ్చారు. అధ్యక్షా నన్ను మాట్లాడమంటారా? 4.50 సా.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఎన్ని గంటలయినా యిదే సబ్జెక్టా?

(గౌరవ మంత్రివర్యులు శ్రీ మహమ్మద్ జానీ నిలబడి మాట్లాడుటకు ప్రయత్నించారు).

Mr. Speaker:- If everybody wants to advise then what is the advice that I have to take? You tell me.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ జీవోను విత్‌డ్రా చేసుకోవలసిందిగా చెప్పిన దానితో మాకు భిన్నాభిప్రాయాలు లేదు. ఆ విషయంలో మేమందరం ఒకటిగా వున్నాము. ప్రభుత్వం ఆ జీవోను విత్‌డ్రా చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్:- మీకు ఆన్సర్ వచ్చింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఇది ఒక్కటే సమస్య కాదు. రాష్ట్రాన్ని వేధించే అనేక సమస్యలు వున్నాయి. ఈ యొక్క ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌లో వున్న లొసుగులు, లోటుపాట్లు, వీటిని గురించి ప్రజలకు చెప్పవలసిన బాధ్యత వున్నది. అదేవిధంగా, రాష్ట్రం లోని 14 జిల్లాలలో అనావృష్టి పరిస్థితి నెలకొని వున్నది. ఇప్పుడిప్పుడే వర్షాలు పడడం జరుగుతోంది. రైతాంగం ఎరువులు దొరకక నానా అవస్థ పడుతున్నారు. మంచినీటి సమస్య, అనేక యితర సమస్యలు వున్నాయి. అందువల్ల మా అభిప్రాయం కూడా చెప్ప వలసిన అవసరం వున్నది. తమరు యిక్కడ వుండి మా అభిప్రాయం వింటామంటే, వుంటాము. లేకపోతే వెడతాము. ప్రధాన ప్రతిపక్షానికి నా విజ్ఞప్తి ఏమిటంటే మెడికల్ కాలేజెస్ విషయంలో, మీ వాదనతో మాకెవరికీ భిన్నాభిప్రాయం లేదు. ఈ ప్రభుత్వం అప్రజాస్వామిక ప్రభుత్వం. దీనికి ఏ రకంగా కూడా ప్రజాస్వామ్య విలువలపైన విశ్వాసం లేదు అనేది ఋజువు అయింది. కానీ ఇది ఒకటే సమస్య కాదు. ఇతర సమస్యల పైన కూడా మా అభిప్రాయం చెప్పవలసిన అవసరం వుంది. చర్చలు కొనసాగనివ్వాలని నా విజ్ఞప్తి. దీన్ని దృష్టిలో వుంచుకొని తమరు మా హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- యిప్పుడు బడ్జెట్.

శ్రీ కె. విద్యాధరరావు:- "ఎస్టాబ్లిష్డ్" అనేమాట ఏ రకంగా తీసుకున్నారో చెప్ప మనండి.

మిస్టర్ స్పీకర్:- అడిగి లాభం లేదు. "ఎస్టాబ్లిష్డ్' అంటే 'ఎస్టాబ్లిష్డ్' అనే అంటారు కదా. దాని అర్థం చెప్పినా మనం ఆగేది లేదు కదా.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రజలకు వారి అభిప్రాయం తెలియజేయనీయండి. *** తిరిగి యివ్వాలని, జీవో విత్‌డ్రా చేయడంలేదు.

Mr. Speaker:- It does not pertain to the context.

Minister for Commercial Taxes (Sri K. Bapi Raju):- Sir, with my little experience I just want to say one thing. There is no bias. As Mr. Vidyasagara Rao has said it is the property of every individual when once it entered the House. Every

*** Expunged as ordered by the Chair.

Member is at liberty to express his opinion. After serious discussion of the Speaker is there. The Government said that they decided to give a statement. Once a statement is given there is no clarification. That is the experience which I have gained in the August House. So far, there is no precedent as such I request the Members through you, Sir. Already, they are quite serious about it. They should be satisfied with that. ఎంతవరకు అంటే, చేయగలిగినంత, ఏ శాసనసభ అపోజిషన్ చేయలేనంత చేయగలిగారు. దానితో సరిపుచ్చుకోండి. చిన్న ఉదాహరణ చెబుతాను. ఒక బర్రె పాలు పితకాలంటే ఉన్న పాలు పితకవచ్చు. కానీ మనకు కావలసినంత పితకాలంటే బర్రె యివ్వాలి కదా. న్యూస్ అంతగా అడగడం ధర్మం కాదు. ఇచ్చిన సమాధానంతో తృప్తి చెందాలి.

మిస్టర్ స్పీకర్:- విద్యాధరరావుగారు తెలియక కాదు అడిగింది. Discussion is already over.

Sri K. Vidyadhara Rao:- How the Colleges are established? ప్రభుత్వాన్ని దీనికి సమాధానం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- రోశయ్యగారూ. 'ఎస్టాబ్లిష్డ్' అనే మాటకు అర్థం ఏమిటో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- చెప్పింది వినే ఓపిక లేదా మీకు? ఈ జవాబుతో ఈ సబ్జెక్టు క్లోజ్ చేద్దాము.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, చాలా ఆవేదనతో, బాధతో రెండు మాటలు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. సభలో సాంప్రదాయాలు, నిబంధనలు వుండాలి. నియమ నిబంధనలతో సంబంధం లేకుండా, ఉదయం నేను ప్రకటన చేసిన తరువాత కూడా గొడవ జరిగి సభ ఎడ్జర్న్ అయింది. తిరిగి మరలా అదే యిస్యూ ప్రస్తావన చేస్తున్నారు. అన్నిటి కంటే మించి నాకు బాధ కలుగుతున్నది ఎందుకంటే, తెలుగుదేశేతర ప్రతిపక్షాల వారు ఎవరయితే వున్నారో వారు కనీసం 5, 10 నిముషాలు బడ్జెటు మీద మాట్లాడాలని బిజినెస్ అడ్వయిజరీ కమిటీలోను, యిక్కడ కూడా ఆరాటపడుతూ వుంటే, అందుకు అవకాశం లేకుండా.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఐడోంట్ లైక్ దిస్.

శ్రీ కె. విద్యాధరరావు:- మేమేమీ మొండిపట్టు పట్టడం లేదు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ యిచ్చింది. రిజర్వేషన్ పాలసీ మీద స్ట్రిక్చర్స్ చేసి పాస్ చేస్తారని ఈనాడు యిచ్చారు. ప్రభుత్వానిదే మొండి వైఖరి. ఈనాడు రాష్ట్రప్రజలు, హైకోర్టు, సుప్రీంకోర్టు వారు తమ వైఖరిని ప్రైవేటు మెడికల్ కాలేజీల పట్ల సుస్పష్టంగా చెబుతున్నారు. మొండి వైఖరిని అవలంబించింది వారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, రోశయ్యగారిని మాట్లాడనీయండి. వారు ఏమి చెబుతారో ముందు వినాలి కదా.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మోతీలాల్ వోరాగారి ఆలోచనలు కానివ్వండి. జవహర్‌లాల్ నెహ్రూగారి ఆలోచనలు కానివ్వండి. ఎవరి ఆలోచనలు అయినప్పటికి ప్రస్తావన చేయడానికి మాకు అభ్యంతరం లేదు. నేను కోరేది, గౌరవసభ్యులు ఏ నిబంధన ప్రకారం, ఏ నోటీసు యిచ్చి ప్రస్తావన చేస్తున్నారు? ఏ నోటీసుకు సమాధానంగా నేను జవాబు చెప్పాలి? అధ్యక్షా, టైమ్ అంతా వారే తీసుకోవడం న్యాయం కాదు. క్లారిఫై చేయవలసిన అవసరం లేదు. అయినప్పటికీ, పరిస్థితులను సర్దుబాటు చేయడానికి, మిగిలిన ప్రతి పక్షాలవారికి కూడా అవకాశం కల్పించడానికి బడ్జెటును గురించి వారి ఆలోచనలను విందామనే సదుద్దేశంతో, ఔట్ ఆఫ్ ది వే వెళ్లి చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. మా స్టేట్‌మెంట్ చాలా క్లియర్‌గా వుంది. ఏదయితే ఆర్డినెన్స్ యిస్యూ అయిందో, ఆ ఆర్డినెన్స్‌లో వున్నటువంటి కండిషన్స్ అన్నింటిని మీరు యింప్లిమెంట్ చేయాలి. అడ్‌హియర్ కావాలి అని ఉత్తర్వులు యివ్వడం జరిగింది. వారికి ఈ ఉత్తర్వును చదివి వినిపిస్తే సందేహం వుండదనే ఉద్దేశంతో.....

(ఇంటరప్షన్స్)

ఇది ఎక్కడి అలవాటండీ. వారు అరగంట యిష్టం వచ్చినట్లు మాట్లాడినా మేము విన్నాము. మేము చెబుతూ వుంటే, అదీ, యిదీ అంటూ గొడవ ఏమిటండీ?

శ్రీ కె. విద్యాధరరావు:- వారు పేజెస్ తిరగేస్తూ వుంటే, చెప్పాను.

శ్రీ కె. రోశయ్య:- పేజీలను తిరగేయకుండా, బేసిస్ లేకుండా ఏదో చెత్త పట్టుకు వచ్చి అది చదవడం నాకు చేతకాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు చిత్తుకాగితాలు తెస్తారని నేను అనలేదు అధ్యక్షా. ఏ శాసనసభ్యుడూ చెత్తపట్టుకు రాడు.

మిస్టర్ స్పీకర్:- వారు మాట్లాడుతున్నారు. వినండి.

శ్రీ కె. రోశయ్య:- విద్యాధరరావుగారికి మాట్లాడడానికి స్వేచ్ఛ వుంది. నేను తిరిగి అంటే సహించే ఓపిక మాత్రం లేదు. 28వ తేదీనాడు చర్చలు జరిగినప్పుడు నేను చెప్పాను. ఆర్డినెన్స్ కానీ ప్రొక్యూర్ చేసి, చర్చలు తీసుకొని హౌస్‌కు యిన్‌ఫార్మ్ చేస్తామనే చెప్పాము. 29వ తేదీ మధ్యాహ్నం కాపీస్ ప్రొక్యూర్ చేశాము. ఒక్క గంట టైమ్ కూడా వేస్టు కాకుండా మేనేజ్‌మెంట్స్ అన్నింటికి ఈ రకంగా వ్రాయడం జరిగింది. Sub: Medical

Colleges/Dental Colleges - Unaided Private Medical and Dental Colleges - Establishment - Fulfilment of the requirement of Indian Medical Council Amendment Ordinance, 1992 - Dentists Amendment - Reg.

In continuatiion of the G.O. cited I am to inform you that the President of India has promulgated the Indian Medical Council Amendment Ordinance, 1992/Dentists Amendment, 1992 on 27.8.1992. You are, therefore, required to comply not only with the conditions referred to in the G.O. cited, but also the provisions of the said ordinances. అధ్యక్షా, ఆర్డినెన్స్‌లో వున్న 5.00 ప్రొవిజన్స్ అన్నింటినీ, ఫుల్‌ఫిల్ చేయాలని వ్రాయడమే కాకుండా నేను యిక్కడకు వచ్చి ఆ సా. విషయం యిన్‌ఫార్మ్ చేశాను. వారికి ఒకసందేహం వచ్చింది. 'ఎస్టాబ్లిష్' అనే మాట ఎట్లా అంటున్నారు అని. దయచేసి కొంచెం వినవలసిందిగా వారికి మనవి చేస్తున్నాను.

It may also be mentioned here incidentally that the High Court itself in its interim order, dt. 6.8.1992 proceeded on the basis that the colleges have already been established and the relevant passage is as follows:

"Pending further orders no College which has been granted permission pursuant to G.O. (so and so), Education, dt.20.5.1992, published in the Gazette on 21.5.1992 or G.O.Ms.No. 250, H.M.&F.M., dt. 22.5.1992 published in the Gazette, dt. 22.5.1922 shall admit any student. All other formalities like inviting applications, intereviewing the candidates seeking affiliation from the University, permission from the Indian Medical Council etc., contemplated in the aforesaid G.O.s. may go on. అధ్యక్షా, నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. దీనిలో గవర్నమెంట్‌కు ఎవరినో సపోర్టు చేయాలనే ఉద్దేశం లేదు. హైకోర్టు యిలా అన్నది. అయినా కూడా మేము యిచ్చింది. "యు మస్ట్ కంపేర్ విత్ ది ఆర్డినెన్స్" అన్నాము. ఆర్డినెన్స్‌ను యింటర్‌ప్రెట్ చేస్తూ 'ఎస్టాబ్లిష్' అనే విషయం నేను, మీరు చెప్పడానికి వీలు లేదు. అధ్యక్షా, విద్యాసాగరరావుగారు చెప్పినట్లుగా 28వ తారీఖునాడు ఈ సభలో ప్రధాన ప్రతిపక్షం అయిన తెలుగుదేశం ఏ స్టాండ్ తీసుకుంది అధ్యక్షా. 'మీరు వెంటనే రాజీనామా చేయాలి' అన్నారు. 'ఇంత సెన్సారింగ్ వుండడానికి వీలు లేదు' అన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్డర్ వచ్చింది. మీరు వెంటనే ఖాళీ చేయండి. మేము వచ్చి కూర్చుంటాము' అన్నారు.

(ఇంటరప్షన్స్)

(అది తప్పదు అంటూ తెలుగుదేశం పక్షం నుండి కామెంట్స్)

శ్రీ కె. రోశయ్య:- "ఒకవేళ వచ్చినా వారు మిమ్మల్ని కూర్చోనివ్వరు ముద్దు కృష్ణమనాయుడుగారూ. మేము రానీయము. అక్కడే కూర్చోపెడతాము. మీరు బాధపడవద్దు."

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడినప్పుడు, ఆయన మాట్లాడకూడదా?

శ్రీ కె. రోశయ్య:- వారు మాట్లాడినప్పుడు నేను మౌనంగా కూర్చున్నాను. నేను మాట్లాడినప్పుడు వినే ఓపిక వుండాలి కదా.

శ్రీ టి. సీతారాం:- ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు హౌస్‌లో పెట్టండి.

మిస్టర్ స్పీకర్:- మరలా మొదటికి వచ్చే అవకాశం లేదు. ఇప్పుడు బడ్జెట్ తీసు కుంటాము. పి. నాగేశ్వరరావుగారూ, మీరు మాట్లాడండి.

(ఇంటరప్షన్స్)

అందరూ సౌమ్యంగా వుండాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇక్కడ కూర్చునే అర్హత కూడా ఈసారి వారికి వుండదు. మేము ప్రధాన ప్రతిపక్షంగానయినా వున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు:- 'ఎస్టాబ్లిష్డ్' అనేమాట గురించి చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ శ్రీ టి. సీతారాంగారితో మెడికల్ కాలేజీ జీవో విత్‌డ్రా చేయాలి అంటూ నినాదాలు యివ్వడం ప్రారంభించారు).

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. It is not good on your part. Vidyadhar Rao Garu, you must tell them...సీతారాం, మీరు, మీ పార్టీ వారు యిస్తున్న స్లోగన్స్ అందరూ చూస్తున్నారు. ఇక కూర్చోండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- జీవో విత్‌డ్రా చేసే విషయం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- వారు మాట్లాడకూడదా? మీరేనా మాట్లాడేది? What is this?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఆ విషయం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- సభ ఏదో ఒక దారికి రావాలి. ఇది బాగా లేదు. లేకపోతే ఎడ్జర్న్ చేసి వెడతాను. అందువల్ల మీకు ఏమి లాభం? చంద్రబాబునాయుడుగారూ, రఘుమారెడ్డి, మాధవరెడ్డి, సీతారాం, అందరూ కూర్చోండి. అసెంబ్లీలో స్లోగన్స్ ఏమిటి? హౌస్‌లోను, బైటా స్లోగన్సా? అందరికీ మన సంగతి తెలుస్తుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మంత్రిగారు ఎక్స్‌ప్లెయిన్ చేస్తూ ఎవరినీ బల పరచే ఉద్దేశం, సపోర్టు చేసే ఆలోచన లేదు అని అన్నారు. ఆ ఆలోచన లేనప్పుడు మీ

నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు అభిప్రాయం వెలిబుచ్చినప్పటికి ఎందుకని అదే పట్టుకుంటున్నారు?

Mr. Speaker:- I am pained like anything by your behaviour. I can say this much.

శ్రీ కె. విద్యాధరరావు:- అంత పట్టుదల ఎందుకు?

మిస్టర్ స్పీకర్:- మీ పట్టుదల చూసి నాకు బాధగా వుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈ యొక్క ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను అనుసరించి జీవోను విత్‌డ్రా చేసుకోమనండి.

Mr. Speaker:- I am appealing again. You are all well-versed. You know everything.

శ్రీ కె. బాపిరాజు:- ఇంకా ఎలక్షన్స్ రాలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆ కంగారు మాకు లేదు. తిరిగి మేము గెలవడం ఖాయం. అందులో మీకు అనుమానం అక్కరలేదు.

మిస్టర్ స్పీకర్:- నేను మరలా అపీల్ చేస్తున్నాను. మీరు సభ అయిన తరువాత ఈ యిస్యూలో వాకౌట్ చేశారు. మీలో మాట వినదలచుకోని వారు నలుగురు వున్నారు. మీరు ఏమి యాక్టు చేస్తున్నది దేశానికి తెలుసు. తరువాత మరలా దీనికి ఒప్పుకోండి అంటూ గొడవ ఎందుకు? రూల్ పొజిషన్ మీ అందరికి తెలుసు. ఒకరు మాట్లాడితే, చంద్రబాబు నాయుడు, విద్యాధరరావు, రఘుమారెడ్డి, మాధవరెడ్డి, ఇంతమంది లేవడం ఎందుకు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మేము మొదటిసారిగా ఎం.ఎల్.ఏ.గా ఎలెక్టు కాలేదు. మాకూ తెలుసు.

మిస్టర్ స్పీకర్:- మీకు చాలా తెలుసు. మాట్లాడిన తరువాత 'ఎస్టాబ్లిష్డ్ విషయంలో క్లారిఫికేషన్ యివ్వండని అన్నాము. రోశయ్యగారు చెప్పారు. మరలా మాట్లాడి స్లోగన్స్ సీతారాం రెయిజ్ చేయడం బాగా లేదు. నేను సభను ఎడ్జర్న్ చేయడం మీకు కావాలా? అది చాలా ఈజీ. You want that one only? It is a very easy thing for me. Even Vidyadhara Rao takes a share. ప్రజలు నోట్ చేస్తున్నారు. ప్రజలు చాలా తెలివి కలవారు. After appeal also if you do not hear, it does not look nice.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వారికి జీవో విత్‌డ్రా చేయవలసిందిగా చెప్పండి.

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం సభ్యులంతా నిలబడి ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు).

మిస్టర్ స్పీకర్:- వారికి, మీకూ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ఎవరినీ ఎలౌ వేయలేదు. దయచేసి కూర్చోండి. రోజూ ఇలా జరగడం బాగా లేదు. చెప్పేది కొంచెం వినండి. నేను సభ్యులందరికీ అపీలు చేస్తున్నాను. దయచేసి కూర్చోండి. ఇప్పుడు బడ్జెటు మొదలు పెడదాము.

5.10 సా. శ్రీ కె. ఎర్రన్నాయుడు:- స్పీకర్ సర్...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఐ థింక్ మీది ఎట్లా వింటున్నానో మేము చెప్పేది కూడా మీరు అట్లాగే వినాలి. ఐ అపీల్ ఆల్ ది మెంబర్స్. దాని తరువాత బడ్జెటు మొదలు పెడతాను.

(అంతరాయం)

(Telugu Desam Party Members are on their legs).

I request you all to please take your seats. నేను బడ్జెట్‌లోకి వెళతాను నాగేశ్వరరావుగారిని మాట్లాడమంటాను.

(అంతరాయం)

ఇంత చెప్పిన తరువాత దానిమీద ఏమీ చెప్పకండి. ఇది ఒక్కటే లాస్ట్ ఛాన్స్. లాస్ట్ ఛాన్స్ ఐ సెడ్.

శ్రీ కె. విద్యాధరరావు:- 29వ తేదీన జరిగిన బంద్ కూడా ప్రజాభిప్రాయాన్ని తెలియ జేసింది. బంద్ సక్సెస్ అయిన విషయం అందరికీ తెలిసినదే. అంతకంటే స్పష్టంగా ప్రభుత్వానికి తెలిసిన విషయమే. దయచేసి నేను మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకు కేవలం 12 సొసైటీలను సపోర్టు చేస్తున్నారు? అధ్యక్షా, మీరు ఆశ్చర్య పోతారు.

మిస్టర్ స్పీకర్:- ఎప్పుడో ఆశ్చర్యపోయాను. మిమ్మల్నందరినీ చూచి.

శ్రీ కె. విద్యాధరరావు:- ల్యాండ్ కూడా లేదు. జనప్రియ అనే సొసైటీకి ల్యాండ్ లేదు. ఫ్యాకోర్టు స్టే తెచ్చారు. భూమి కూడా లేకుండా మెడికల్ కాలేజీలకు పర్మిషన్ ఇవ్వడం పద్ధతి కాదు. ల్యాండ్ కూడా లేకుండా ఇవ్వడం ఇదెక్కడి పద్ధతి?

శ్రీ కె. విద్యాధరరావు:- రాజమండ్రిలో ఇచ్చిన కాలేజీకి కూడా ల్యాండ్ లేదు. ఏ కాలేజీకి కూడా ల్యాండ్ లేకుండా ఎలాట్ చేస్తారు. అధ్యక్షా, దయచేసి ఈ ప్రభుత్వానికి...

(అంతరాయం)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, అధ్యక్షా, ఐ వాంట్ వన్ క్లారిఫికేషన్.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- (టి·డి·పి· సభ్యుల నుద్దేశించి) మీరు కూర్చోండి· అధికారం గలవాళ్లు మీరేనా? నాయుడికి లేదా? మీరు కూర్చోండి· అక్కడ మాట్లాడుతున్నారు· లెట్ హిమ్ స్పీక్· నేను ఇంకో ఇద్దరిని మాట్లాడనిచ్చే అవకాశం ఉంది·

(అంతరాయం)

(Telugu Desam Party Members are on their legs).

All of you should first resume your seats.

(The T.D.P. Members came near the Speaker's Podium and sat before the Podium).

మిస్టర్ స్పీకర్:- మీ సీట్లమీదకు మీరు వెళ్లరా?

(Interruptions)

(The House then adjourned for 15 minutes)

(సభ తిరిగి సా· 5·35 గం·లకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)·

**1992-93 సం·నకు బడ్జెట్‌పై సాధారణ చర్చ**

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆర్థిక శాఖామంత్రిగారు ఇప్పుడు బడ్జెట్ జనరల్ డిస్కషన్ మీద రిప్లయ్ ఇవ్వండి·

(పోడియం వద్ద వున్న తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు తీవ్రంగా అభ్యంతరం తెలుపసాగారు)·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, 1992-93వ సంవత్సరంకుగాను ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను ఆమోదించవలసిందిగా తమద్వారా సభకు విజ్ఞప్తి చేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బడ్జెట్‌పై జనరల్ డిస్కషన్‌కు సంబంధించి సమాధానం అయిపోయింది· సభ తిరిగి రేపు ఉదయం గం· 8·30 లకు సమావేశమగుటకుగాను వాయిదా వేస్తున్నాను·

(సభను తిరిగి బుధవారము, 2 సెప్టెంబరు, 1992, ఉదయం గం· 8-30 లకు సమావేశమగుటకుగాను సాయంత్రం 5-37 గం·లకు వాయిదా వేయడమయినది)·